# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

GST No.37ACDFM5465G1Z1

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499



ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 185 | సోమవారం 30-6-2025 | పేజీలు : 12 | వెల-3


# జగన్ గారూ... మీ ఏడుపులే మాకు దీవెనలు



- విద్యా వ్యవస్థపై జగన్ విమర్శలకు మంత్రి లోకేశ్ రిప్లయ్
- విద్యా వ్యవస్థను ఐదేళ్లుగా భ్రష్టుపట్టించింది మీరేనని ఆరోపణ
- తాను విద్యావ్యవస్థను చక్కదిద్దానని వెల్లడి
- మీకు కడుపమంట రావడం సహజమేనని సెటైర్

### మమ్మల్ని పట్టుకోలేరు... బీజేపీ ఎంపీ రఘునందన్ కు మరోసారి బెదిరింపులు

# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా



**అమరావతి: చీఫ్ బ్యూరో జూన్ 29 పల్లె వెలుగు** వైకాపా హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని తెదేపా అధినేత, సీఎం చంద్రబాబు అన్నారు. ఐదేళ్లపాటు కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని విమర్శించారు. తెదేపా, జనసేన, భాజపా ఎప్పటికప్పుడు సమన్వయంతో ముందుకెళ్తున్నాయన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు ఆయన దిశానిర్దేశం చేశారు. పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తానని తేల్చిచెప్పారు. ప్రజలకు అందుబాటులో ఉండాలి "రాష్ట్ర విభజన వేళ అనేక సమస్యలు వచ్చినా నిలదొక్కుకున్నాం. వైకాపా పాలనతో రాష్ట్రం ధ్వంసమైంది. విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రాన్ని తీసుకెళ్తామని ప్రజలకు చెప్పాం. వారు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకున్నారు. ఐదేళ్లలో మనం ఏం చేయాలనేదానిపై ఇప్పటికే చర్చించాం. ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజల ఆకాంక్షలను మనం నెరవేర్చాలి. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలి.. అది మన బాధ్యత. వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. ఆర్థిక సంస్కరణలు



# ఏడాదిన్నరలో పోలవరం పూర్తి చేసి తీరుతాం..



**చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం**
**భవిష్యత్తులో చేయబోయే పనులు ప్రజలకు వివరించండి**
**టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పార్టీ క్యాడర్ కు చంద్రబాబు దిశానిర్దేశం**

కేంద్ర ప్రభుత్వ సహకారంతో పోలవరం ప్రాజెక్టును ఏడాదిన్నరలో పూర్తిచేస్తామని, ఎట్టిపరిస్థితుల్లోనూ 2027 లోగా ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్రం రూ.12,500 కోట్లు ఇచ్చిందని చెప్పారు. ఈ మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మాట్లాడుతూ

## నెరవేరిన రైతుల కల... నిజామాబాద్ లో 'పసుపు బోర్డు'ను ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా



**నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించిన అమిత్ షా**
**40 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల కలను ప్రధాని మోదీ నెరవేర్చారని వెల్లడి**
**పసుపు పంటకు నిజామాబాద్ రాజధాని లాంటిదని వ్యాఖ్య**
**2030 నాటికి బిలియన్ డాలర్ల పసుపు ఎగుమతులే ప్రభుత్వ లక్ష్యం**
**రైతుల కోసం ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ, పంటకు జియో ట్యాగింగ్**
**బోర్డు ఛైర్మన్‌గా తెలంగాణ వ్యక్తినే నియమించామని స్పష్టం**

తెలంగాణ పసుపు రైతులు నాలుగు దశాబ్దాలుగా కంటున్న కలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం నిజం చేసిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఆదివారం నాడు నిజామాబాద్ పర్యటనలో భాగంగా ఆయన వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జాతీయ పసుపు బోర్డు ప్రాంతీయ కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతుల అభ్యున్నతికి, పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా కట్టుబడి ఉందని హామీ ఇచ్చారు. "పసుపు పంటకు నిజామాబాద్ ఒక రాజధాని లాంటిది.

# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...



**ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్**
**ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ**



# పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జ్‌ల నియామకం

## సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి

# రక్షణ అవసరాలే లక్ష్యంగా మైనింగ్

**2024-31 వరకు నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్**
**ఐదేళ్లలో 16 వేల కోట్ల వ్యయం**
**రూ.18 వేల కోట్ల పెట్టుబడులు**
**దేశీయ, అంతర్జాతీయంగా కొత్త మైనింగ్ ప్రాజెక్టులు**
**ప్రభుత్వ, ప్రైవేటుకు అవకాశాలు**
**అన్ని రాష్ట్రాలకూ ప్రోత్సాహకాలు**
**నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం**

సంక్లిష్ట ఖనిజాల(క్రిటికల్ మినరల్) మైనింగ్‌లో కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. దేశ రక్షణ అవసరాలకు ఈ ఖనిజాలను వినియోగించేందుకు వీలుగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు శ్రీకారం చుట్టింది. 2024-25 ఆర్థిక సంవత్సరం నుంచి 2030-31 వరకు ఈ మిషన్ అమలు కానుంది. ఈ మేరకు కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది. అంతర్జాతీయంగా పెరుగుతున్న యుద్ధ భయాలు,

సరిహద్దు వివాదాలు, పెరుగుతున్న సాంకేతిక దాడులను తిప్పికొట్టేందుకు డిఫెన్స్ రంగంలో నూతన ఆవిష్కరణలు



# పనితీరు బాగా లేకుంటే గుడ్‌బై చెప్పేస్తా

అందిపుచ్చుకుని పరిపాలన చేశాం. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. 2014-19 మధ్య చేసిన అభివృద్ధిని చెప్పుకోలేకపోయాం. సుస్థిర పాలన ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. బ్లాక్ మెయిల్ రాజకీయాలు మనం ఎప్పుడూ చేయం. కేంద్రం మనకు బాగా సాయం చేస్తోంది. సమస్యలన్నీ పరిష్కారం అయ్యాయని చెప్పడం లేదు. ఇంకా చాలా పరిష్కరించాలి.. అదే మన లక్ష్యం. సేవ, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యమివ్వాలి. ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్లు పెంచి ఇస్తున్నాం. పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి రైతులను ఆదుకుంటున్నాం. ప్రతి రైతుకూ రూ.20వేల సాయం చేస్తాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభిస్తాం. అమరావతి నిర్మాణానికి రూ.15వేల కోట్లు మంజూరు చేశాం. రాజధాని ప్రాంతంలో పనులను పట్టాలెక్కించాం. పోలవరానికి రూ.12,500 కోట్లు కేంద్రం ఇచ్చింది. రాబోయే ఏడాదిన్నరలో ఆ ప్రాజెక్టును పూర్తిచేస్తాం. ఎట్టి పరిస్థితుల్లోనూ 2027 నాటికి జాతికి అంకితం చేస్తాం. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసింది. మరో నాలుగైదు నెలల్లో అది లాభాల బాట పడుతుంది. క్రిష్ సిటీలో పనులు ప్రారంభయ్యాయి. ఐటీ విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం. వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్నాం. ఆగస్టు 15 నాటికి 703 సేవలు ఆన్‌లైన్‌లో ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. దీనివల్ల అవినీతి తగ్గుతుంది. ప్రజలకు ఇబ్బందులు లేకుండా పాలన అందించే అవకాశం ఉంటుంది. పాలసీలు ఎంత మంచివైనా అమలు చేయడంలో చిత్తశుద్ధి ఉండాలి. రాష్ట్రానికి అనేక పెద్ద కంపెనీలు వస్తున్నాయి. రాష్ట్రాన్ని 5 జోన్లుగా విభజించి అభివృద్ధి ప్రణాళిక తయారు చేస్తున్నాం. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి శ్రీకారం చుట్టాం. భవిష్యత్తుపై ప్రజలకు నమ్మకం కలిగించే బాధ్యత మనపై ఉంది. ప్రజాసేవ చేసే కుటుంబాలను ప్రోత్సహిస్తున్నాం. నిత్యం ప్రజల మధ్య ఉంటేనే సాయం చేయగలం.. లేకుంటే ఏమీ చేయలేం. చిన్నచిన్న పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుందాం. మన ప్రవర్తన, అలవాట్లలో తప్పులుంటే మార్చుకుందాం. కొందరు ఎమ్మెల్యేలను పిలిచి వ్యక్తిగతంగా మాట్లాడుతున్నా. మొహమాటం లేదు.. వారి తప్పులు స్పష్టంగా చెబుతున్నా. రాజకీయాల్లోకి ఆర్థిక ఉగ్రవాదులు వస్తున్నారు.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలి. వివేకాను దారుణంగా చంపేసి అంత్యక్రియలు చేసేందుకు సిద్ధమయ్యారు. నిందితులను అప్పుడే అరెస్ట్ చేసుంటే ఫలితాలు మరోలా ఉండేవి. కోడికత్తి, గులకరాయి డ్రామాలు చూశాం. ఎక్కడ ఏ చిన్న ఘటన జరిగినా రాజకీయాలు చేస్తున్నారు. గంజాయి బ్యాచ్, రౌడీషీటర్లను ఎవరైనా పరామర్శిస్తారా? జగన్ సత్తెనపల్లి పర్యటనలో కారు కింద వ్యక్తి పడినా కనీసం పట్టించుకోలేదు. తప్పులు చేస్తే ఆధారాలు చూపిస్తాం.. కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు భద్రత కల్పించడమే మన ప్రథమ కర్తవ్యం.

**2029 ఎన్నికలే నా టార్గెట్** రోడ్డు ప్రమాదంలో పాస్టర్ చనిపోతే మనమే కారణమన్నారు. నిజం గడప దాటేసరికి అబద్ధం ఊరంతా చుట్టి వస్తుందని గ్రహించాలి. ప్రజలకు వాస్తవాలు చెప్పడంతో నేతలంతా ముందుండాలి. సోషల్ మీడియా యుగంలో మరింత జాగ్రత్తగా ఉండాలి. అక్కడ దారుణంగా వ్యక్తిత్వ హననం చేస్తున్నారు. 2029 ఎన్నికలే నా టార్గెట్. పనితీరు బాగా లేకుంటే మొహమాటం లేకుండా గుడ్‌బై చెప్పేస్తా. వచ్చే ఎన్నికల్లో గెలిచేందుకు కౌంట్‌డౌన్ పెట్టుకుని పనిచేస్తున్నాం. ఏళ్లు.. నెలలు.. రోజులు.. గంటలు కూడా లెక్కిస్తున్నా. తానా, ఆటా అంటూ ఫారెన్ ట్రిప్పులు వద్దు. అలా వెళ్తే టాటా చెప్పేస్తా. ప్రజాప్రతినిధుల గ్రాఫ్ పెరుగుతుందా? తగ్గుతుందా? పరిశీలిస్తున్నా. మొదటి ఏడాది పాలన పూర్తయింది.. రెండో ఏడాది ప్రారంభైంది. నెల రోజులపాటు ప్రతి గడపకూ నేతలు వెళ్లాలి” అని చంద్రబాబు స్పష్టం చేశారు.

# రక్షణ అవసరాలే లక్ష్యంగా మైనింగ్

తీసుకురావాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా స్వయం సమృద్ధి సాధించడం, అంతర్జాతీయంగా పెద్ద ఎగుమతిదారుగా నిలవాలన్న సంకల్పంతో కేంద్రం ఈ మిషన్‌కు శ్రీకారం చుట్టింది. దీనివల్ల దేశీయ రక్షణ రంగం అవసరాలను స్థానికంగా సమకూర్చుకోవడం అనే లక్ష్యాన్ని చేరుకోవడంతోపాటు పారిశ్రామిక ఆర్థిక వ్యవస్థ, మైనింగ్ రంగంలో సాంకేతిక ముందడుగు, కోట్లాది మందికి ఉపాధి కల్పించాలన్న సంకల్పంతో దీనిని చేపట్టింది. ఈ మిషన్‌లో 1200లకు పైగా మైనింగ్ ప్రాజెక్టులు తీసుకురావాలన్నది కేంద్రం సంకల్పం. దేశీయంగా మరో 100 బ్లాక్‌లలో సంక్లిష్ట మినరల్ మైనింగ్ ప్రారంభించాలని భావిస్తోంది.ఖ ఈ ఐదేళ్ల లక్ష్య సాధనకు రూ.16 వేల కోట్లను వ్యయం చేయనుంది. కేంద్రం ప్రకటించిన మిషన్ వల్ల దేశీయ, అంతర్జాతీయంగా రూ.18 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయని అంచనావేస్తోంది. అత్యధిక ప్రాధాన్యంతో దీనిని అమలు చేయాలనుకుంటున్న కేంద్రం.. సంక్లిష్ట మినరల్ మైనింగ్‌లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలతోపాటు ఆసక్తి ఉన్న 24కు పైగా ప్రైవేటు సంస్థలను రంగంలోకి దింపాలని భావిస్తోంది. దీంతో అటామిక్ మినరల్స్ పరిధిలో ఉన్న ఆరు ఖనిజాల మైనింగ్‌లో పాల్గొనేందుకు ప్రైవేటుకు అవకాశాలు కల్పించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలతో కలిపి వచ్చే ఐదేళ్లలో సంక్లిష్ట మినరల్స్ మైనింగ్‌లో దూసుకెళ్లాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**క్రిటికల్ మినరల్స్ అంటే?** ఖనిజాల్లో సాధారణమైనవాటితో పాటు అసాధారణమైనవి, సంక్లిష్టమైనవి కూడా ఉంటాయి. అంటే, మైనింగ్ చేసే సమయంలో వచ్చే సమస్యలు, ఆ తర్వాత వాటిని తరలించే సందర్భంలో వచ్చే సవాళ్లను దృష్టిలో పెట్టుకొని కొన్ని ఖనిజాలను క్రిటికల్ మినరల్స్(సంక్లిష్టమైనవి)గా పరిగణించి గుర్తించారు. అందులో 30 మినరల్స్ ఉన్నాయి. వీటిలో 14 ఖనిజాలను అటామిక్ మినరల్స్‌గా కేంద్రం ఎంఎండీఆర్ చట్టం-1957 ద్వారా నోటిఫై చేసింది. న్యూక్లియర్‌కి సంబంధించిన మినరల్స్ కూడా వీటిలో ఉండటంతో ఇప్పటి దాకా ప్రభుత్వ రంగ సంస్థలే ఆ ఖనిజాల మైనింగ్ చేయాలన్న నిబంధన ఉంది. అదానీ లాంటి కంపెనీలకు జగన్ ప్రభుత్వం బీచ్‌శాండ్ మినరల్స్ మైనింగ్ ఇద్దామని గతంలో ప్రయత్నించినా కేంద్రం నిబంధనల కారణంగా అది కార్యరూపం దాల్చలేదు. సంక్లిష్టమైన మినరల్స్‌లో 18 దేశీయ రక్షణ రంగ అవసరాలను తీర్చేవి ఉన్నాయి. వీటిని వ్యూహాత్మక ఖనిజాలుగా పరిగణిస్తున్నారు. వాటి వివరాలను ఇప్పటిదాకా కేంద్రం వెల్లడించలేదు. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలే మైనింగ్ చేసి రక్షణ రంగ అవసరాలను భర్తీ చేస్తున్నాయి. అయితే, ఇటీవలికాలంలో రష్యా, ఉక్రెయిన్ యుద్ధం, పశ్చిమాసియాలో ఇజ్రాయిల్- పాలస్తీనా, ఇజ్రాయిల్-ఇరాన్ యుద్ధం సందర్భంగా తెరపైకి వచ్చిన అధునాతన శత్రు విధ్వంసక బాంబులు, క్షిపణలు వంటివి ప్రభుత్వ తక్షణ అవసరాలను గుర్తు చేస్తున్నాయి. రక్షణ రంగంలో ఉన్న ఉత్పాదక కొరతలు, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్వయం సమృద్ధి సాధించలని కేంద్రం భావిస్తోంది. దీనికి అత్యంత కీలకమైన వనరు సంక్లిష్ట మినరల్స్. ఇప్పటిదాకా వీటిని యూరప్, అమెరికా, రష్యా, ఆఫ్రికా తదితర దేశాల నుంచి దిగుమతి చేస్తున్నారు. లిథియం, బెరీలియం, టైటానియం, నోబియం, జిర్కోనియం, కాండిమమ్, గ్లకోనైట్, గ్రాఫైట్, నికెల్, యూరేనియంతో సంబంధం లేని పాస్ఫేట్, ఇంకా, అరుదైన ఖనిజాలు వీటిలో ఉన్నాయి. కొన్నింటిని బీచ్‌శాండ్ మైనింగ్ ద్వారా ప్రాసెస్ చేసి సేకరించవచ్చు. మరి కొన్నింటిని మైనింగ్ ద్వారానే తీసుకోవాలి. అయితే, దేశీయంగా బీచ్‌శాండ్ మైనింగ్ చాలా తక్కువగా ఉంది. ఇప్పుడు భవిష్యత్ అవసరాలు, సరికొత్త సవాళ్లను అధిగమించేందుకు అవసరమైన సాంకేతికత, పారిశ్రామిక ఉత్పాదకాలను పొందేందుకు కేంద్రం సమాయత్తమవుతోంది.

**ఐదేళ్ల లక్ష్యంతో మైనింగ్ మిషన్** ఐదేళ్ల కాల వ్యవధి(2024-25 నుంచి 2030-31) సంక్లిష్ట ఖనిజాల మైనింగ్‌లో దేశీయ అవసరాల్లో కనీసం 10 శాతం డిమాండ్‌ను అందుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా రక్షణ రంగ అవసరాలను కనీసం 50 శాతం తీర్చగలిగేలా నేషనల్ క్రిటికల్ మినరల్ మైనింగ్ మిషన్(ఎన్‌సీఎంఎం)ను ఖరారు చేసింది. ఇటీవల ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రివర్గ భేటీలో ఈ మిషన్ కు ఆమోదం తెలిపారు. ఆ వెంటనే కేంద్ర గనుల శాఖ... మిషన్ అమలుపై నోటిఫికేషన్ జారీ చేసింది.

**రాష్ట్రాల పాత్ర ఇదీ..** కేంద్రం ప్రకటించిన క్రిటికల్ మినరల్ జాబితాలో 24 ఖనిజాలు ఉన్నాయి. వీటి మైనింగ్‌కు సంబంధించి కేంద్రం అనుమతులు ఇచ్చిన తర్వాత, రాష్ట్రస్థాయిలో ప్రభుత్వాలు మైనింగ్‌కు అవసరమైన అన్ని రకాల అవకాశాలు కల్పిస్తాయి. వీటిని ప్రాధాన్య ప్రాజెక్టులుగా పరిగణించి రాష్ట్రస్థాయిలో కీలక అనుమతులు ఇస్తాయి. దేశీయంగా, అంతర్జాతీయంగా మైనింగ్ ప్రాజెక్టులు చేపట్టాల్సి వస్తే వాటిని తమ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థల(ఏపీఎండీసీ లాంటివి)తో ప్రోత్సహించాలి. అవి అంతర్జాతీయ మైనింగ్ ప్రాజెక్టులు దక్కించుకునేందుకు అవసరమైన ఆర్థిక సాయం అందించాలి.

**అంతర్జాతీయ మైనింగ్‌లో..** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు దేశీయ మైనింగ్‌లో వెనుకబడ్డాయి. అవి ప్రాజెక్టులు దక్కించుకున్నా తిరిగి ఔట్ సోర్సింగ్ కింద ప్రైవేటుకే అప్పగిస్తున్నాయి. అయితే, కేంద్రం ప్రతిపాదించిన మిషన్ ద్వారా వీలైనంత మేరకు దేశీయంగా మైనింగ్ ప్రాజెక్టులు చేస్తూనే, అంతర్జాతీయ ప్రాజెక్టులు దక్కించుకోవాలని దిశానిర్దేశం చేసింది. అంటే, ఏపీఎండీసీ, ఎన్ఎండీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలు క్రిటికల్ మినరల్స్ లభ్యత బాగా ఉన్న దేశాల్లో మైనింగ్ ప్రాజెక్టుల కాంట్రాక్టులు దక్కించుకోవాలి. కనీసం ఈ ఐదేళ్లలో 50 నుంచి 100 కాంట్రాక్టులు పొందాలి. దీనికి అవసరమైన రాయితీలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించేందుకు కేంద్రం రూ.1,600 కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేసింది. మరో రూ.1,500 కోట్ల రాయితీలను సిద్ధం చేస్తోంది. ప్రైవేటు సంస్థలు కూడా అంతర్జాతీయంగా క్రిటికల్ మినరల్ మైనింగ్ ప్రాజెక్టులు చేపట్టాలని కేంద్రం స్పష్టం చేస్తోంది. ఇలా ప్రాజెక్టులు తీసుకొచ్చే ప్రైవేటు సంస్థలకు ప్రత్యేక రాయితీలు, ఆర్థిక ప్రోత్సాహకాలు అందించనుంది. వీటి కోసం కేంద్రం ప్రత్యేకంగా రూ.500 కోట్లు కేటాయించింది. ఇటు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ రంగసంస్థలు(28), ఇటు ప్రైవేటు రంగ సంస్థలు(24) వీలైనంత మేరకు సంక్లిష్ట మినరల్ మైనింగ్ ప్రాజెక్టు కాంట్రాక్టులు తీసుకోవాలని, వాటి ద్వారా వచ్చే ఖనిజాలను దేశీయ అవసరాలకు ఉపయోగించుకునేలా మిషన్‌ను రూపకల్పన చేసింది. వెసులుబాటును బట్టి విదేశీ ఎగుమతులకు వీలు కల్పిస్తారు. అంతర్జాతీయ మైనింగ్ ప్రాజెక్టుల ద్వారా దేశానికి వచ్చే ఖనిజాలపై దిగుమతి సుంకాలు ఉండవని కేంద్రం స్పష్టం చేసింది. దీంతోపాటు ఇతరత్రా ఎలాంటి సుంకాలు కూడా ఉండ వని పేర్కొంది. ఈ క్రమంలో కేంద్రం రూ.4 వేల కోట్ల సబ్సిడీ ప్యాకేజీలను సిద్ధం చేసింది.

**పరిశోధనకు పెద్దపీట!** దేశీయంగా, అంతర్జాతీయంగా మైనింగ్ ద్వారా వచ్చే ఖనిజాలతో ప్రత్యేక హబ్ ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రమంలో పరిశోధన, అధ్యయనం, వినియోగం తదితర కార్యాచరణల కోసం జాతీయంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లను ఏర్పాటు చేయనున్నారు. అంతిమంగా మైనింగ్ రంగంలో చేసే పరిశోధనల ఫలితాలతో కనీసం 100 పేటెంట్లు పొందాల్సి ఉంటుందని ఈ మిషన్ దిశానిర్దేశం చేసింది. మిషన్ అమలులో భాగంగా దేశీయంగా 4 ప్రాంతీయ పార్కులను ఏర్పాటు చేయనున్నారు. మిషన్ అమలు కోసం ప్రాజెక్టులకు రాష్ట్రాల్లో, అంతర్జాతీయంగా ఎలాంటి ఆటంకాలు, అవరోధాలు తలెత్తకుండా చూసుకునేందుకు కేంద్రం కీలక అధికారాలతో కూడిన సాధికారిక కమిటీని ప్రకటించింది. కేంద్ర కేబినెట్ కార్యదర్శి ఛైర్మన్‌గా ఉండే ఈ కమిటీలో నీతి అయోగ్, కేంద్ర గనుల శాఖ సహా 17 శాఖల కార్యదర్శులు సభ్యులుగా ఉంటారు. కేంద్రం సూచించే ఓ సంయుక్త కార్యదర్శుల నేతృత్వంలో మిషన్ సెక్రటేరియట్ ఏర్పాటు కానుంది.

# విద్యావ్యవస్థ అస్తవ్యస్తం...

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న తీవ్ర జాప్యమే నిదర్శనమని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు. ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన “అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

## కడుపునొప్పితో ఆసుపత్రికి వెళ్లింది.. గంటలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది!

కడుపునొప్పిగా ఉందని ఆస్పత్రికి వెళ్లిన ఓ మహిళ గంట వ్యవధిలోనే ఓ బిడ్డకు జన్మనిచ్చిన ఆశ్చర్యకరమైన ఘటన చైనాలో వెలుగుచూసింది. తాను గర్భవతినన్న విషయమే తెలియకపోవడంతో, ఈ పరిణామం చూసి ఆమె పూర్తిగా నివ్వెరపోయింది. ప్రస్తుతం తల్లీబిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారు. మధ్య చైనాలోని హుబే ప్రావిన్స్‌కు చెందిన ఎజౌ నగరంలో జూన్ 16న ఈ వింత సంఘటన చోటుచేసుకుంది. లీ అనే మహిళ మధ్యాహ్నం ఎక్కువగా భోజనం చేయడంతో కడుపులో తీవ్రమైన నొప్పి మొదలైంది. అజీర్తి సమస్యేమోనని భావించిన ఆమె చికిత్స కోసం తన ఎలక్ట్రిక్ బైక్‌పై మధ్యాహ్నం 2 గంటల సమయంలో సమీపంలోని ఆస్పత్రికి వెళ్లింది. వైద్యులు ఆమెకు అల్ట్రాసౌండ్ పరీక్ష నిర్వహిస్తుండగా నొప్పి మరింత ఎక్కువైంది.

## మమ్మల్ని పట్టుకోలేరు... బీజేపీ ఎంపీ రఘునందన్ కు మరోసారి బెదిరింపులు



తెలంగాణ బీజేపీ ఎంపీ రఘునందన్‌రావుకు బెదిరింపుల పర్వం కొనసాగుతోంది. ఇటీవల కాలికి శస్త్రచికిత్స చేయించుకుని హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనకు, మరోసారి ప్రాణహాని తలపెడతామంటూ మరోసారి హెచ్చరికలు వచ్చాయి. ఆదివారం రెండు వేర్వేరు ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ చేసిన ఆగంతకులు, ఛత్తీస్ గఢ్ లో ‘ఆపరేషన్ కగార్’ను తక్షణమే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. తాము ఏపీ మావోయిస్టు కమిటీకి చెందిన వారిమని, తమ ఆదేశాల మేరకు ఐదు ప్రత్యేక బృందాలు ఇప్పటికే హైదరాబాద్‌లో రంగంలోకి దిగాయని వారు చెప్పినట్టు సమాచారం. “మా టీమ్‌లు నగరంలోనే ఉన్నాయి. మరికాసేపట్లోనే నిన్ను చంపేస్తాం. దమ్ముంటే నిన్ను నువ్వు కాపాడుకో” అంటూ తీవ్ర స్వరంతో హెచ్చరించారు. పోలీసులు తమ ఫోన్లను ట్రేస్ చేసేందుకు ప్రయత్నిస్తున్నా తమ ఆచూకీ దొరకదని, ఎందుకంటే తాము ఇంటర్నెట్ కాల్స్ ఉపయోగిస్తున్నామని ఆ వ్యక్తులు స్పష్టం చేశారు. ఏ పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని వారు తేల్చిచెప్పినట్లు తెలిసింది. రఘునందన్‌రావుకు ఇలాంటి బెదిరింపులు రావడం ఇది రెండోసారి. గత జూన్ 23న తొలిసారిగా ఆయనకు బెదిరింపు కాల్ వచ్చింది. ఆ సమయంలోనే ఆయన రాష్ట్ర డీజీపీతో పాటు మెదక్, సంగారెడ్డి ఎస్పీలకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం ఆయనకు భద్రతను పెంచి, ఎస్కార్ట్ వాహనంతో పాటు అదనపు సిబ్బందిని కేటాయించింది. అయినప్పటికీ బెదిరింపులు ఆగకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రెండు రోజుల క్రితమే కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న రఘునందన్‌రావు, ప్రస్తుతం ఆసుపత్రిలోనే కోలుకుంటున్నారు. ఈ క్రమంలోనే తాజా బెదిరింపులు రావడంతో ఆయన ఆసుపత్రి నుంచే మరోమారు పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించారు.

# జగన్ గారూ...
# మీ ఏడుపులే మాకు దీవెనలు

ఆంధ్రప్రదేశ్‌లో విద్యా వ్యవస్థపై మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేసిన విమర్శలపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రస్థాయిలో స్పందించారు. “జగన్ గారూ.. మీ ఏడుపులే మాకు దీవెనలు” అంటూ వ్యంగ్యంగా బదులిచ్చారు. తాము చేపడుతున్న సంస్కరణలు చూసి ఓర్వలేకే జగన్ నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఏపీలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది... అందుకు ఏపీఈసెట్ అడ్మిషన్లే నిదర్శనం అని జగన్ చేసిన విమర్శలకు లోకేశ్ కౌంటర్ ఇచ్చారు. “మీరు ఐదేళ్లు విద్యా వ్యవస్థను అస్తవ్యస్తం చేసి పోయారు. నేను ఏడాదిలోనే అనేక సంస్కరణలు తీసుకొచ్చి ప్రభుత్వ విద్యా వ్యవస్థను గాడిన పెట్టడం చూసి మీకు కడుపుమంట రావడం సహజం. మీ హయాంలో ఎప్పుడు కౌన్సిలింగ్ పెట్టారో కూడా మీకు స్పృహ లేదు. కోవిడ్ తరువాత 2022 సెప్టెంబర్‌లో, 2023 జూలై చివరికి ఈసెట్ కౌన్సిలింగ్ పూర్తి చేసిన మీరు మమ్మల్ని విమర్శించటం మీ అజ్ఞానానికి నిదర్శనం. మేము ప్రభుత్వంలోకి రాగానే ఈసెట్ మొదటి కౌన్సిలింగ్‌ని జూలై మూడో వారం కల్లా పూర్తి చేశాం. ఈ సంవత్సరం కూడా మొదటి కౌన్సిలింగ్‌ని జూలై మూడో వారానికి పూర్తి చేస్తాం” అని లోకేశ్ వివరించారు.

## ఏడాదిన్నరలో పోలవరం పూర్తి చేసి తీరుతాం..

చంద్రబాబు ఈ వ్యాఖ్యలు చేశారు. వైసీపీ హయాంలో రాష్ట్రం ధ్వంసమైందని, కేంద్ర ప్రభుత్వ పథకాలను పక్కదారి పట్టించారని చంద్రబాబు విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో వ్యవస్థలను గాడిలో పెడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ సమన్వయం చేసుకుంటూ ముందుకెళు న్నామని వివరించారు. ఈ సందర్భంగా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**సుపరిపాలనలో తొలి అడుగు..** “అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. రాష్ట్ర పునర్నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారి ఆకాంక్షలను నెరవేర్చాల్సిన బాధ్యత మనందరిపైనా ఉంది. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి. ఎన్నికల్లో దామాషా ప్రకారం అందరికీ న్యాయం చేశాం. సంక్షేమం అంటే ఏంటో చూపించిన పార్టీ మనది. చేసిన పనిని ప్రజలకు చెప్పడం ముఖ్యం. భవిష్యత్తులో ఏం చేస్తామో స్పష్టంగా చెప్పాలి” అని చంద్రబాబు పేర్కొన్నారు. పింఛన్ల పెంపు, పంటలకు గిట్టుబాటు ధర, అమరావతి నిర్మాణానికి రూ.15 వేల కోట్లు మంజూరు, వాట్సప్ గవర్నెన్స్‌తో సుమారు 500 సేవలు ఆన్‌లైన్‌లో అందిస్తున్న తీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ నేతలకు చంద్రబాబు సూచించారు.

**కేంద్రం సహకరిస్తోంది..** కేంద్రంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏపీకి సహకరిస్తోందని చంద్రబాబు చెప్పారు. పోలవరం ప్రాజెక్టుతో పాటు రాష్ట్రంలోని ఇతర ప్రాజెక్టులకు నిధులు కేటాయించింది. స్టీల్‌ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు మంజూరు చేసిందని చంద్రబాబు చెప్పారు.

# పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిల నియామకం

అధికారంలోకి వచ్చి 18 నెలు గడవడంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించింది. ఆ పార్టీ నాయకత్వం ఇటీవలే రాష్ట్ర కమిటీకి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఆయా పదవుల్లో ఉన్నవారికి వివిధ పార్లమెంట్ నియోజకవర్గాల సంస్థాగత ఇన్‌చార్జిలు, వివిధ విభాగాల ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించింది. పీసీసీలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారికి వేరే జిల్లాల్లో ఇన్‌చార్జి బాధ్యతలు లభించగా, ఇతర జిల్లాలకు చెందినవారిని కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా నియమించారు.

**కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జిగా నాయిని రాజేందర్‌రెడ్డి** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని నియమించారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఆడెం రాజ్ దేశ్‌పతి కూడా ఈ పార్లమెంట్ నియోజకవర్గ సంస్థాగత కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా గాలి అనిల్ కుమార్, అతనితోపాటు ప్రధాన కార్యదర్శులు మల్లాడి రాంరెడ్డి, కాశిపాక రాజేశ్, రహ్మత్ హుస్సేన్‌ను నియమించారు. వీరిలో కాశిపాక రాజేశ్, రహ్మత్ హుస్సేన్‌కు కరీంనగర్ జిల్లాకు చెందినవారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యతలను అప్పగించారు. కరీంనగర్ జిల్లాకే చెందిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రుద్ర సంతోష్ కుమార్‌ను టీపీసీసీ సపోర్ట్ సెంటర్ జవహర్ బాల్‌మంచ్ ఇన్‌చార్జిగా నియమించింది. పెద్దపల్లి మాజీ డీసీసీ అధ్యక్షుడు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈర్ల కొమురయ్యను కిసాన్ కాంగ్రెస్, మత్స్యశాఖ ఇన్‌చార్జిగా నియమించారు. జిల్లాకు చెందిన పీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు వరంగల్ జిల్లా పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా చిట్ల సత్యనారాయణ, మోత్కూరి ధర్మారావులతోపాటు బాధ్యతలు నిర్వహించనున్నారు. జిల్లాకు చెందిన మరో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం ఎమ్మెల్సీ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు బస్వరాజ్ సారయ్య నేతృత్వంలో మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ ఈ నెల 29న వీరిని ఇన్‌చార్జిలుగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేశారు.

## నెరవేరిన రైతుల కల... నిజామాబాద్ లో ‘పసుపు బోర్డు’ను ప్రారంభించిన కేంద్రమంత్రి అమిత్ షా

అలాంటి చోట నా చేతుల మీదుగా పసుపు బోర్డును ప్రారంభించడం నా అదృష్టంగా భావిస్తున్నాను” అని అమిత్ షా తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తెలంగాణకు పసుపు బోర్డును సాధించడం కోసం బీజేపీ ఎంపీలు ఎంతో కృషి చేశారని గుర్తుచేశారు. వారి పోరాట ఫలితంగానే బోర్డును ఏర్పాటు చేయడమే కాకుండా, దానికి ఛైర్మన్‌గా తెలంగాణకు చెందిన వ్యక్తినే నియమించామని ఆయన తెలిపారు. నిజామాబాద్ పసుపుకు ప్రపంచ మార్కెట్లో గొప్ప పేరుందని, దాని ప్రాధాన్యతను మరింత పెంచాల్సిన అవసరం ఉందని అమిత్ షా అభిప్రాయపడ్డారు. పసుపు కేవలం ఒక పంట కాదని, యాంటీ వైరల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ క్యాన్సర్ గుణాలున్న ఒక దివ్య ఔషధమని ఆయన కొనియాడారు. “2030 సంవత్సరం నాటికి ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 8,300 కోట్లు) విలువైన పసుపు ఉత్పత్తులను భారతదేశం నుంచి ఎగుమతి చేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం” అని ఆయన స్పష్టం చేశారు. ఈ బోర్డు ద్వారా రైతులకు ఆధునిక సాగు పద్ధతులపై శిక్షణ అందిస్తామని, తద్వారా దిగుబడి, నాణ్యత పెంచేందుకు తోడ్పడతామని అమిత్ షా వివరించారు. నిజామాబాద్ పసుపునకు ప్రత్యేక గుర్తింపు కోసం ఇప్పటికే జియో ట్యాగింగ్ ప్రక్రియను కూడా ప్రారంభించామని వెల్లడించారు. భారత్ కో-ఆపరేటివ్ సొసైటీల ద్వారా రైతులు ఆర్థికంగా మరింత ప్రయోజనం పొందేలా కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, ఎంపీలు ధర్మపురి అర్వింద్, డాక్టర్ కె. లక్ష్మణ్, జాతీయ పసుపు బోర్డు ఛైర్మన్ కేతిరెడ్డి గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సొంత పార్టీ నేతలకు టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా పరోక్ష హెచ్చరిక




పశ్చిమ బెంగాల్ లో మహిళలపై నేరాలకు పాల్పడే వారిపట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా స్పష్టం చేశారు. కోల్ కతా రేప్ కేసులో 12 గంటల్లోనే నిందితులు నలుగురిని పోలీసులు అరెస్టు చేసిన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. నిందితులు తమ పార్టీకి చెందిన వారేనని ప్రచారం జరుగుతుండడంతో ‘నిందితులను కాపాడాలని ప్రయత్నిస్తే ఊరుకోబోం’ అంటూ తమ పార్టీ నేతలను ఆమె పరోక్షంగా హెచ్చరించారు. “మహిళలపై నేరాలను మా ప్రభుత్వం ఏమాత్రం సహించదు. నిందితులను మేం కాపాడం. రేపిస్టులను ప్రోత్సహించే సంస్కృతి బీజేపీదే” అని మొయిత్రా మండిపడ్డారు. మొయిత్రా వ్యాఖ్యలు ప్రస్తుతం బెంగాల్ రాజకీయాల్లో పెను ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.

**అసలేం జరిగిందంటే..** ‘సౌత్ కలకత్తా లా కాలేజీ’లో జూన్ 25న ఓ విద్యార్థినిపై సామూహిక అత్యాచారం జరిగినట్లు ఆరోపణలు రావడం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపింది. ఈ దారుణ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. ముగ్గురు నిందితులు మనోజిత్ మిశ్రా, జైబ్ అహ్మద్, ప్రమిత్ ముఖోపాధ్యాయ్‌లను అరెస్టు చేశారు. కోర్టు వారికి జులై 1 వరకు పోలీస్ కస్టడీ విధించింది.

# నంద్యాల జిల్లాలో ఆదివారం తెల్లవారుజామున విస్తృతంగా (సి ఏ ఎస్ ఓ) కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్.





## 67 మోటార్ సైకిళ్లు, 50 లీటర్ల నాటు సారాయి,36 క్వార్టర్ బాటిళ్లు స్వాధీనం.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లా ఎస్పి అధిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ ఆదేశాలమేరకు ఆయా సబ్ డివిజన్ డిఎస్పీ ల సూచనలతో ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ రాము ఆధ్వర్యంలో సిద్దాపురం గ్రామంలో, నందికొట్కూరు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నందికొట్కూరు టౌన్ లోని మారుతి నగర్ లో మరియు శిరివెళ్ళ ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు ఆధ్వర్యంలో ఎర్రగుంట్ల గ్రామంలో మరియు అవుకు సబ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో కొండమనాయుని పల్లె గ్రామంలో, పాణ్యం ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి గడివేముల సబ్ ఇన్స్పెక్టర్ నాగార్జున ఆధ్వర్యంలో పెసరవాయి గ్రామంలో పోలీస్ అధికారులు వారి సిబ్బంది బృందాలుగా ఏర్పడి నేటి తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడం జరిగింది. ఆత్మకూరు సబ్ డివిజన్ పరిధిలో సరైన ధ్రువపత్రాలు లేని 40 మోటార్ సైకిల్స్ ని, 21 క్వార్టర్ బాటిల్స్ ని స్వాధీనం చేయడం జరిగింది. ఎర్రగుంట్ల గ్రామంలో సిరివెళ్ల ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు సరైన ధ్రువపత్రాలు లేని 08 మోటర్ సైకిల్స్ ని స్వాధీనం చేయడం జరిగింది. కొండమనాయునిపల్లి గ్రామంలో అవుకు సబ్ ఇన్స్పెక్టర్ రాజారెడ్డి కార్డెన్ సెర్చ్ లో భాగంగా 50 లీటర్ల నాటు సారాయిని, సరైన ధ్రువపత్రాలు లేని 06 మోటర్ సైకిల్స్ స్వాధీనం చేసుకున్నారు. పెసరవాయి గ్రామంలో పాణ్యం ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో కార్డెన్ సెర్చ్ లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని 13 మోటార్ సైకిళ్లు మరియు 15 క్వార్టర్ బాటిల్స్ స్వాధీనం ఎ. శ్రీనివాసులపై కేసు నమోదు చేశారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, నేర చరిత్ర గల వారి ఇల్లులను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానితుల వేలిముద్రలను మొబైల్ సిస్టం చెక్ డివైస్ ద్వారా పరిశీలించడం జరిగింది. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసుల హెచ్చరికలు జారీ చేశారు రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లకు కౌన్సిలింగ్ నిర్వహించారు.అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సైబర్ నేరాలు, పోక్సో చట్టం, చైల్డ్ మ్యారేజెస్, మాదకద్రవ్యాలు వాటి వల్ల కలిగే నష్టాలు, రోడ్డు భద్రత, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, శక్తి యాప్ వల్ల ప్రయోజనాలు టోల్ ఫ్రీ నంబర్ లపై ప్రజలకు అవగాహన కల్పించారు. అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించి, అనుమానితుల గురించి, ప్రజలు డయల్ 112 ద్వారా పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు. "నేర నియంత్రణ కోసం కార్డెన్ సెర్చ్ ఆపరేషన్స్ నిరంతరం జరుగుతాయని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. చట్టాన్ని ఉల్లంఘించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.

# జులై 8వ తారీఖున రామకృష్ణ డిగ్రీ కాలేజ్ పక్కన వివేకానంద ఆరిటోర్యంలో జరుగు సిపిఐ పట్టణ మహాసభలను జయప్రదం చేయండి.

## సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్.




పల్లె వెలుగు నంద్యాల రూరల్. శాకా మహాసభలలో భాగంగా ఈరోజు ఉదయం 8 గంటలకు ఎం హబీబ్ బేగ్ అధ్యక్షతన చాంద్ బడా శాఖ మహాసభ జరిగింది . ఈ మహాసభకు సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్ ఏఐటియుసి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు భూమని శ్రీనివాసులు, డి శ్రీనివాసులు, మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ హాజరు కావడం జరిగింది . సిపిఐ సీనియర్ కామ్రేడ్ హబీబ్ బేగ్ పతావిష్కరణ గావించడం జరిగింది . అనంతరం జరిగిన చాంద్ బాడ సిపిఐ శాఖ సమావేశంలో 9 మందితో కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది . శాఖ కార్యదర్శిగా ఎం హబీబ్ బేగ్, సహాయ కార్యదర్శులుగా ఎస్ సేక్షావలి, ఎస్ మహబూబ్ బాషా లను ఎన్నుకోవడం జరిగింది.



# నంద్యాల జిల్లాలో గోరంత దేవాలయాల భూములు అన్యాక్రాంతం కానివ్వను.



## ప్రధమనంది దేవాలయం భూములు అక్రమిస్తే కబర్దార్. కబ్జా దారుల వెనుక పెద్దవారు,రాజకీయ శక్తులు ఉన్నా భయపడేది లేదు.

పల్లె వెలుగు నంద్యాల. నంద్యాల జిల్లాలో దేవాలయాల భూములు గోరంత అన్యాక్రాంతం కానివ్వనని నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు కబ్జా దారుల ఘాటుగా హెచ్చరించారు.ప్రథమ నంది దేవాలయం భూముల నుంచి అనుమతులు లేకుండా కొందరు స్వార్థ ప్రయోజనం కోసం రస్తా నిర్మాణం చేసే ప్రయత్నం శనివారం రాత్రి చేస్తున్నారని ప్రచార సాధనాల్లో వచ్చిన విషయం తెలిసిందే.ఈ నేపద్యే నంద్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు అభిరుచి మధు ఆదివారం ఉదయం ప్రథమ నంది దేవాలయం వద్దకు వెళ్లి ఈఓ రామానుజంతో కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు.అంతకు ముందు దేవాలయంలో మహా పరమశివుడి కి అభిషేకం చేసి స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు.అనంతరం మీడియాతో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో దేవాలయాలకు సంబంధించిన భూములు కోట్లు విలువచేస్తాయని అన్నారు.నంద్యాల జిల్లా కావడంతో కబ్జా దారుల కన్ను దేవాలయాల భూములపై పడిందన్నారు.నంద్యాల జిల్లాలో దేవాలయాల భూములు గోరంత అన్యాక్రాంతం కానివ్వను అని కబ్జాదారుల తనదైన శైలిలో ఘాటుగా హెచ్చరించారు.ప్రచార మాధ్యమాల్లో శనివారం ప్రథమ నంది దేవస్థానం కు చెందిన భూమి నుంచి అనుమతిలేకుండా కొందరు స్వార్థపరులు రాస్తా నిర్మాణం చేపడుతున్నారని సమాచారం వచ్చిందన్నారు.ఆదివారం ఉదయం ప్రథమ నంది దేవాలయం కు ఈఓ రామానుజం తో కలిసి పరిశీలించానని అన్నారు.నవనందులలో ఒకటైన ప్రథమ నంది దేవాలయం అన్నారు. నవనందులలో ప్రదమానంది దేవాలయం ఎంతో చారిత్రాత్మకమైన దేవాలయం అన్నారు.నవ నందులు కొలువైన ప్రాంతం కావడంతో నంద్యాల కు ఈ పేరు వచ్చిందని అన్నారు.దేవాలయం కు భూమి ఎక్కువగా ఉండడంతో కొందరు స్వార్థ పరులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం అర్ధరాత్రి జేసిబిలు తీసుకొచ్చి రాస్తా ఏర్పాటుచేసేందుకు ప్రయత్నం చేయడం ఈవో పోలీసులకు పిర్యాదు చేయడంతో వారు రంగప్రవేశం చేయడంతో కబ్జా దారులు వెళ్ళి పోయారన్నారు.దేవాలయము సంబంధించి భూమిని 1946 లో శంకరమ్మ అనే మహిళా కొందరికి రాస్తా హక్కులు రాసిచ్చినట్టు కొందరు దొంగ పత్రాలు సృష్టించారని అన్నారు.ఇరువర్గాలు కోర్టుకు వెళ్లడంతో కోర్టులో 1990 లో రాస్తా హక్కులు చెల్లవని తీర్పు ఇచ్చారని అన్నారు.న్యాయస్థానం తీర్పు ను గౌరవించకుండా కొందరు కబ్జాదారులు రాస్తా ఏర్పాటుకు ప్రయత్నం చేశారన్నారు.ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి,దేవాదాయ శాఖ,జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకొని వెళతాను అన్నారు.కుట్రదారుల వెనుక



పెద్దమనుషులు,రాజకీయ శక్తులు,ఎంతటి పెద్దవారు ఉన్నా బయటపడే పరిస్తితి లేదని హిందూ దేవాలయాల భూములు కాపాడుకుంటామని పేర్కొన్నారు.రాస్తా హక్కులు ఎవరికైనా ఉంటే మున్సిపల్,రెవెన్యూ,దేవాదయ శాఖ అధికారుల నుంచి అనుమతి ఉంటే చూపించాలని అన్నారు.గతంలో దేవాలయం చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణానికి నిధులు మంజూరైన ,ప్రస్తుతం ఆగిపోవడం విశేషం అన్నారు.దేవాలయం చుట్టూ రక్షణ గోడ నిర్మాణ పనులు జరిగే విధంగా ముఖ్యమంత్రి,దేవాదాయ శాఖ,బిజెపి పెద్దల దృష్టికి తీసుకొని వెళ్ళి రక్షణ గోడ నిర్మించేందుకు నా వంతు ప్రయత్నం చేస్తానని అన్నారు.నంద్యాల జిల్లాలో ఎక్కడైనా దేవాలయాల భూములు ఆక్రమించాలని చూస్తే బిజెపి శ్రేణులు,హిందూ సంఘాలు సంయుక్తంగా పోరాటాలు చేయడానికి సిద్ధమన్నారు.జిల్లాలో దేవాలయాల భూముల జోలికి వస్తె ఎంత పెద్దవారైనా,రాజకీయ శక్తులకైనా న్యాయ పరంగా పోరాడి హిందూ దేవాలయాల భూములు కాపాడుకుంటామని పేర్కొన్నారు.జిల్లాలో దేవాలయాల భూములు ఆక్రమణలకు గురైతే మా దృష్టికి తీసుకొని రావాలని కోరారు.ఆయన వెంట స్నేహా వృద్ధాశ్రమం నిర్వాహకులు స్వామి రెడ్డి, బాలన్న తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు జాతీయ మహిళ అధ్యక్షురాలు మంచ నాగ మల్లేశ్వరి



ప్రొద్దుటూరు పల్లె వెలుగు జూన్ 29 రోడ్డు మార్గాన హైదరాబాద్ కు వెళ్తూ జిల్లా అధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సర్కిల్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సత్కరించిన నాగమల్లేశ్వరి.. అంబేద్కర్ అంటే ఎస్సీ ఎస్టీలకు మాత్రమే కాదు అన్ని కులాలకు న్యాయం చేసిన మహోన్నతుడు.. రాజ్యాంగాన్ని రచించిన వ్యక్తి మీద చెప్పులు దండలు వేయడం విగ్రహాలను పగలగొట్టడం దారుణం.. అధికార మదంతో చేస్తున్న ఈ సంఘటనలను మాల మహానాడు ఖండిస్తోంది.. అంబేద్కర్ గారిని అవమానించిన కించపరిచిన వాళ్ళు ఒళ్ళు దగ్గర పెట్టుకొని నడుచుకోవాలని హెచ్చరించిన నాగమల్లేశ్వరి.. అంబేద్కర్ గారి ఆశాభావంతో ఆయన సిద్ధాంతాలతో మేము ముందుకు వెళుతున్నాం.. ఈ కార్యక్రమంలో , కడప జిల్లా యూత్ లీడర్ పందిటి రాజేష్ జిల్లా కార్యదర్శి సునీల్ ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు పవన్ ప్రొద్దుటూరు తాలూకా అధ్యక్షులు స్వరూప్ వీర కిరణ్ కుమార్ కళ్యాణ్ బాబు ,హ్యూమన్ రైట్స్, రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ముత్యాల ప్రసాద్ రావు , హ్యూమన్ రైట్స్, వెంకటన్న పలువులు దళిత నాయకులు పాల్గొన్నారు

# శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా మొహరం పండుగ జరుపుకోండి.

## పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి, గడివేముల ఎస్సై నాగార్జున రెడ్డి.



గడివేముల పల్లె వెలుగు దినపత్రిక నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలోని ఫ్యాక్షన్ గ్రామమైన పెసరవాయి నందు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఏపీఎస్ వారి ఆదేశాల మేరకు గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా గ్రామములో మొహరం పండుగ అందరూ కలిసి ఐక్యమత్యంతో జరుపుకొనుటకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అని పాణ్యం సీఐ కిరణ్ కుమార్ రెడ్డి తెలిపారు,ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామంలో వచ్చి అల్లర్లకు సృష్టిస్తే అలాంటి వారిపై కఠినమైన శిక్షలు, కేసులు ఉంటాయి గ్రామంలో సిసి కెమెరాల పరిరక్షణను ఉన్నవి ఎంతటి వారినైనా అల్లర్లు సృష్టిస్తే ఉపేక్షించే పరిస్థితి లేదు, గ్రామంలో అనుమానిత వ్యక్తుల ఇళ్లలో సోదా నిర్వహించి కొంతమంది గ్రామంలో బైకులకు నెంబర్ ప్లేటు సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి వాటికి జరిమానాలు విధించడం జరిగింది, గడివేముల ఎస్సై సి.సి.నాగార్జున రెడ్డి మాట్లాడుతూ చిన్న చిన్న గొడవలకు పోయి మీ పిల్లలు బంగారు భవిష్యత్తును సర్వనాశనం అవుతాయి, చిన్న గొడవలకు ఒక్కసారి కేసు నమోదు అయితే అది ఎప్పటికీ మీ పిల్లలపై భవిష్యత్తు సర్వ నాశనం కావడానికి కారణం అవుతుంది,గ్రామంలో చిన్న పిల్లలకు బైకులు ఇచ్చి నడపడం వలన దానికి బాధ్యులైన తల్లిదండ్రులను కచ్చితంగా కేసులు నమోదు చేసి శిక్ష పడే విధంగా చూస్తాము మైనర్లు కచ్చితంగా ఇరవై ఒక్క సంవత్సరం వచ్చేవరకు బైకులు గాని ట్రాక్టర్లు గాని నడపకూడదు గ్రామంలో ఎవరైనా మద్యం అమ్మినట్లు సమాచారం ఇస్తే మా యొక్క సిబ్బంది హుటాహుటిన చేరుకొని వారిపై తగిన చర్యలు తీసుకుంటాము సమాచారం ఇచ్చిన వారిని యొక్క పేర్లు గోప్యంగా ఉంచబడతాయి అని గడివేముల ఎస్ఐ నాగార్జునరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో గడివేముల పోలీస్ సిబ్బంది, ప్రత్యేక బలగాలు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

# భయపెడుతున్న నల్లాల లీకులు

## పని ఒత్తిడి అంటూ కార్యదర్శుల నిరసనలు

బండి ఆత్మకూరు పల్లె వెలుగు జూన్ 29 : రక్షిత మంచినీటి సరఫరా పథకం నుంచి నీరు విడుదల చేయగానే భూమి లోంచి లీకుల రూపంలో బుస్సు బుస్సు మంటూ నీటి బుడగలు.. ఇవేమీ తెలియని ప్రజలు ఈ నీళ్లనే వాడుకుంటూ ఉన్నారు. మండల కేంద్రమైన బండి ఆత్మకూరులో గత రెండు నెలల కాలం నుండి లీకులు ఏర్పడి నీళ్లు కలుషితమైపోతున్నాయి. సుమారు నాలుగు అడుగుల లోతులో నల్ల పైపులను ఏర్పాటు చేసుకున్నప్పటికీ అవి ప్లాస్టిక్ పైపులు కావడంతో భూమిపై నుండి లోడు లారీలు వెళుతూ ఉండటం వల్ల ఒత్తిడికి గురై ప్లాస్టిక్ పైపులు భూమిలో పగిలిపోయే పరిస్థితులు నెలకొంటూ ఉన్నాయి. దీంతో పగిలిన పైపులకు మరమ్మత్తులు చేయాలంటే చాలా సమయం పడుతుంది. గత రెండు నెలల కాలం నుండి లీకులు పడ్డ పైపులకు మరమ్మత్తులు జరగడం లేదన్నది బహిరంగ రహస్యం. గ్రామాలలో పరిశుభ్రత విషయంలో అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్న విషయాన్ని ఉన్నతాధికారులు గుర్తించారు. దీనికి తోడు వర్షాకాలం ఆరంభం అవడంతో గ్రామీణ ప్రాంతాలలో మలేరియా డెంగు లాంటి వ్యాధులు ప్రజల అవకాశం ఉందని కూడా అధికారులు గుర్తించడం జరిగింది. ఈ నేపథ్యంలో పంచాయతీ శాఖకు చెందిన సిబ్బందిని అధికారులను అప్రమత్తం చేసే విధంగా చర్యలు తీసుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ కృష్ణ తేజ వారం రోజుల క్రితం జిల్లా పంచాయతీ అధికార్లతో జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. పంచాయతీ కార్యదర్శులు ఉదయం 6 గంటలకు గ్రామ పంచాయతీలకు వెళ్లి పొడిచెత్త ఎత్తించే విషయంలో శ్రద్ధ కనపర చాలని ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు కూడా తనిఖీల నిమిత్తమై వెళ్లి పరిశీలించాలని కూడా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మొదట్లో పంచాయతీ కార్యదర్శులు ఇలా పనిచేయడం బాగుగానే ఉన్నప్పటికీ రోజులు గడిచే కొద్ది పరిస్థితి ఇబ్బందిగా మారింది. ఉదయమే వెళ్లి గ్రామాలలో పనులు పరిశీలించాలన్న విషయం కష్ట సాధ్యంగా మారింది. ఇలా అయితే తాము పనిచేయడం కష్టమని రెండు రోజుల నుండి ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శులు నిరసనలను వ్యక్తం చేసే పనిలో పడ్డారు. మరోవైపు హరిత రాయబారులకు జీతాలు చెల్లించే విషయంలో కూడా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. నెలల తరబడి నుండి జీతాలు చెల్లించక పోతూ ఉండటంతో హరిత రాయబారులు పనులు చేయాలంటేనే ముఖం చాటేసే పరిస్థితులు ఏర్పడుతూ ఉన్నాయి. ఈ విషయంలో ఎలాంటి సమాధానాలు చెప్పలేక పంచాయతీ కార్యదర్శులు నలిగిపోతున్నారు. మరోవైపు పంచాయతీ కార్యదర్శుల పని ఒత్తిడి విషయంలో ప్రభుత్వం దిగిరాకపోతే మాస్ లీవ్ లలో వెళ్లాలని పంచాయతీ కార్యదర్శులు నిర్ణయించుకున్నట్లుగా సమాచారం. ఉన్నతాధికారులు మాత్రం ఈ విషయంలో ఎలాంటి చర్యలు తీసుకోలేదు.



# ఎర్రగుడిదిన్నె లో ట్రాక్టర్ బ్యాటరీలు , టేప్ రికార్డర్ల చోరీ.






**రుద్రవరం. పల్లె వెలుగు:** మండలంలోని ఎర్రగుడిదిన్నె గ్రామంలో ట్రాక్టర్లకు అమర్చిన బ్యాటరీలు టేప్ రికార్డర్లు చోరీకి గురయ్యాయి. గ్రామస్తుల వివరాల మేరకు ఇళ్ల దగ్గర నిలిపి ఉన్న 3 ట్రాక్టర్లకు సంబంధించిన బ్యాటరీలను, టేప్ రికార్డర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా తీసుకొని వెళ్ళినట్లు తెలిపారు. గతంలో కూడా ఇలాగే 2 ట్రాక్టర్లకు సంబంధించిన బ్యాటరీలు, టేప్ రికార్డర్లను తీసుకొని వెళ్లినట్లు ట్రాక్టర్ యజమానులు తెలిపారు. అలాగే గ్రామంలో ఉన్న పొట్టేళ్లను కూడా దొంగతనంగా తీసుకుని వెళ్లినట్లు వారు తెలిపారు. ఇలా గ్రామంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. వరుస దొంగతనాలకు పాల్పడే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించిన గడివేముల ఎస్సై సీసీ నాగార్జున రెడ్డి..



నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండల పరిధిలో గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లకు నంద్యాల జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మండలంలోని రౌడీషీటర్లకు, అనుమానస్పద వ్యక్తులకు ఎస్సై సీసీ నాగార్జున్ రెడ్డి ఆదివారము పోలీస్ స్టేషన్ ఆవరణలో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీపై పోలీసు నిఘా ఉంటుందని, ఘర్షణలకు, పంచాయతీలు, సెటిల్మెంట్లకు వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో మంచి వాతావరణం కోసం పోలీసులకు సహకరించాలని, రౌడీయిజం చేసినా, ప్రజలను, మహిళలను, వ్యాపారస్తులను ఇబ్బంది పెట్టినా పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. రౌడీ షీటర్లు క్రమం తప్పకుండా పోలీస్ స్టేషన్కు వచ్చి సంతకాలు చేసి వెళ్ళాలని సూచించారు.

## ప్రజల మన్ననలు పొందినప్పుడే గుర్తింపు

**పదవి విరమణ పొందిన ఎస్సై కి ఘన స్వాగతం పలికిన డబ్ల్యూ గోవిందిన్నే ప్రజలు**

**ఎస్ఐ పదవీవిరమణ సభలో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రమోద్**





**దొర్నిపాడు జూన్ 29 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐగా విధులునిర్వహించిన ఎస్సై సత్యనారాయణ ఆదివారం పదవి విరమణ పొందిన సందర్భంగా ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ మాట్లాడుతూ ఉద్యోగరీత్యా పదవీ విరమణ, బదిలీలు సర్వసాధరణం,కానీ మనం ఎంతవరకు మన బాధ్యతలను నెరవేర్చడంతో పాటు ప్రజల మన్ననలు పొందినప్పుడే గుర్తింపు ఉంటుందని డీఎస్పీ ప్రమోద్ అన్నారు. సోమవారం మండల ఎస్ఐ సత్యనారాయణ పదవీ విరమణ సందర్భంగా డబ్ల్యూ గోవిం దిన్నే గ్రామానికి చెందిన పెద్దమ్మ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు, ఎస్సై సత్యనారాయణ దంపతులు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఆదివారం మూల పెద్దమ్మ దేవతను అదేవిధంగా దొర్నిపాడులోని అంకాలమ్మ చౌడేశ్వరి దేవి దేవతలను దర్శించుకున్నారు,ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐ సత్యనారాయణ పోలీసు వృత్తిలో 43 ఏళ్లు సేవలు చేయడం గర్వించతగ్గ విషయం అన్నారు,మీ సేవలు మాకు ఎప్పటికీ ఆవసరం అని కొనియాడారుఅనంతరం ఎస్ఐ దంపతులను ఆయన ఘనంగా సత్కరించారు,కార్యక్రమంలో పరిరిధిలోని సీఐలు మురళీధర్రెడ్డి, రమేష్ రెడ్డి, దస్తగిరి బాబు, ఎంపీడీఓ సావిత్రిఅడ్వకేట్ శివరామిరెడ్డి మండల టిడిపి వైసిపి నాయకులు ప్రజలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# సింగిల్ విండో చైర్మన్ గా చిన్న తిమ్మప్ప



**సి బెళగల్ పల్లెవెలుగు జూన్ 29** సి బెలగల్ మండలంలో ప్రభుత్వం ప్రకటించిన నామినేటెడ్ పదవులలో కేంద్ర సహకార సొసైటీ బ్యాంక్ సింగిల్ విండో చైర్మన్ గా పోలకల్ గ్రామానికి చెందిన చిన్న తిమ్మప్పను ఎంపిక చేసినట్లు తెలిసింది ఈ పదవి కేడీసీసీ చెర్మెన్ విష్ణువర్ధన్ రెడ్డి కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరిల సహకారంతో నాకు ఈ పదవి వచ్చిందని సి.బెళగల్ మండల సింగిల్ విండో చైర్మన్ గా ఎన్నికైన చిన్న తిమ్మప్ప తెలిపారు అలాగే వారికి కృతజ్ఞతలు తెలియజేశారు వారు నాపై నమ్మకం ఉంచి ఈ పదవిని ఇచ్చారని వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతులందరికీ తమ వంతు సహకారం అందిస్తానని తెలిపారు.సభ్యులుగా గుంద్రేవుల బాబు ముడుమాల ఆర్ పౌలు ఎంపికయ్యారు

# మహాదేవపురంలో వీధి వీధినా విద్యుత్ కాంతి వెలుగులు.

**ప్రతి స్తంభానికి విద్యుత్ ఎల్ ఈ డి లైట్లు ఏర్పాటు:**

**గ్రామ అభివృద్ధి నా ధ్యేయం: గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య:**



**శిరివెళ్ళ: పల్లె వెలుగు–** మండల పరిధిలోని మహాదేవ పురం గ్రామపంచాయతీలో వీధి వీధినా విద్యుత్ కాంతి వెలుగులు విరజిమ్ముతున్నట్లు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య ఆదివారం మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలోని విద్యుత్ స్తంభాలకు సుమారు 20 కి పైగా నూతన ఎల్ఈడి విద్యుత్ బల్బులు వేశార న్నారు. గ్రామం అంతా సందర్శించి ప్రతి స్తంభానికి ఉన్న ఎల్ఈడి బల్బులను తనికి చేసి మరమ్మతులకు గురైన వాటి స్థానంలో నూతన బల్బులు ఏర్పాటు చేసి ప్రతి వీధిలో ఎల్ఈడి వెలుగులు విరజిమ్మే విధంగా చర్యలు తీసుకున్నట్ల ఏర్పాట్లు చేయ డం జరిగిందని అన్నారు. గ్రామ అభివృద్ధికి , గ్రామ ప్రజల శ్రేయస్సు మౌలిక వసతుల కల్పన ధ్యేయంగా కృషి చేస్తున్నారని గ్రామస్తులు కొనియాడారు. సర్పంచ్ పెద్ది రమణయ్యకు హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు. గ్రామంలోని ప్రతి వీధిలో చివరి గడప వరకు గ్రామపంచాయతీ పరిధిలోని వీధిలైట్ల ద్వారా వెలుగులు విరజిమ్మెలా ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూ గ్రామ ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నానని, ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకొని రావాలని, వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని సర్పంచ్ పెద్ది రమణయ్య అన్నారు.

## భక్తుల సహకారంతో గుడులను కాపాడుకుందాం.



**మహానంది, పల్లె వెలుగు** భక్తుల సహకారంతో పురాతన గుడులను కాపాడుకుందామని నంద్యాల జిల్లా ఇంటాక్ కన్వీనర్ శివశంకర రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహానంది మండలం అల్లినగరం గ్రామంలోని శివారులో మహానంది పుణ్యక్షేత్రానికి అనుసంధానంగా ఉన్న శివునిగుడిని జిల్లా ఇంటాక్ కన్వీనర్ శివశంకరరెడ్డి, ఆపద్భందు సొసైటీ సభ్యులు బాబురావు కలిసి గుడిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయం పురాతన చరిత్రకు సంబంధించిన ఆనవాళ్లను, ఆలయం కొలతలు, పాడుపడిన విగ్రహాల గుర్తింపు వంటి కార్యక్రమాలను చేపట్టారు. పరిపూర్ణమైన నివేదికలను తయారుచేసి రాష్ట్ర పురావస్తుశాఖ, రాష్ట్ర దేవాదాయశాఖ కమిషనర్, మంత్రి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఆలయాన్ని పునఃనిర్మాణం కోసం అంచనాలు వేస్తున్నామన్నారు. త్వరలోనే ఆలయం పురాతన కట్టడం ఏమాత్రం చెదిరిపోకుండా నిర్మిస్తామన్నారు. ఇందుకు దాతల సహాయాలను సైతం స్వీకరించి, చరిత్రలో కనుమరుగు కాకుండా భావితరాల వారికి పురాతన ఆలయాల విశిష్టత, కాపాడుకోవాల్సిన బాధ్యతలపై చైతన్య కార్యక్రమాలను చేపడుతామన్నారు.

## డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించిన తేజస్వినికి:- ఆర్యవైశ్యులు సన్మానం:



**శిరివెళ్ళ: పల్లె వెలుగు –** మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల వైయస్సార్ సీనియర్. నాయకులు సుబ్బ సత్యనారాయణ, అనురాధమ్మ దంపతుల కూతురు తేజస్వినికి డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా కోటపాడు గ్రామంలో గల ఆర్యవైశ్యులు అందరూ కలిసి గోల్డ్ మోడల్ సాధించిన తేజస్విని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య వృత్తిని విస్తరించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు.

## ఏపీ బీజేపీ అధ్యక్ష పదవికి నేడు నోటిపికేషన్ .. రేసులో ఈ ఆరుగురు కీలక నేతలు

ఆంధ్రప్రదేశ్ బీజేపీకి త్వరలో కొత్త సారథి రానున్నారు. పార్టీ సంస్థాగత ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యుడు పాకా వెంకట సత్యనారాయణ ఇప్పటికే అధ్యక్ష ఎన్నికల షెడ్యూల్ విడుదల చేశారు. ఈ రోజు (జూన్ 29) ఏపీ బీజేపీ అధ్యక్ష ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడంతో పాటు అధ్యక్ష ఎన్నికల ఓటర్ల జాబితాను ప్రకటించనున్నారు. రేపు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఆ తర్వాత గంట పాటు నామినేషన్ల స్క్రూటినీ, సాయంత్రం 4 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఇవ్వనున్నారు. ఒకటి కంటే ఎక్కువ నామినేషన్లు దాఖలైతే జులై 1వ తేదీన పోలింగ్ నిర్వహించి రాష్ట్ర అధ్యక్షుడిని ప్రకటించనున్నారు.

# సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేయండి.



**మహానంది, పల్లె వెలుగు** మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో జూలై 9వ తేదీన జరిగే మండల మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఆర్. సామెల్ తెలిపారు. ఆదివారం మహానందిలో సిపిఐ మండల మహాసభల కరపత్రాలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పేరుతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసే విధంగా ప్రజలకు ఇచ్చిన హామీలను తూతూ మంత్రంగా అమలు చేస్తోందని,ప్రభుత్వ తీరును మార్చకపోతే, సిపిఐ ఉద్యమాలను అంచలంచలుగా ముమ్మరంగా చేస్తామని తెలిపారు.కులం, మతం లేని, ఆర్థిక సమానత్వం కలిగిన సమ సమాజం కోసం సిపిఐ కొనసాగుతోందన్నారు. అధికారం లేనప్పటికీ, ప్రజల పక్షాన ఉండే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని తెలిపారు.సిపిఐ మండల మహాసభలను జయప్రదం చేసేందుకు, ప్రతి నాయకుడు కార్యకర్త సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మహానంది గ్రామ శాఖ కార్యదర్శి శ్రీనివాసులు.సిపిఐ నాయకులు లక్ష్మయ్య, దస్తగిరి పాల్గొన్నారు.

## గడివేముల వ్యవసాయ సహకార సంఘానికి చైర్మన్ గా ఎన్నికైన దేశం సత్యనారాయణ రెడ్డి.

**మెంబర్స్ సుభద్ర రెడ్డి, కత్తి శివారెడ్డి.**





**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలం సహకార సంఘానికి అధ్యక్షునిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము నారా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మరియు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి, నందికొట్కూరు టిడిపి ఇన్చార్జి గౌరు వెంకట్ రెడ్డి తనను గుర్తించి సహకార సంఘానికి చైర్మన్గా ఎన్నిక చేసినందుకు వీరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు సహకార సంఘాల ద్వారా అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు అదేవిధంగా రైతులకు( భూమి మందులు) బలం మందులు అనగా డి ఏ పి, యూరియా, రసాయనిక మందులు మోదలగున వాటిని సకాలంలో అందించి రైతులు బాగుండాలనిదే కుటమి ప్రభుత్వం తీసుకున్న చోరువ దిశలోనే నేను కూడా ప్రయాణించి రైతులకు మేలు చేస్తానని నన్ను నమ్మి చైర్మన్ పదవి ఇచ్చినందుకు గడివేముల మండల పరిధిలోని అన్ని గ్రామ రాజకీయ నాయకులకు రైతు సోదరులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు, మెంబర్స్ లో భాగంగా సోషల్ మీడియా ప్రతినిధి బత్తుల సుభద్రారెడ్డి కే. బొల్లవరం గ్రామానికి చెందిన ఆమె, మరియు అంబటి శివారెడ్డి కరిమద్దెల గ్రామం వీరికి కమిటీ మెంబర్లుగా స్థానం కల్పించింది టిడిపి ప్రభుత్వము ఎమ్మెల్యే చరిత రెడ్డి గారు తమను గుర్తించి గడివేముల సహకార సంఘానికి కమిటీ మెంబర్స్ గా ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## గురువులను పూజించడం మనందరి బాధ్యత



**మహానంది, పల్లె వెలుగు** గురువులను పూజించడం మనందరి బాధ్యత అని ఆర్ఎస్ఎస్ విభాగ్ సంఘచాలక్ నీలకంఠ పేర్కొన్నారు. ఆదివారం మహానంది పుణ్యక్షేత్రంలోని పోచా బ్రహ్మానంద రెడ్డి విశ్రాంతి భవనంలో గురుపూజను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రపంచానికి భారతదేశం విశ్వ గురువు స్థానంలో ఉండేదని, ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నదన్నారు. హిందూ మతంలో మాతృదేవో, పితృదేవోభవ తరువాత, ఆచార్యదేవోభవ అనే నానుడి ఉందన్నారు.అంతటి ఆచార్యులను గౌరవించడం మన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు.

# కా 'సారా' కటకటాలకే

**నాటు సారా తయారీ స్థావరాలపై పోలీసుల దాడులు.. ఒకరిపై కేసు నమోదు**

**హొళగుంద. పల్లె వెలుగు జూన్ 29** హొళగుంద మండలం నేరినికి, నేరినికితండా, కొత్తపేట కొండ ప్రాంతంలో ఏర్పాటు చేసిన నాటసార స్థావరాలపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఆలూరు సిఐ రవిశంకర్ రెడ్డి, హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్, ఆలూరు ఎస్సై మహబూబ్ బాషా వారి సిబ్బందితో కలిసి నేరినికితండా చుట్టుపక్కల కొండ ప్రాంతాల్లో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ కార్డెన్ సర్చ్ భాగంగా వెంకటేష్ నాయక్ అనే వ్యక్తి వద్ద నుండి 20 లీటర్ల నాటుసార స్వాధీనం చేసుకుని, కేసు నమోదు చేయడమైన అన్నారు. ఈ దాడుల్లో భాగంగా దాదాపు 400 లీటర్ల బెల్లం ధ్వంసం చేయడమైనది అన్నారు. మండల పరిధిలోని ఎక్కడైనా నాటు సారా తయారు చేసిన, అమ్మిన అట్టి వారిపై కఠిన చర్యలు తప్పు అని హొళగుంద ఎస్సై దిలీప్ కుమార్ హెచ్చరించారు. ఈ దాడుల్లో పోలీస్ సిబ్బంది సుధాకర్, వెంకటేష్, షేక్షావలి, రామాంజనేయులు, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనులకు రెయిన్ కోట్స్ పంపిణీ చేసిన ఏటూరునాగారం పోలీసులు

## వర్షాకాలాన్ని పురస్కరించుకొని మానవతా కార్యక్రమం




**ములుగు జూన్ 29 పల్లె వెలుగు ప్రతినిధి:** ఏటూరునాగారం మండలంలోని వీరాపురం గ్రామం గుత్తి కోయ గిరిజన గుంపులో శనివారం ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని, వర్షాల వల్ల గిరిజనులు ఎదుర్కొనే అనారోగ్య సమస్యల నివారణకు ముందస్తు జాగ్రత్తలుగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ రాజకుమార్‌ల నేతృత్వంలో గిరిజనులకు దుస్తులు మరియు రైన్ కోట్ కవర్స్ పంపిణీ చేశారు. వర్షాకాలంలో గిరిజనులు ఎదుర్కొనే జలవాతావరణ ప్రభావం నుండి రక్షించేందుకు పోలీస్ శాఖ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టింది. పోలీసుల ఈ మానవతా చర్య స్థానికంగా విశేష స్పందన పొందింది. గ్రామస్తులు ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ, తమపై పోలీసుల శ్రద్ధ గమనార్హమని పేర్కొన్నారు. పోలీస్ శాఖ సామాజిక బాధ్యతగా ముందుండి చేసిన ఈ కార్యక్రమం గిరిజనుల్లో కొత్త ఆశ, నమ్మకాన్ని నింపిందని పలువురు అభి ప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సంతోష్ భార్గవ్, కానిస్టేబుళు శోభన్, గోపి, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి



**ములుగు జూన్ 29 పల్లె వెలుగు ప్రతినిధి** ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో వెంకటాపురం (రామప్ప) మండలంలోని మల్లయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధి వెంకటేశ్వర్లపల్లికి చెందిన రైతు కన్నం సారయ్య చెందిన రూ.70 వేలు విలువగల దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.బాధిత రైతు కథనం ప్రకారం..ఆదివారం ఉదయం ఎద్దులను మేతకు విడిచి పెట్టినట్లుగా తెలిపారు. మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ పార్మర్ సపోర్ట్ వైర్ కి విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లుగా కన్నీరు మున్నీరయ్యాడు.ప్రభుత్వం, సంబంధితఉన్నతాధికారులు ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

# తుల్జాభవాని మాతా దేవాలయ నిర్మాణానికి - రూ.1,00,000/- (ఒక లక్ష) విరాళం అందజేసిన..

## ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు...



**కడ్తాల్ పల్లె వెలుగు న్యూస్:** కడ్తాల్ మండలం పరిధిలోని కానుగుబావి తండాలో నూతనంగా నిర్మాణంలో ఉన్న తుల్జాభవాని అమ్మవారి దేవాలయ అభివృద్ధికి రూ.1,00,000/-(ఒక లక్ష) చెక్ విరాళంగా అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... దేవాలయాలు ప్రజలలో ఆధ్యాత్మికతను పెంపొందించేందుకు దోహదం చేస్తాయని,దేవాలయాల అభివృద్ధికి ఐక్యత ఫౌండేషన్ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుపుతూ,ప్రజలందరిపై తుల్జాభవాని మాతా ఆశీస్సులు ఉండాలని,అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరు పాడి పంటలతో,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నానని తెలియజేశారు...

**ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ...** నూతన దేవాలయ నిర్మాణానికి అడిగిన వెంటనే తన వంతు సహాయంగా ఐక్యత ఫౌండేషన్ ద్వారా రూ. ఒక లక్ష విరాళంగా ఇచ్చి ఆలయ అభివృద్ధికి తన వంతు తోడ్పాటును అందిస్తున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారిపై ఎల్లపుడు ఆశీస్సులు ఉండాలనికోరుకుంటున్నామని తెలియజేశారు ... ఈ కార్యక్రమంలో... రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బిక్య నాయక్,ఉప సర్పంచ్ నేనావత్ పాండు నాయక్, కేతావత్ బిచ్యా నాయక్, ఎన్.నర్సింగ్, ఎన్. దేవుల ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు తదితరులు పాల్గొన్నారు.

# అది జగన్ కారే..

## నిర్ధారించిన ఫోరెన్సిక్ నివేదిక?

పల్నాడు జిల్లాలో వైసీపీ అధినేత జగన్ పర్యటన సందర్భంగా జరిగిన ప్రమాదంలో సింగయ్య మృతి చెందిన ఘటన కీలక మలుపు తిరిగింది. ఈ ప్రమాదానికి సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన వీడియో అసలైనదేనని, అందులో ఎలాంటి మార్ఫింగ్ జరగలేదని ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) తన నివేదికలో స్పష్టం చేసినట్టు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ నివేదిక పోలీసులకు అందడంతో దర్యాప్తులో ఇది ఒక ముఖ్యమైన ఆధారంగా మారింది. పర్యటన సందర్భంగా జగన్ ప్రయాణిస్తున్న కారు ముందు చక్రం కింద సింగయ్య నలిగిపోతున్న దృశ్యాలు ఒక సెల్‌ఫోన్‌లో రికార్డయ్యాయి. ఆ తర్వాత ఆ వీడియో వైరల్ అయింది. అయితే, ఈ వీడియో నకిలీదని, జగన్‌ను ఈ కేసులో ఇరికించేందుకు మార్ఫింగ్ చేశారని వైసీపీ నాయకులు ఆరోపణలు చేశారు. ఈ నేపథ్యంలో, పోలీసులు ఆ వీడియో క్లిప్‌ను, ఘటనా స్థలంలో డ్రోన్ కెమెరాతో చిత్రీకరించిన ఫుటేజీని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. వీడియో రికార్డ్ చేసిన సెల్‌ఫోన్ ఐడీ, అది ఉన్న లొకేషన్ వంటి సాంకేతిక వివరాలను విశ్లేషించిన నిపుణులు, ఆ వీడియో ఒరిజినల్ అని, ఎడిటింగ్ జరగలేదని నిర్ధారించినట్టు తెలిసింది.

**జులై 1న హైకోర్టులో విచారణ** ఈ కేసులో తన ప్రమేయం లేదని, తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరుతూ జగన్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్‌పై జులై 1న ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరగనుంది. అదే రోజున పోలీసులు ఫోరెన్సిక్ నివేదికను కోర్టుకు సమర్పించే అవకాశం ఉందని సమాచారం. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి ప్రాథమిక నివేదికను అడ్వకేట్ జనరల్ దమ్మలపాటి శ్రీనివాస్ మొన్న కోర్టుకు అందించారు. పూర్తి సాంకేతిక ఆధారాలు సమర్పించేందుకు గడువు కోరగా, కోర్టు అందుకు అంగీకరించింది.

# స్మశాన వాటికలో ముళ్ళ పొదలను తొలగింపు

## గ్రామసర్పంచ్ పెద్ది రమణయ్య



**శిరివెళ్ళ : పల్లె వెలుగు** – మండల పరిధిలోని మహాదేవపురం గ్రామ పంచాయతీలో పెద్ది రమణయ్య స్మశాన వాటికలో ముళ్ళ పొదలను జెసిపి యంత్రం ద్వారా తొలగించారు గ్రామంలో వక్కిలేరు వాగుపై ఉన్నటువంటి బ్రిడ్జి వద్ద గల. స్మశాన వాటికను ముళ్ళ పొదలు అధికమై అపరిశుభ్రంగా భయానక వాతావరణంగా ఉన్న ముళ్ళ పొదలను తొలగించినట్లు పెద్ది రమణయ్య పేర్కొన్నారు అంతిమ సంస్కారాల సమయంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పేర్కొన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు ఈ సందర్భంగా స్మశాన వాటికలో ప్రశాంతత వాతావరణము నింపేందుకు తగిన చర్యలు తీసుకున్నామని అన్నారు ఈ సందర్భంగా సర్పంచ్ ముళ్ళ పొదలను తొలగించే పనులు చేపట్టగా గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు

# జ్యోతిబా పూలే విగ్రహం ప్రతిష్టాపనకు మాల సంఘం అంగీకారం

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ కు 173వ వారం పూలమాలలు




**దమ్మాయిగూడ,జూన్29, పల్లె వెలుగు దినపత్రిక.** దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని ఆర్ జి కె కాలనీలోని ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి 173 వ వారం ఘనంగా పూలమాలలు నిర్వహించినారు. ఆదివారం రాజీవ్ గృహకల్ప కాలనీ చైతన్య భూమి లో వెలసిన ప్రపంచ జ్ఞాని,సింబలాఫ్ నాలెడ్జ్ భారతరత్న డాక్టర్ భీమ్ రామ్ రాంజీ అంబేద్కర్ గారికి రాజీవ్ గృహకల్ప కాలనీ మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీ రాధాకృష్ణ, కార్యనిర్వహక కార్యదర్శి పాడుగుల చంద్రమౌళి లు హాజరై ఆ మహనీయుడి ఘనంగా పూల మాలలు సంపర్పించారు. అనంతరం మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజు యాట మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో బహుజనులు చదువుకుని చైతన్యవంతులుగా మారారంటే అది కేవలం సావిత్రి బాయి పూలే కృషితోనే అని కొనియాడుతూ, ఆర్ జీ కె మాల సంక్షేమ సంఘం లో అందరూ సమానులే... పదవులు కాదు.. పని చేసే విధానం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరు కలసి మెలసి ఉండాలన్నదే నా అభిమతం మని,వ్యక్తికన్న వ్యవస్థ ముఖ్యమని తెలుపుతూ ఆ ప్రపంచ మేధావి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జ్యోతిబా పూలే గారిని ఆదర్శంగా తీసుకుని ప్రపంచంలోనే ఉన్న చదువులు చదివి జ్ఞానవంతుడుగా వెలిశాడన్నారు. ఆర్ జి కె కాలనీ మాల సంక్షేమ సంఘంలోని పెద్దలు,మాల కుల సభ్యులందరూ సమష్టి నిర్ణయంతో జ్యోతిబా పూలే గారి విగ్రహ ప్రతిష్ట కు సంఘీభావం తెలిపి విగ్రహం ప్రతిష్టాపన కు ముందుకు రావడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు అబ్బులు,మాజీ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు రాజేంద్ర ప్రసాద్,ఉపాధ్యక్షురాలు రూప, క్రమశిక్షణ కమిటీ అధ్యక్షుడు పరశు రాం,కోశాది కారి చెన్నయ్య,జనరల్ సెక్రటరీ సాయి బాబా,వర్కింగ్ ప్రెసిడెంట్ కోలాటి రాజు, జాయింట్ సెక్రటరీలు రాధాకృష్ణ, తరుణ్, కార్య నిర్వహక కార్యదర్శి చంద్రమౌళి, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు,మురళి, వెంకటేశ్ (గ్యాస్),మనోజ్,వీరేశం, సన్నీ, కె వి రావు,కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కపట నాటకాలతో తప్పిదాలను కప్పిపుచ్చే ప్రయత్నం



**భూపాలపల్లి జూన్ 29 పల్లె వెలుగు ప్రతినిధి:** మంథని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు చేసిన తప్పిదాలను కప్పి కప్పిపుచ్చు కోవడానికి కపట నాటకాలు ఆడుతున్నారని కాటారం మండలం కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ఆదివారం కాటారం వై టి సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. నియోజకవర్గంలో దళితులంతా శ్రీధర్ బాబు వెన్నంటి ఉన్నారని హైదరాబాదు నుంచి రాష్ట్ర దళిత నాయకులు వచ్చి శ్రీధర్ బాబు గొప్పతనాన్ని సేవలను కొనియాడారని అన్నారు. పుట్ట మధు ప్రెస్ మీట్ లో శ్రీధర్ బాబు కు ఆస్కార్ అవార్డు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన చేసిన నిరాధారమైన ఆరోపణలను కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఈ ప్రాంతంలో జరిగిన హత్యలు దోపిడీలు దొంగతనాలన్నీ చారిత్రక ఘట్టాలని పుట్ట మధు పేర్కొనడాన్ని తీవ్రంగా అభిశంసించారు. శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు దళిత నాయకుల పట్ల చాలా గౌరవంగా ప్రేమ తో ఉన్నారని వారి అవసరాలను పనులను స్వేచ్ఛగా చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధి పట్ల పూర్తి అవగాహన కలిగి పనులు చేస్తున్నారని ఏ ఒక్క కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఫిర్యాదు చేయకున్నా కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారాలలో తలదూర్చి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని తీవ్రంగా తీయబట్టారు. గట్టు వామనరావు దంపతుల హత్య కేసులో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలవరుస్తుందని సిబిఐ విచారణకు ఆదేశించే అవకాశం ఉందని సీనియర్ అడ్వకేట్ల అభిప్రాయపడ్డారని పేర్కొన్నారు. చేసిన తప్పిదాలను, మోసాలను, దోపిడీలను, అన్యాయాలను, హత్యలను కప్పి పుచ్చుకోవడానికి కపట నాటకాలు ఆడుతున్నారని ఇవి మానుకోవాలని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో మీ పాత్ర ఏంటని? మీ పార్టీ వ్యవహారాలలో మీరు జోక్యం చేసుకోవాలని హితవు పలికారు. పుట్ట మధు ఆరోపణలు మంథని నియోజకవర్గ ప్రజలను అవమాన పరిచినట్లు ఉందని వారికి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా పోయిన పరువు దక్కించుకోవాలని ప్రజలను తప్పుదోవ పట్టించి గెలుపొందాలని కుట్రలు పన్నుతున్నారని,అందుకొరకు ప్రజలనే దోషులుగా చిత్రీకరించడానికి కూడా వెనుకడడం లేదని తీవ్రంగా విమర్శించారు. ఇకనైనా పద్ధతి మార్చుకోవాలని లేనియెడల రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్,మండల కాంగ్రెస్ కమిటీ ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు గద్య సమ్మిరెడ్డి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, మాజీ సర్పంచ్ అజ్మీర రఘురాం, నాయకులు కొట్టే ప్రభాకర్, కొట్టే శ్రీహరి, నాయిని శ్రీనివాస్, మంత్రి మధు, కుమార్ యాదవ్, కుమ్మరి రమేష్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అజీజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దాదా మియా, చీమల సత్యం,మహేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు



**భూపాలపల్లి జూన్ 29 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆషాడ మాసం ఆదివారం శుక్ల చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతినెల నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా గ్రామ దేవతలకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించారు.పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు నిర్వహించగా ఈ కార్యక్రమంలో కోట గుళ్ళు ఆలయ నిర్వాహకులు నాగపురి శ్రీనివాస్ గౌడ్ పరిరక్షణ కమిటీ సభ్యులు రౌతు కిషోర్ కొయ్యల గౌతమ్ గౌడ్, నల్లగొండ రాజు గౌడ్, పాణిగంటి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధారం గ్రామంలో పర్యటించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**భూపాలపల్లి జూన్ 29 పల్లె వెలుగు ప్రతినిధి:** గణపురం మండలం బుద్ధారం గ్రామంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పర్యటించారు. గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవనాలకు అవసరమైన స్థలాలను ఈడబ్ల్యూఐడీసీ డీఈ రామకృష్ణ, ఏఈ జీవన్ కుమార్, గ్రామ నాయకులతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పరిశీలించారు. అదేవిధంగా, పాఠశాల ప్రహరీ గోడ పునరుద్ధరణ పనులు, పాఠశాల ప్రాంగణంలో ఓపెన్ జిమ్, సీసీ కెమెరాల ఏర్పాటుతో పాటు విద్యార్థులకు ఇతర మౌలిక వసతుల కల్పనల కొరకు అధికారులతో చర్చించారు. ఇట్టి అన్ని పనులకు త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశించారు. త్వరలోనే ఇట్టి అన్ని పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. బుద్ధారం గ్రామ బస్టాండు సెంటర్లో కొడవటంచ వెళ్లే దారిలో కొత్తగా నిర్మించనున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆర్చి పనులకు సంబంధించి అధికారులతో చర్చించారు.




# ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణానికి చెట్టు అడ్డు



**ములుగు జూన్ 29 పల్లె వెలుగు ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇంటి మోడల్ హౌస్ నిర్మాణానికి చెట్టు అడ్డుగా మారింది. ములుగు జిల్లా వెంకటాపురం(రామప్ప) మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 400 గజాల్లో నిర్మిస్తున్న నమూనా ఇల్లు నాలుగు నెలలు గడుస్తున్నా పూర్తికాలేదు. నిర్మాణ స్థలంలో ఉన్న పెద్ద చెట్టు, దాని కొమ్మలు స్లాబ్ దశలో ఉన్న నిర్మాణానికి ఆటంకంగా నిలిచాయి. దీంతో హౌసింగ్ శాఖ పనులను నిలిపివేసింది. లబ్ధిదారులు నమూనా ఇల్లు చూడటానికి వస్తున్నా, నిర్మాణం నిలిచిపోవడంతో మొండి గోడలే దర్శనమిస్తున్నాయి. చెట్టు తొలగించేందుకు ఏటూరు నాగారం అగ్నిమాపక సిబ్బంది ఆదివారం వచ్చి కొమ్మలు కట్ చేస్తే గోడలపై పడే ప్రమాదం ఉందని, పక్కనే ఉన్న కొమరం భీం విగ్రహంపై పడే అవకాశాలు ఉన్నాయని చెబుతూ ఫైర్ సిబ్బంది చెట్టును తొలగించేందుకు నిరాకరించారు. చెట్టు తొలగించక ముందే ఇల్లు నిర్మించడం హౌసింగ్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శన మని నమూనా ఇల్లు పనులు ఈ స్థాయిలో ఆగిపోవడం బాధాకరమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ముందస్తు ప్రణాళిక లేకుండానే పనులు మొదలుపెట్టారని ఇది ప్రజాధనం వృథా అయ్యేలా చేస్తుందని విమర్శిస్తున్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి పల్లె వెలుగు న్యూస్:** కల్వకుర్తి మండలంలోని వేపూరు గ్రామలోని పెరుమండ్ల నారాయణ అనారోగ్యంతో మృతి చెందాడు ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ కల్వకుర్తి మండల్ నాయకుడు మక్కపాటి కొండల్ రావు మృతునీ కుటుంబానికి 3000/-రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ సందర్భంగా మక్కపాటి కొండల్ రావు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ బాధిత కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదగిరి రావు భగవంతురావు పట్టాభి రావు సైదుల్ కృష్ణయ్య మాసయ్య తదితరులున్నారు



పల్లె వెలుగు

సోమవారం 30-6-2025

# చదువు ద్వారా సమాజంలో దూదేకుల మరియు ముస్లిం మైనారిటీ విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి





**నంద్యాల ప్రతినిధి. జూన్ 29 . పల్లె వెలుగు ):**ఘనంగా జరిగిన దూదేకుల మరియు ముస్లిం మైనారిటీ విద్యార్థుల ప్రతిభ పురస్కారాల పంపిణీ కార్యక్రమం, దాదాపు 105 మందికి 2000 రూపాయలు నగదు పురస్కారం సర్టిఫికెట్ అమౌంటు పంపిణీ చేశారు.ముఖ్య అతిథులుగా హాజరైన భూమా బ్రహ్మానందరెడ్డి, ఎన్ ఎండి ఫయాజ్, ఏవి సుబ్బారెడ్డి, ఐ ఆర్ ఎస్ విజేత సమీర్ రాజా, దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీర్ మహమ్మద్, చమన్ ముద్దుబిడ్డ డాక్టర్ ఉమర్, డాక్టర్ బాబన్, పర్ల దస్తగిరి పాల్గొన్నారు.స్థానిక రాజారెడ్డి కన్వెన్షన్ హాల్ నందు దూదేకుల సంఘం నంద్యాల పట్టణ కమిటీ మరియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున దూదేకుల మరియు ముస్లిం మైనారిటీ 2025 పదో తరగతి విద్యార్థుల ప్రతిభ పురస్కార బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని దూదేకుల సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు వాసవి దస్తగిరి పట్టణ అధ్యక్షుడు, కంకర శేక్షావల్లి, జిల్లా ప్రధాన కార్యదర్శి గోల్డ్ దస్తగిరి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్, జిల్లా కోశాధికారి హుస్సేనప్ప, పట్టణ కోశాధికారి సోమశేఖర్ లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్ గారు, మాజీ శాసనసభ్యులు భూమా బ్రహ్మానంద రెడ్డి గారు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి గారు, దూదేకుల ఫెడరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పి బాబన్, ఆంధ్రప్రదేశ్ దూదేకుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పీరు మహమ్మద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ చీఫ్ ఇంజనీర్ కబీర్ భాష, మహిళా సంఘం రాష్ట్ర డా.మస్తానమ్మ, కర్నూలు జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా, రాష్ట్ర గౌరవ సలహాదారులు సాయిబాబా, యూత్ రాష్ట్ర అధ్యక్షులు మస్తాన్ గారు, తిరుపతి జిల్లా అధ్యక్షుడు కరముల వలి, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఇబ్రహీం, అనంతపురం జిల్లా అధ్యక్షుడు కాసిం, కడప జిల్లా అధ్యక్షుడు బాషా, రిటైర్డ్ ఎమ్మార్వో శిక్షావలి, కౌన్సిలర్ జై నాభి మహిళా నాయకురాలు సోక్రబి వసుమతి తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ పదవ తరగతి అనేది జీవితంలో తొలి విజయం అలాగే భవిష్యత్తు విజయానికి తొలిమెట్టు లాంటిదని ఇక్కడి నుండి మా అభివృద్ధికి మన భవిష్యత్తుకి మనమే ఉత్తమ ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగాలని విద్యార్థులను ఉద్దేశించి సూచించారు దూదేకుల జాతిలోనే మొట్టమొదట %×=ూ% సాధించి బెంగళూరులో ఇన్కమ్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేస్తున్న సమీర్ రాజా గారు మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం గా చదువుకొని తల్లిదండ్రుల ఆశలు ఆకాంక్షలను నెరవేర్చాలని విద్యార్థులకు సూచించారు ఎన్ఎండి ఫయాజ్ గారు మాట్లాడుతూ దూదేకుల వారికి కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు మంత్రివర్యుల సహకారంతో ఖచ్చితంగా నిర్మిస్తామన్నారు ఏవి సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ దూదేకుల సంఘం వారు దూదేకుల విద్యార్థులకు మాత్రమే కాకుండా ముస్లిం మైనార్టీలకు కూడా నగదు ప్రతిభా పురస్కారాలు అందజేయడం చాలా సంతోషకరమైన విషయం అని సమాజ సేవలో కూడా దూదేకుల వారు తమవంతుగా సేవలు అందిస్తున్నారని కొనియాడారు భూమా బ్రహ్మానంద రెడ్డి గారు మాట్లాడుతూ మా కుటుంబానికి దూదేకుల వారితో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని వారి అభివృద్ధికి వారికి కావాల్సిన ప్రతి ఒక్క విషయానికి అవసరమైతే వారితో పాటు కలిసి స్థానిక మంత్రి దగ్గరికి విద్యాశాఖ మంత్రి లోకేష్ దగ్గరికి వచ్చి సమస్యల సాధనకు సహకరిస్తామని తెలియజేశారు డాక్టర్ బాబన్ గారు మాట్లాడుతూ మొట్టమొదటిసారిగా దూదేకుల విద్యార్థులకు పాటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మధరసల్లో చదువుతున్న ప్రతిభావంతులైన ముస్లిం మైనార్టీ విద్యార్థులకు కూడా ప్రతిభా పురస్కారాలు దాదాపు 105 మందికి నగదు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గబ్బర్ దస్తగిరి,పొగాకు సేక్ష, వెస్ట్ అండ్ టైలర్ దస్తగిరి డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ మొహమ్మద్ మిద్దె ఉసేని, బిస్మిల్లా బోర్వెల్స్ మా బూసేని, ఎర్రగుంట్ల పుల్లయ్య గోస్పాడు హుసేని డిజిటల్ దస్తగిరి, దహిత ఉసేని ఎల్ఐసి భాష, రఫీ తదితరులు పాల్గొన్నారు







## ఘనంగా యూత్ కాంగ్రెస్ లీడర్ అంబోజి సంతోష్.. 5 వా వివాహ వార్షికోత్సవం



**నాదల్ గిద్ద మండలం జూన్/30/ పల్లె వెలుగు** మండల పరిధిలోని ఔదత్పూర్ గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ లీడర్ అంబాజీ సంతోష్ వివా వార్షికోత్సవం కార్యక్రమం సోమవారం కార్యకర్తల సమీక్షంలో కార్యక్రమం జరగనుంది పల్లూరు ఆయనకు అడ్వాన్స్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది అంబుజీ సంతోష్ పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండి ఎవరైనా ఏం పని అడిగినా ముందుండి చేయించగలిగే ప్రజాధరణ కలిగిన నాయకుడు అంబుజి సంతోష్ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు దూసుకు వెళ్తున్నారు

## కల్వకుర్తి పట్టణ కేంద్రంలోని ఫ్రెంట్ ఎలక్ట్రాన్ మీడియా నల్ల బ్యాడ్జీలతో ర్యాలీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి వినతి పత్రం అందజేత



**కల్వకుర్తి పల్లె వెలుగు న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి పట్టణ కేంద్రంలో నిన్న హైదరాబాదులో మహా టీవీ ఛానల్ కార్యాలయంపై జరిగిన దాడి ఖండిస్తూ కల్వకుర్తి జర్నలిస్టులు ప్రజాసంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు నల్ల బ్యాడ్జీలు ధరించి బస్టాండ్ నుంచి అంబేద్కర్ విగ్రహాలకు ర్యాలీ నిర్వహించి ప్రజాస్వామ్యంపై దాడిగా అభివర్ణించి తడి చేసిన రౌడీ మూకలను క అరెస్టు చేయాలని తెలంగాణ ప్రభుత్వాని డిమాండ్ చేశారు మీడియా పాపై ప్రభుత్వానికి ప్రజలకు వారిధిగా ఫోర్త్ పిల్లర్ అయిన మీడియాపై దాడి దాడులు సమంజసం కాదని మహా న్యూస్ ఛానల్ యజమాన్యానికి సంఘీభావం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమంలోని పెద్ద ఎత్తున మద్దతు కలిసిన ప్రజా సంఘాల నాయకులు మరియు కల్వకుర్తి ఫ్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా

## కళ్లల్లో కారం చల్లి.. కాలితో గొంతు నొక్కి..భర్తను అత్యంత కిరాతకంగా చంపిన భార్య

కర్ణాటకలోని తుమకూరు జిల్లాలో అత్యంత దారుణమైన ఘటన చోటుచేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్నాడని కట్టుకున్న భర్తను అత్యంత కిరాతకంగా హత్య చేసింది ఓ భార్య. అనంతరం నేరాన్ని కప్పిపుచ్చేందుకు మృతదేహాన్ని 30 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఓ బావిలో పడేసింది. ఈ ఘటన జూన్ 24న తుమకూరు జిల్లా తిప్తూరు తాలూకాలోని కడశెట్టిహళ్లి గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కడశెట్టిహళ్లి గ్రామానికి చెందిన శంకరమూర్తి (50) అనే వ్యవసాయ క్షేత్రంలోని ఇంట్లో ఒంటరిగా నివసిస్తున్నాడు. ఆయన భార్య సుమంగళ తిప్తూరులోని కల్పతరు బాలికల హాస్టల్‌లో వంట మనిషిగా పనిచేస్తోంది. ఈ క్రమంలో ఆమెకు కెరదాలుశాంతే గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పడింది. తమ బంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించిన సుమంగళ, ప్రియుడు నాగరాజుతో కలిసి అతడిని హతమార్చాలని పథకం పన్నింది.

# కనుమరుగవ్వుతున్న కాడెద్దులు....!!

### ట్రాక్టర్లు, హార్వెస్టర్లతో వ్యవసాయ పనులు ఖర్చు తక్కువ.. సమయం ఆదా ఆదరణ కోల్పోతున్న ఎడ్ల బండ్లు

**మైలవరం పల్లె వెలుగు జూన్ 29** ఒకప్పుడు దుక్కి దున్నలన్నా.. విత్తు విత్తలన్నా.. పండించిన పంట ఇంటికి చేరాలన్నా కాడెద్దులు.. ఎద్దుల బండి కావాల్సిం దే. వ్యవసాయంలో వాటి పాత్ర చాలా కీలకం. ప్రస్తుతం ట్రాక్టర్లు, యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చా యి. దీంతో కాడెద్దులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. చుద్దామన్నా కానరాని పరిస్థితి ఏర్పడుతోంది. గ్రామా ల్లో ఒకరిద్దరి వద్ద కాడెద్దులు కనబడుతున్నా అవి జ్ఞాప కాలుగా మిగిలిపోతున్నాయి. రైతన్నకు వెన్నుదన్నుగా నిలిచిన ఎద్దులు, బండ్లు నేడు ఉనికిని కోల్పోతున్నాయి. రానురాను అంతరించిపోయే ప్రమాదం లేకపోలేదు. అందుబాటులో ఆధునిక యంత్రాలు ప్రస్తుతం మార్కె ట్లో ఆధునిక యంత్రాలు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయి. ఎన్నో ప్రైవేట్ కంపెనీలు వ్యవసాయానికి అవసరమయ్యే ఆధునిక యంత్రాలను తయారు చేసి మార్కెట్లో అమ్ముతున్నారు. నాగళ్లు, రూటావేటర్, కల్టివేటర్, గొర్రు, గుంటక, లెవలింగ్



యంత్రం, హార్వెస్టర్ వంటి ఎన్నో యంత్రాలు అందుబాటులో ఉన్నాయి. వ్యవసాయానికి పనికి వచ్చే యంత్రాలను కొనుగోలు చేసి ట్రాక్టర్ల సహాయంతో పొలం పనులు కొనసాగిస్తున్నారు. యంత్రాలను కొనేవారు పెరిగిపోవడం తో ఎద్దుల నాగలితో దుక్కిదున్నే కాలం కనుమరుగయ్యింది. **గతంలో భలే గిరాకీ..** గతంలో వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందే రైతు లు ఎద్దులు, బండ్లు సిద్ధం చేసుకునేవారు. వాటికి మంచి గిరాకీ ఉండేది. సాగుకు అవసరమైన పనులు చేయించు కునేందుకు రైతులు ఎద్దులు నాగలి ఉన్న వారిని ముం దుగానే మాట్లాడుకుని ఈ రోజు మా దగ్గరకు రావా అని అడ్వాన్స్ కూడా ఇచ్చేవారు. దీనితో పాటు కూలీలకు కూ డా పనులుండేవి. ఇప్పుడు కేవలం కలుపుతీయడానికి, పురుగు మందులు చల్లడానికి తప్పితే కూలీలకు పనులు ఉండడం లేదని రైతులు చెబుతున్నారు. **యంత్రాలతో వ్యవసాయ పనులు..** ప్రస్తుతం వ్యవసాయ పనులకు ట్రాక్టర్లతో కల్టివేటర్, పెద్దనాగలి, గొర్రు, దోడ్ల తో చదును, విత్తనాలు వేయ టం,పంట చేతికి వచ్చిన తర్వాత హార్వెస్టర్ తో పంట కోయటం, వరి గడ్డి నీ సైతం గడ్డి కట్టే యంత్రాలతో గడ్డిని సమకూర్చుకోవటం. ప్రతి వ్యవసాయ పనికి వ్యవ సాయదారులకు ట్రాలీలను ఉపయోగించడం వ్యవ సాయం లో ట్రాక్టర్ కీలకమైంది. యంత్రాలు ఉపయో గించి రైతులు సేద్యం చేస్తున్నారు.

# నియోజకవర్గంలోని ప్రతి గిరిజన తండాకు సురక్షితమైన త్రాగు నీటిని అందించడమే లక్ష్యంగా ఐక్యత ఫౌండేషన్ సేవలు కొనసాగుతున్నాయి...





- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు...



**పల్లె వెలుగు న్యూస్:** ఆమనగల్ మున్సిపాలిటీ ఎర్రబిక్క తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన...లి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు... రూ.1,50,000/-(ఒక లక్షా యాభై వేలతో)మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటుతో తండావాసుల త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం..లి ఈరోజు ఆమనగల్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు ఎర్రబిక్క తండా లో పర్యటించిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించి,గత పర్యటనలో ఇచ్చిన హామీ మేరకు ఎర్రబిక్క తండాలో ఐక్యత ఫౌండేషన్ సహకారంతో రూ. లక్షా యాభై వేలతో ఏర్పాటు చేసిన నీటిశుద్ధి కేంద్రాన్ని ఈరోజు ప్రారంభించి తండా వాసులకు రక్షిత త్రాగు నీటిని అందించడం జరిగింది.. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ... మేము ఐక్యత ఫౌండేషన్ ద్వారా నియోజకవర్గంలో ప్రతి తండా,గ్రామాలలోని ప్రజలకు సురక్షిత మంచి నీటిని అందించి,పూర్తి ఆరోగ్యవంతమైన తండాలు,గ్రామాలతో కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు తోడ్పాటును అందించడమే లక్ష్యంగా మా ఐక్యత ఫౌండేషన్ సేవలు ముందుకు సాగుతున్నాయని,నియోజకవర్గంలోఇపడలో ఉన్న ప్రతినిధిపైద కుటుంబానికి తోడుగా ఉండేందుకు తనవంతు ప్రయత్నం చేస్తున్నానని తెలియజేశారు.. తాండవాసులు మాట్లాడుతూ... చాలా రోజులుగా త్రాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతూ,అనారోగ్యం పాలవుతున్నామని,మా సమస్యని సుంకిరెడ్డి గారి దృష్టికి తీసుకుపోయిన వెంటనే స్పందించి లక్షా యాభై వేల రూపాయలతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన సుంకిరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా తెలియజేశారు... ఈ కార్యక్రమంలో... మాజీ మండల అధ్యక్షులు మంఢ్లి రాములు,సీనియర్ నాయకులు మాలేపల్లి బొబ్బిలి, రాజశేఖర్, కృష్ణ స్థానికనాయకులు బిచ్య,మోత్య,నక్య,హనుమంతు, సంగ్రియ,గంగ్య,హర్య,రాములు,శ్రీను,పంద,రమేష్,భాస్కర్,సికిందర్, శివ,లాలు,శ్రీను,కుమార్,చిన్న,భాస్కర్,వినోద్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మహత్యలు వద్దు.. జీవితాలు ముద్దు!!!

**మైలవరం ఎస్సై డాక్టర్ సి. శ్యామ్ సుందర్ రెడ్డి.**
**చిన్నచిన్న కారణాలకే బలవన్మరణాలు**
**సమస్యలకు చావు పరిష్కారం కాదు**
**నేలరాలుతున్న యువతరం**
**అవగాహనతో ఆత్మహత్యల నివారణ సాధ్యం**
**చిన్న పిల్లలను స్మార్ట్ ఫోన్ లకు దూరంగా ఉంచండి**
**పిల్లల సెల్ ఫోన్ లలో ఆన్లైన్ గేమ్స్, ఇతర అసభ్యకరమైన చిత్రాలు**
**పిల్లల తల్లిదండ్రులు సెల్ ఫోన్ లకు లాక్ పెట్టుకోవడం మంచిది**

మైలవరం పల్లె వెలుగు జూన్ 29 చిన్న చిన్న విషయాలకే జీవితాలను యువత చిదిమేసుకుంటున్నారు. మరికొంతమంది ఆర్థిక ఇబ్బందులు, అప్పుల బాధ తాళలేక బలవన్మరణానికి పాల్పడుతున్నారు. క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలతో భార్య పిల్లలను రోడ్డు పాలు చేస్తున్నారు. ఇంటి పెద్ద దిక్కు కోల్పోవడంతో అనాథలుగా మిగిలి పోతున్నారు. కన్న కలలను సాకారం చేసుకోలేక కన్నవారికి కన్నీళ్లు మిగిలిస్తున్నారు.

**ఒక్కక్షణం ఆలోచిస్తే..** ఆత్మహత్యలకు పాల్పడేవారు 40 ఏళ్ల లోపు భవిష్యత్తు ఉన్నవారే. సమస్యలు వచ్చినప్పుడు నలుగురికి చెప్పుకోలేక సతమతమవుతూ క్షణిక ఆవేశంలో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నారు. బతు కుంటే బలుసాకైనా తిని బతుకు వచ్చు అన్న పెద్దల మాటను మరిచిపోతు న్నారు. కట్టుకున్న భార్య పి ల్లల రేపటి భవిష్యత్తు ఏమిటని ఆలోచించకుండా మరణాలను ఆశ్రయిస్తున్నారు. చావుతో సమస్య పరిష్కారం అవుతుందా.. అని వెనుక ముందు ఎలాంటి ఆలోచన చేయకుండా చిన్న వయసులోనే దూరం అవుతూ దుఃఖాన్ని మిగులుస్తున్నారు. మానవ సంబంధాలు దూరమై.. సమాజంలో రోజురోజుకు మానవ సంబంధాలు దూరం అవడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలకు దారితీస్తున్నాయి. కొన్నేళ్ల క్రితం లాగా ఉమ్మడి కుటుంబాలు లేకపోవడం, కష్టాలు వస్తే ఓదార్చేవారు లేక, మన అనుకునే వాళ్ళు మనోధైర్యం కల్పించ కపోవడం తోనే చాలామంది చిన్న చిన్న విషయాలకే ఆవేశానికి లోనై తనువు చాలిస్తున్నారు. కలల గూడు కట్టుకోలే దనో, పెళ్లి చేయాలనో, నచ్చిన కారు కావాలనో, భార్య కాపురానికి రావడం లేదనో, మద్యం మత్తులోనో, అప్పులు తీర్చలేననో.. ఇలా తీవ్ర మనోవేదనకు గురవు తూ పురుగుల మందు తాగి, ఉరేసుకుని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మనో ధైర్యం కల్పించాలి ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటు%శీ%ది. సమస్యలతో సతమతమవుతున్న వారిని గుర్తించి మేము ఉన్నామని భరోసా ఇవ్వాలి. అలాగే మనోధైర్యం కల్పించాలి. చిన్న వయసులో మద్యానికి బానిసగా మారకుండా తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలి. సెల్ ఫోను కు దూరంగా ఉండేలా, చెడు వ్యసనాలను మానుకునేలా ప్రోత్సహిం చాలి. చట్టాల పై అవగాహన పెంచు కోవాలి. ఒత్తిడికి గురి కాకుండా జీవన శైలిని మార్చుకోవాలి. ముఖ్యంగా మానవ సంబంధాలు, రక్తసంబంధాలు పెంచుకోవాలని, చిన్నపిల్లలకు సెల్ ఫోన్లు ఇవ్వడం ద్వారా పిల్లలు ఆన్లైన్ గేమ్స్ ఆడి సెల్ ఫోన్లో డబ్బులు కట్ అవుతున్నాయి. పిల్లల సెల్ఫోన్లో అసభ్యకర దృశ్యాలు ఎక్కువగా ఉంటున్నాయి. తద్వారా పిల్లలు పెడదోవ పడుతున్నారు. పిల్లలు ఉదయం నుంచి సాయంత్రం ఇంటికి వచ్చేవరకు వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు నిఘా పెట్టాలని కడప జిల్లా మైలవరం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ సి. శ్యామ్ సుందర్ రెడ్డి కోరారు.



## మహా న్యూస్‌పై దాడిని ఖండిస్తున్నాం:-కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



బి కల్వకుర్తి (పల్లవెలుగు న్యూస్): ఇది అప్రజాస్వామిక, పిరికి చర్య.. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులకు చోటు లేదు..బి ఆరోపణలను ఎదుర్కొలేక బీఆర్ఎస్ ఇలాంటి చర్యలకు దిగుతోంది.. బీఆర్ఎస్ నైజానికి ఇది ఉదాహరణ.. మీడియాలో కథనాలు, ప్రసారాలు పట్ల అభ్యంతరాలు ఉంటే తెలియజేయవచ్చు.. అభ్యంతరాలపై వివరణ కోరవచ్చు ఖండన అడగవచ్చు కానీ ఇలాంటి దాడులు చేయడం సరైంది కాదు.. ప్రభుత్వం వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటుంది...

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి ఆదేశాల మేరకు ఎల్ఓసీ అందజేత...

**ప్రతి పేదవాడికి మెరుగైన వైద్యం అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం..**
**మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి గారు..**



తలకొండపల్లి మండలం: పల్లె వెలుగు న్యూస్ అంతారం గ్రామానికి చెందిన ఆరిఫ్ కుమార్తె సమ్రీన్ బేగం గుండె శస్త్ర చికిత్స కోసం నిమ్స్ హాస్పిటల్ డాక్టర్ వారు 20 లక్షల రూపాయలు అవుతుందని కొటేషన్ ఇవ్వడంతో స్థానిక నాయకులు మరియు మండల నాయకుల తో కలిసి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి గారిని కలవడంతో వారు సంబంధిత అధికారులతో మాట్లాడి ఎల్ ఓసి సంబంధించిన పేపర్లు పంపించడం ద్వారా ఈరోజు వారి సహకారంతో మంజూరైన 5,00000-00 ఎ ల్ ఓ సి ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకటరెడ్డి బాధిత కుటుంబానికి అందించడం జరిగింది ఈసందర్భంగా ఆయన మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.బి ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ లు బి నర్సింలు, ఎం.ఎ.అజీజ్ కాంగ్రెస్ పి అశోక్ బాబు, ఏ.రవీందర్ గౌడ్ ,భాగం మహేష్, ఎల్ మల్లేష్, ఎండి జాఫర్ ,చింతకాయల లక్ష్మణ్, సయ్యద్ గౌస్ ,పులిజాల విష్ణు, అంతారం శివ, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు..

# ఖద్దరు వెనుక కన్నీటి కథ!??

**రాజకీయం మోజులో జీవితాలు అతలాకుతలం**
**దర్పం కోసం ఖరీదైన కార్ల కొనుగోలు**
**ఆపై స్థాయికి మించి ఖర్చులు**
**హారతి కర్పూరంలా కరిగిపోతున్న ఆస్తుల్ను అప్పుల్లో కూరుకుపోతున్న చోటా మోటా లీడర్లు...**

..రాజకీయం మోజు ఎన్నో జీవితాలను అతలాకు తలం చేస్తోంది. పదవులు రాని వాళ్లే కాదు, పద వులు అనుభవిస్తున్న వారూ ఇబ్బందుల్లో ఉన్నారు. హోదా. దర్పం కోసం స్థాయికి మించి ఖర్చులు పెడుతున్నారు. గ్రామ/పట్టణ, మండల, నియోజక వర్గ స్థాయి నాయకులు ఆఖరుకు జిల్లా స్థాయికి ఎదిగిన వాళ్లు సైతం చేస్తున్న ఖర్చులు గుదిబం దగా మారుతున్నాయి. సర్పంచ్ / కౌన్సిలర్, ఎం పీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ, సహకార సంఘాల చైర్మ న్లు.. లాంటి పదవులతో పాటు చోటామోటా నామి నేటెడ్ పదవులు దక్కించుకున్నవారు తాము సం పాదించేది. ఏమోగానీ అడ్డగోలు ఖర్చులతో రోడ్డున.. పడుతున్నారు. రాజకీయాల్లో రాణించేది కొందరే. కానీ అందరూ ఆశలు పెట్టుకుంటారు. పదవులు మీద వ్యామోహంతో ఎన్నికల్లో తలపడి రూ.లక్షలు ఖర్చు చేస్తున్నారు. అయితే ఎన్నికల్లో ఓడిన వాళ్లే కాదు గెలిచిన వాళ్లు కూడా సంతోషంగా లేరని వాళ్ల ఆర్థిక స్థితిని చూస్తే స్పష్టమవుతోంది. రాజకీయాల్లో ఎదురుదెబ్బలు తిని నిలదొక్కుకున్నోళ్లు మాత్రమే ఆచితూచి ఖర్చు చేస్తున్నారు. కార్లకు లోన్లు ఇస్తున్నారని.. రాజకీయంలో ఓ స్థాయికి ఎదిగి, డబ్బులు సంపా దించిన వారు కార్లు మెయింటేన్ చేసేవారు. కానీ స్టార్చ్ వేసిన తెల్లటి ఖద్దరు చొక్కా.. కాళ్లకు ఖరీదైన బూట్లు.. తిరగడానికి దొడ్డు పయ్యల కారు వెంట నలుగురు అనుచరులు.. జేబులో చిల్లిగవ్వ లేకున్నా పొలిటికల్ లీడర్లు ఇవన్నీ మెయింటేన్ చేయాల్సిందే...! ఎక్కడ చిన్న తేడా వచ్చినా సొంత పార్టీతో పాటు ప్రత్యర్థి పార్టీల నాయకుల ముందు చులకన అవుతామన్న భయం. అందుకే అప్పులు చేసైనా, ఆస్తులు అమ్మైనా సరే దర్పం ప్రదర్శి స్తుంటారు. అడ్డగోలు ఖర్చులతో అప్పులు కుప్పలై, ఆస్తులు హారతి కర్పూరంలా కరిగిపోయి ఎంతో మంది నాయకులు రాజకీయాల నుంచి కనుమరుగవుతున్నారు. మరికొందరు అప్పులు తీర్చే మార్గం లేక, భవి ష్యత్తు కానరాక ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. ఇటీవలి కాలం లో జిల్లాలో చోటు చేసుకున్న సంఘ టనల నేపథ్యంలో ప్రత్యేక కథనం. ఖద్దరు చొక్కా వెనుక కన్నీటి తడి ఎంత ఉందో ఇటీవలి సంఘటనలు స్పష్టం చేస్తున్నాయి.

ఇప్పుడు చోటా మోటా లీడర్లందరూ కార్లు కొనుగో లు చేస్తున్నారు. వాయిదాల పద్ధతిలో ఫైనాన్స్, బ్యాంకులు కార్లకు లోన్లు ఇస్తున్నాయి. దీంతో సర్పంచ్ నుంచి మొదలుకుని ఎంపీపీ, జడ్పీటీసీ వంటి పదవుల్లో ఉన్నవారు, ఓడిపోయిన వాళ్లూ, పార్టీ పదవుల్లో కొనసాగుతున్న వారు, నామినేటెడ్ పదవులు పొందిన వారు దాదాపు అందరూ కార్లు మెయింటేన్ చేస్తున్నారు. కారుకు ముందూ, వెన కాల పదవి, హోదా పేరుతో రేడియం స్టిక్కర్లు అం టించుకుని, స్టీరింగు ముందు తమ పార్టీ కం డువాను పరచుకుని దర్పం ప్రదర్శిస్తుంటారు. గొప్పలకు పోయి.. రాజకీయాల్లో తిరుగుతున్నవారు నలుగురి ముందు గొప్పగా ఉండేందుకు ప్రయత్నిస్తుంటారు. రోజూ కార్లలో తిరగడానికి పెట్రోల్, డీజిల్ కోసం తక్కువలో తక్కువ రూ. వెయి వెచ్చించాల్సిందే. నలుగురిని వెంట వేసుకుని వెళ్లడంతో వారికి భోజ నం. రాత్రికి ఇంత మందు సర్దాల్సిందే. కనీసం రో జు ఖర్చు ఎంత లేకున్నా రూ.2 వేల నుంచి రూ.3 వేలు ఖర్చు చేస్తారు. సరాసరిగా నెలలో వాళ్లు రూ. 40 వేల నుంచి రూ.50 వేల దాకా ఖర్చు చేస్తున్నా రు. కొందరు అవసరముంటేనే కారు బయటకు తీ స్తుండగా మెజారిటీ లీడర్లు రోజూ కారులోనే షికా రు చేస్తుంటారు. కొందరు లీడర్లు పైరవీల మీద, మరికొందరు కాంట్రాక్టుల ద్వారా డబ్బులు సంపా దిస్తుంటారు. అవి కూడా అందరికీ కలిసిరావు. ఏదో సాధించాలనే భ్రమలో.. రాజకీయంలో ఏదో సాధిస్తామన్న భ్రమల్లో అడ్డగోలు ఖర్చులతో ఆస్తులు కరిగిపోయి అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతు న్నారు. ఓ మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజకీయ వర్గాల్లో కలకలం రేపింది. అధికార పార్టీ నాయకులంటే వాళ్లకేం తక్కువ అని అం దరూ అనుకుంటారు. కానీ చాలా మంది అప్పుల్లో కూరుకుపోయి ఉన్నట్టు తెలుస్తోంది. తమ ఖర్చులకు తగ్గట్టుగా సంపాదన లేకపో వడం మూలంగా వాళు అప్పులు చేయడం, అప్పులు తీర్చేందుకు ఆస్తులు అమ్ముకోవడం పరిపాటిగా మారింది. ఆస్తులు పోయినా ఇం కా అప్పులు చేసి కొందరు రోడ్డున పడుతున్నారు. రాజకీయాల్లో రాణించినా అం దరూ ఆర్థికంగా ఎదుగుతారని అనుకోవడం భ్రమే అవుతోందని ఓ స్థానిక ప్రజాప్రతినిధి 'సాక్షి' తో పేర్కొన్నారు. చాలా మంది అప్పు ల్లో ఉన్నారని సదరు నేత వాపోయాడు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన అన్ని వర్గాలకు



వెల్దండ జూన్ 29 (పల్లె వెలుగు): అన్ని రకాల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తోడుపాటునందిస్తుంది 1రాష్ట్రంలో రైతు సోదరులకు రైతు భరోసాతో వ్యవసాయాని ఉద్రూతలూగిస్తుంది. 2 తెలంగాణ రాష్ట్రంలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంతో నిరుపేదల ముఖాలలో సంతోషాన్ని చూస్తుంది 3 పేదలకు సన్నబియ్యంతో కడుపు నింపే కార్యక్రమాన్ని తీసుకొచ్చింది 4 విద్యార్థులకు గురుకుల పాఠశాలల్లో హాస్టళ్ల్ 40% మెస్ చార్జీలు పెంచి వారికి అన్ని రకాల భోజన సౌకర్యాలను కల్పించి విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే చదువుకుంటారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చింది

## వైఆర్‌మినియర్ డిగ్రీ కళాశాల, కల్వకుర్తి (కల్వకుర్తి ప్రాంత విద్యార్థులను జ్ఞానవంతుల్ని చేసిన కళాశాల)

కల్వకుర్తి జూన్ 29(పల్లె వెలుగు): నూతన మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో.

25 ఏండ్లుగా విద్యారంగంలో సుదీర్ఘ అనుభవంతో ఎంతో మందిని లెక్చరర్స్ ,టీచర్స్ అడ్వకేట్స్ జర్నలిస్టులు,పోలీస్,ఆర్మీ ఆఫీసర్స్ ప్రజాప్రతినిధులు,ఉత్తమ పౌరులు గా ఉన్నత స్థానంలో తీర్చిదిద్దిన మన సదానందం గౌడు సార్, ప్రిన్సిపాల్ గా 15 ఏండ్లుగా విద్యారంగంలో అనుభవం ఉన్న రాజేందర్ సార్, కరస్పాండెంట్ గా అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో అధునాతనమైన ఆధునిక విద్యను కల్వకుర్తి ప్రజలకు అందించే లక్ష్యంగా నూతన మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో కాలేజ్ మీ ముందుకు వచ్చింది. ఇంటర్ చదివే విద్యార్థులకు ఇంగ్లీష్ /తెలుగు మీడియంలో వివిధ కోర్సుల్లో పాస్ పర్సంటేజ్ ప్రత్యేక శిక్షణ ఇవ్వబడును.

**డిగ్రీ చదివే విద్యార్థులకు...** వివిధ పోటీ పరీక్షల్లో కూడా పరిపూర్ణమైన నైపుణ్యాన్ని అందించడం కోసం అకాడమీ సౌజన్యంతో ప్రత్యేకమైన శిక్షణ తరగతులు ఇవ్వబడును పేదరికంతో ఇబ్బందులు పడుతున్న కల్వకుర్తి పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు లక్షలు చెల్లించి ఇబ్బందులు పడుతు హైదరాబాద్ వెళుతున్న విద్యార్థులకు తక్కువ ఫీజులతో అదే స్థాయిలో సమగ్ర విద్య అందించే ఒక చక్కటి అవకాశం. డిగ్రీ కళాశాల లో ఒక పరిపూర్ణ విద్యార్థులుగా చేసుకోగలరని విజ్ఞప్తి చేస్తున్నాము.

**అడ్మిషన్లు ప్రారంభమైనవి.** విద్యార్థులు అడ్మిషన్ల కోసం కళాశాల వద్దకు సంప్రదించగలరు. జూనియర్ %ఉ% డిగ్రీ కాలేజ్ 9912405221, 8341957831 కల్వకుర్తి,నాగర్ కర్నూల్ జిల్లా

## వినతి పత్రం అందజేత



పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ): ఆదివారం కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే శాసన సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి ని కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఆమనగల్లు మున్సిపాలిటీ లో ఎండోమెంట్ దేవాదాయ, ధర్మదాయ శాఖ లో ఉన్న దేవాలయాలు శ్రీ హనుమాన్ దేవాలయం, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయం లకు పాలక వర్గం ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ తాళ్ల రవీందర్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, కేఎస్ఆర్ వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్ బాబా, వెంకట్ రెడ్డి, యోగి తదితరులు పాల్గొన్నారు.

## పూరీ రథయాత్రలో అపశ్రుతి.. తొక్కిసలాటలో ముగ్గురి మృతి

ఒడిశాలోని పూరీలో జరుగుతున్న జగన్నాథ రథయాత్రలో తీవ్ర అపశ్రుతి చోటుచేసుకుంది. గుండిచా ఆలయం వద్ద జరిగిన తొక్కిసలాటలో ముగ్గురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరో 10 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో యాత్రలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మరోవైపు రథయాత్ర ఆలస్యం కావడంపై అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ దుమారం చెలరేగింది. జగన్నాథ ఆలయం నుంచి ప్రారంభమైన రథయాత్రలో భాగంగా జగన్నాథుడు, బలభద్రుడు, సుభద్ర దేవి విగ్రహాలతో కూడిన మూడు పవిత్ర రథాలు సుమారు మూడు కిలోమీటర్ల దూరంలోని గుండిచా ఆలయానికి చేరుకున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 4:30 గంటల సమయంలో రథాలు గుండిచా ఆలయం వద్దకు రాగానే, స్వామివార్ల దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో గుమిగూడారు. రథాలు సమీపించే కొద్దీ ఒక్కసారిగా జనసందోహం పెరిగిపోయింది. ఈ క్రమంలో కొందరు భక్తులు కిందపడిపోవడంతో తొక్కిసలాట జరిగింది. ఈ దుర్ఘటనలో ఇద్దరు మహిళలతో సహా ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను ప్రభాతి దాస్, బసంతి సాహు, ప్రేమకాంత్ మహంతిగా గుర్తించారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హెలెన్ కెల్లర్ వారోత్సవాలు

**లయన్ క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి**

పల్లె వెలుగు న్యూస్ ( ఆమనగల్లు ): లయన్స్ క్లబ్ జిల్లా 320డి గవర్నర్ లయన్ డాక్టర్ జి. మహేంద్ర కుమార్ రెడ్డి పిలుపు మేరకు జూలై 1 నుండి జూలై 8వ తేదీ వరకు జరుపు హెలెన్ కెల్లర్ వారోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు క్లబ్ అధ్యక్షుడు గోవర్ధన్ రెడ్డి, క్లబ్ పి ఆర్ ఓ ఎం ఏ పాషా తెలిపారు. లయన్స్ ఆమనగల్ సేవా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సేవలందించే లక్ష్యంతో లయన్స్ క్లబ్ పనిచేస్తుందని అన్నారు. క్లబ్ ఆధ్వర్యంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం ఉంటుందని అన్నారు.మొదటగా కంటి పరీక్ష, ఐఓఎల్ ఆపరేషన్లు, మధుమోహనిర్ధారణ శిబిరాలు, విద్యార్థుల స్టేషనరీ పంపిణీ, రక్తదాన శిబిరాలు, ఉచిత వైద్య శిబిరాలు దక్షిణకు సన్మానాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. హెలెన్ కెల్లర్ అంధులకు, బధిరులకు, మూగవారికి వారధిగా, వికలాంగుల ఉద్యమాల సారథిగా ప్రపంచ స్థాయిలో పేరొంది ఎందరెందరికో స్ఫూర్తి నిచ్చారని తెలిపారు. ఊహ బాగా అందీ అందక పూర్వమే పెద్ద జబ్బు చేసి, చూపు, వినికిడి, మాట పోగొట్టుకొని పూర్తి వికలాంగురాలైై ఆమె ఈ ప్రపంచాన్ని చూసింది లేదు. ఏ శబ్దాన్ని విన్నదీ లేదు. అయినా అన్నీ అవయవాలు సలక్షణంగా ఉన్న వారందరి కంటే మహోన్నత స్థాయిలో జీవించారని గుర్తు చేశారు. పట్టుదలతో సాధించలేనిదీ ఏదీ లేదని తన జీవితం ద్వారా నిరూపించి ప్రపంచ పౌరులందరికీ ఆదర్శంగామైన సార్ధక సేవా అందించారన్నారు. ఈ సమావేశంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి గంప శ్రీనివాస్, కోశాధికారి శ్రీనివాస్ రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాషా తదితరులు పాల్గొన్నారు.



## నరేంద్ర మోడీ గారి మన్ కీ బాత్ కార్యక్రమం

నాగర్ కర్నూల్ జిల్లా (పల్లె వెలుగు): . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మనకీ బాత్ కార్యక్రమం ద్వారా ప్రజలతో మాట్లాడారు. ఈ కార్యక్రమం అచ్చంపేట మండలం 161 బాత్ బనాల్ గ్రామంలో బీజేపీ మండల నాయకులు వీక్షించడం జరిగింది. కార్యక్రమం అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పత్య నాయక్ గారు, మండల అధ్యక్షురాలు కాట్రావత్ జ్యోతి గారు, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ అఖిల్ రెడ్డి, అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ అనిల్, గ్రామ బిజెపి నాయకులు, మోహన్ రెడ్డి,జైపాల్ నాయక్,తరుణ్ నాయక్, కిషన్ నాయక్, బాల గౌడ్, బాల స్వామి,తిరుపతయ్య , గోపాల్ , బాలా కిష్టమ్మ తదితరులు పాల్గొన్నారు



# ఉత్తమ ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయి పురస్కారాలు

**- మూడు విభాగాల్లో ప్రపంచ ఫొటోగ్రఫీ డే పోటీలు**

**- ఎంట్రీలు పంపేందుకు చివరితేదీ జులై 31**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 29 పల్లె వెలుగు ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం (ఆగస్టు 19) సందర్భంగా విశేష ప్రతిభకనబరిచిన ఫొటోగ్రాఫర్లకు జిల్లాస్థాయిలో పురస్కారాలు ప్రదానం చేయడం జరుగుతుందని ఎన్ టి ఆర్ జిల్లా పరిధిలోని ఫొటో జర్నలిస్టులు, ఫొటోగ్రాఫర్లు పోటీలలో పాల్గొనవచ్చునన్నారు. ఫొటోగ్రాఫర్లు జులై 31వ తేదీలోగా తమ ఎంట్రీలు పంపాల్సి ఉంటుందని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నామని.. మొదటి విభాగంలో జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు, స్వచ్ఛాంధ్ర/స్వచ్ఛ ఎన్టీఆర్, యోగాంధ్ర అంశాలకు సంబంధించి ఫొటో ఎంట్రీలు పంపొచ్చన్నారు. రెండో విభాగంలో తల్లికి వందనం/విద్య, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం - 2 ఉన్నాయని, మూడో విభాగంలో అత్యుత్తమ న్యూస్ ఫొటో పోటీ ఉంటుందన్నారు. ప్రతి విభాగంలో ప్రథమ (రూ. 10 వేలు), ద్వితీయ (రూ. 7,000), తృతీయ (రూ. 4 వేలు) బహుమతులతో పాటు రూ. 2 వేలు చొప్పున ఆరుగురికి ప్రోత్సాహక బహుమతులు అందించనున్నట్లు వివరించారు. ఒక ఫొటోగ్రాఫర్ ఒక సెక్షన్ నుంచి మూడు ఫొటోలు, అదేవిధంగా మొత్తం మూడు సెక్షన్ల నుంచి తొమ్మిది ఫొటోలు పంపవచ్చు. 2024, జూన్ 12 నుంచి 2025, జులై 31 మధ్య తీసిన ఫొటోలై ఉండాలి. ఫొటో సైజు 12%శ%10 ఉండాలని, ఫొటోలు ఎన్టీఆర్ జిల్లాలో మాత్రమే తీసి, పబ్లిసిటీకి మాత్రమే ఉపయోగించేవిగా ఉండాలి. వాటర్ మార్క్, మార్ఫింగ్ వంటి వాటిని అనుమతించడం జరగదు. ఉత్తమ ఫొటోల ఎంపిక విషయంలో న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయమని, ఒరిజినల్ ఫొటో ఎంట్రీలను డీపీఆర్వో కార్యాలయం, స్టేట్ గెస్ట్ హౌస్, విజయవాడ-520002 చిరునామాకు నేరుగా లేదా పోస్టల్ ద్వారా సమర్పించవచ్చునని ఇతర వివరాలకు 9121215373 నందు సంప్రదించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.



## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీర్స్) మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ



ఏలూరుచీఫ్ బ్యూరో, జూన్ 29:పల్లె వెలుగు ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్ ) సేవలను సోమవారం 30.6.2025 మండల, డివిజనల్ మరియు మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో జూన్ 30వ తేదీ సోమవారం ఉదయం 10.00 గంటల నుంచి యధావిధిగా పిజి ఆర్ ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు. అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100 (డబుల్ వన్ డబుల్ జీరో) టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవుతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు

## రేపు సోమవారం జూన్ 30న పిజిఅర్ఎస్ జిల్లా, డివిజన్, మండల స్థాయిలో నిర్వహణ..

### జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి



బీమవరం చీఫ్ బ్యూరో జూన్ 29 పల్లె వెలుగు సోమవారం జూన్ 30వ తేదీన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా కలెక్టర్ కార్యాలయం, డివిజన్, మునిసిపల్, మండల స్థాయిలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు, డివిజనల్ కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో సమర్పించు కోవచ్చున న్నారు. అదే విధంగా అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి %వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును. అలాగే వారి యొక్క అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితికి సంబంధించి ఇన్ఫర్మేషన్ ఏమన్నా తెలుసుకోవాలి అన్నప్పుడు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చని కూడా తెలియజేసారు.

## మంత్రాలయంలో కొద్దిపాటి వర్షం.

మంత్రాలయం జూన్29పల్లె వెలుగు (ప్రతినిధి) మంత్రాలయంలో చల్లబడిన వేసవి తాపం. చెలల్లో మొలకెత్తిన విత్తులకు వర్షపునీరు ప్రాణం పోసింది. అంతే కాకుండా వేసవి తాపం కూడా తగ్గిపోనుంది.



## విజయవాడలో ఎలక్ట్రిక్ బస్సులు: ఈ రూట్లలో సేవలు.



విజయవాడ చీఫ్ బ్యూరో జూన్ 29 పల్లె వెలుగు విజయవాడలో సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్ పేర్లతో ఎలక్ట్రిక్ బస్సులు నడవనున్నాయి. ఈ బస్సులు కింది రూట్లలో తిరుగుతాయి: - కాళేశ్వరరావు మార్కెట్ - ఆటోనగర్ - రైల్వేస్టేషన్ - ఆటోనగర్ హెచ్‌బీ కాలనీ - ఆటోనగర్ - హెచ్‌బీ కాలనీ - పెనమలూరు - సిటీ బస్ పోర్టు - మైలవరం - సిటీ బస్ పోర్టు - విస్సన్నపేట - కాళేశ్వరరావు మార్కెట్ - పామర్రు - ఎన్ఎస్‌బీ నగర్ - ఆటోనగర్ - పీఎన్‌బీఎస్ - విస్సన్నపేట - జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ - ఆటోనగర్ - కబేళా - గవర్నమెంట్ ప్రెస్ - జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీ - తాడిగడప ఈ ఎలక్ట్రిక్ బస్సులు పర్యావరణ హితంగా, సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తాయి.

## డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించిన తేజస్వినికి ఆర్యవైశ్యులు సన్మానం.



సిరివెళ్ల( పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో గల వైయస్సార్ నాయకులు సుబ్బ సత్యనారాయణ, అనురాధమ్మ దంపతుల కూతురు తేజస్వినికి డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా కోటపాడు గ్రామంలో గల ఆర్యవైశ్యులు అందరూ కలిసి గోల్డ్ మోడల్ సాధించిన తేజస్విని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి డాక్టరేట్లో గోల్డ్ మెడల్ సాధించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అదేవిధంగా అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య వృత్తిని విస్తరించి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించేందుకు కృషి చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఆర్యవైశ్యులందరూ పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే కార్డన్ సెర్చ్ : సీఐ, ఎస్సై.



శిరివెళ్ళ:( పల్లె వెలుగు సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామంలో నేరాల నియంత్రణకే పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు సీఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పిరయ్య యాదవ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో ఆదివారం రౌడీ షీటర్లు అనుమానాస్పద వ్యక్తులు, రికార్డు లేకుండా వాహనాలు నడిపే వ్యక్తుల ఇళ్లల్లో జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు కాటన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రౌడీ షీటర్ల నివాసాలు ప్రధాన కూడళ్ళు మరియు అనుమానస్పద నివాస వ్యక్తులతో సిఐ దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్,రుద్రవరం ఎస్సై , పోలీస్ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మాట్లాడుతూ యువత గంజాయి, మద్యం, గుట్కా వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. మద్యం తాగి వాహనాలు అతి వేగంగా, అజాగ్రత్తగా నడపవద్దని కోరారు. వీటితో కలిగే ప్రమాదాల కారణంగా ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికితే జరిమానాతో పాటు జైలు శిక్ష కూడా ఉంటుందన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. గ్రామాల్లోకి అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. చిన్న, చిన్న సమస్యలు ఎదురైనప్పుడు వాటిని గ్రామస్థాయిలోనే పరిష్కరించుకోవాలని కక్షలు కార్పన్యాలు పెంచుకొని కోర్టులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి జీవిత కాలమాన ప్రమాణాన్ని వృధా చేసుకోవద్దని తెలియజేశారు. రికార్డులు సక్రమంగా లేని మోటార్ సైకిల్ లను రెండఆటోలను తనిఖీ చేయడం జరిగిందని ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ తెలియజేశారు. ఈ కాటన్ సర్చ్ ఆపరేషన్ లో సి.ఐ. దస్తగిరి బాబు, ఎస్సై చిన్న పీరయ్య యాదవ్ లతోపాటు రుద్రవరం ఎస్సై పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గీతలో శ్రీకృష్ణుడు ఉపదేశం

### నీకు సమస్య వచ్చినప్పుడు ఈ 3 వ్యక్తులను గమనించు



ప్రతీ మనిషి జీవితంలో కష్టాలు, సమస్యలు రావడం సర్వసాధారణం. కష్టం వచ్చిన సమయంలో మనిషి ఎలా ఉంటాడన్న దానిబట్టే అతని జీవన గమనం ఆధారపడి ఉంటుంది. అందుకే సమస్యలు ఎదురైన సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని చెబుతుంటారు. గీతలో కూడా ఇందుకు సంబంధించి శ్రీకృష్ణభగవానుడు వివరించారు. జీవితంలో సమస్యలు వచ్చిన సమయంలో కచ్చితంగా మూడు విషయాలు గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. 1)సమస్యల్లోపడేసిన వారిని: మిమ్మల్ని ఎవరైతే సమస్యలకు గురి చేస్తారో వారిని ఎప్పటికీ మర్చిపోకండి. మనకు మంచి చేసిన వారిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంత ఉందో మనకు ద్రోహం చేసిన వారిని, మనల్ని మోసం చేసిన వారిని, సమస్యల్లో పడేసిన వారిని కూడా అంతే గుర్తుంచుకోవాలి. భవిష్యత్తుల్లో ఎల్లప్పుడూ వారితో జాగ్రత్తగా ఉండండి. వారిని వీలైనంత వరకు దూరంగా ఉంచేందుకు ప్రయత్నం చేయండి. 2)సమస్య వచ్చిన సమయంలో మిమ్మల్ని వదిలేసిన వారిని: సమస్య వచ్చిన సమయంలో ఎవరైతే మిమ్మల్ని వదిలేస్తారో వారిని కూడా కచ్చితంగా గుర్తుపెట్టుకోండి. వారు మీవారు కాదని, పరాయి వారని అర్థం. అంతా బాగున్నప్పుడు మీ వెన్నంటే నిలిచే వారు కాదు మీరు కష్టాల్లో ఉన్నప్పుడు మీతో ఉన్న వారే మీవారు అనే సత్యాన్ని గుర్తించండి. 3)తోడుగా ఉన్నవారిని: మీకు సమస్యలు వచ్చిన సమయంలో మీ వెన్నంటే ఎవరు ఉంటారో వారిని ఎప్పటికీ మర్చిపోకూడదు. వీరే మీకు నిజమైన ఆప్తులు అని అర్థం చేసుకోవాలి. సమస్య వచ్చిన సమయంలో ఎవరైతే మీ వెన్నంటే నిలిచి మీకు ధైర్యాన్ని ఇస్తారో, ఎవరైతే మీకు భరోసా కల్పిస్తారో వారే మీకు అసలైన మిత్రులు, సన్నిహితులు అలాంటి వారిని జీవితంలో ఎప్పటికీ మర్చిపోకండి.

పెరుమాళ్ళ వెంకట సురేంద్ర (రుద్రవరం ప్రతినిధి)

## ఈ నెల 30వ తేదీ సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

### జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో జూన్ 29 పల్లె వెలుగు ఈ నెల 30వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పీజీఆర్ఎస్ ద్వారా అర్జీల స్వీకరణ చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.లి అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను %వీవవఎశీయిఎ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చని .. నమోదైన అర్జీల స్థితి, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా కాల్ చేయవచ్చన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి



తిరుపతి చీఫ్ బ్యూరో జూన్ 29 పల్లె వెలుగు ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో జూన్ 30వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. పోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ ఎన్.మౌర్య తెలియజేశారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

## కొవ్వూరు నియోజకవర్గం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన..

జులై 1 వ తేదీన కొవ్వూరు నియోజకవర్గంలో నారా చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా తాళ్లపూడి మండలం మలకపల్లి గ్రామంలో పింఛన్ పంపిణీ,కాపవరంలోని ఏఎంసి గోడౌన్ ప్రాంగణంలో సభకు, గోవర్ధనగిరి మెట్ట దగ్గర హెలిపాడ్ పనులు పర్యవేక్షణలో కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, పెందుర్తి వెంకటేష్,జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి,జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, జెసి చిన రాముడు,ఆర్డీవో రాణి సుస్మిత ఇతర అధికారులు



# సాంస్కృతిక కార్యక్రమాలు







**శ్రీశైల దేవస్థానం, శ్రీశైలం 29 పల్లె వెలుగు** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు (26.06.2025) శ్రీ విశ్వ ఆంజనేయ భజన మండలి, హైదరాబాద్ వారిచే భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధి లోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ భజన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్థన, లింగాష్టకం, శ్రీశైలం శివమయం, మహేశ్వర పాపవినాశ, శివశివ శంకరా, శంభో హరహర, కైలాసవాసుని, భ్రమరాంబమాతకు జయ మంగళం మొదలైన పలు భక్తిగీతాలను, భజన కీర్తనలను లక్ష్మణ్, అమర్నాథ్, అశోక్, గోవిందు, ఆంజనేయులు, నరసింహాచారి, నవీన్కుమార్, సత్యనారాయణ తదితరులు ఆలపించనున్నారు. ఈ కార్యక్రమానికి తబలా సహకారాన్ని యాదగిరి అందించనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీ స్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు

# ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

**రాబోయే స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్ కి మద్దతుగా నిలవండి**
**అనేక ప్రజా సంక్షేమ పథకాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కంటికి రెప్పలా కాపాడుకుందాం**
**ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందడుగు వేస్తాము**
**ములుగు నియోజకవర్గం అభివృద్ధికి ఎల్లప్పుడూ తోడ్పడతాము**
**ములుగు జిల్లా సెల్ అధ్యక్షులు- వంగ.రవి యాదవ్**



**ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) జూన్ 29:** ములుగు జిల్లా కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశం లో ములుగు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు ,,వంగ.రవి యాదవ్ మాట్లాడుతూ//కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి ఉచిత బస్సు,500 గ్యాస్ సిలిండర్,రైతు రుణమాఫీ,రైతు భరోసా,పేద ప్రజలకు అందుబాటులో భూ భారతి చట్టం,200 యూనిట్ల కరెంటు ఫ్రీ లాంటి అనేక పథకాలను అమలుచేసింది.

కావున ఈ మన ప్రజా ప్రభుత్వంలో రాబోయే స్థానిక ఎన్నికలు(వార్డు మెంబర్ నుంచి జిల్లా చైర్ పర్సన్ వరకు)స్థానిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి,అండగా నిలబడి గెలిపించాలని జిల్లా %దీజ% సెల్ అధ్యక్షులు వంగ.రవి యాదవ్ ప్రజలకు పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి యా సం రవికుమార్ కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కుబుద్దీన్ ములుగు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ షకీల్ ములుగు మండల బీసీ సెల్ అధ్యక్షులు పొచిడాల ఓం ప్రకాష్ ఎస్టీ సెల్ జిల్లా నాయకులు మాజీ ఎంపిటిసి లావుడియా రమేష్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు జాఫర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు బీసీ సెల్ జిల్లా నాయకులు ఓజ్జల కుమార్ పట్టణ అధికార ప్రతినిధి గుంటోజు నిరంజన్ చారి మైనార్టీ సెల్ పట్టణ నాయకులు సలీం జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కొత్తకొండ రమేష్ పట్టణ ప్రధాన కార్యదర్శి కోకిల రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## జూలై 1వ తేదీ నుంచి మూడు నెలల పాటు అర్హులందరికీ

# పూర్తి నమోదు కార్యక్రమ ప్రచారం

**చిన్న ప్రీమియం పెద్ద రక్షణ.**
**అందరికీ వర్తిస్తుంది.**
**ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాల ద్వారా ఆర్థిక ఉత్పత్తుల గురించి అవగాహన.**
**ఈరోజే నమోదు చేసుకోండి**

**ఏలూరు, చీఫ్ బ్యూరో జూన్ 29: పల్లె వెలుగు)** జన సురక్ష పథకాల ద్వారా సామాన్య ప్రజలకు భద్రత కల్పించడం జరుగుతుందని లీడ్ బ్యాంక్ మేనేజర్ డి.నీలాద్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి సహకారంతో ఏలూరు జిల్లా వ్యాప్తంగా మూడు నెలల పాటు అర్హులందరికీ పూర్తి నమోదు కార్యక్రమ ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అటల్ పెన్షన్ యోజన ద్వారా 60 ఏళ్ల తర్వాత నెలకు 1000 నుంచి 5000 రూపాయల వరకు కనీస పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడు మరణించినప్పుడు జీవిత భాగస్వామికి అదే పెన్షన్ లభిస్తుందన్నారు. చందాదారుడి మరియు అతని జీవిత భాగస్వామి మరణించిన తరువాత, నామినీ 60 సంవత్సరాల వయస్సు వరకు సేకరించిన పెన్షన్ సంపదను అందుకుంటారన్నారు. 18 నుండి 40 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులని ఆయన పేర్కొన్నారు.

పిఎం సురక్ష బీమా యోజన ఈ పథకంలో చేరినట్లయితే మరణం లేదా శాశ్వత పూర్తి వైకల్యం సంభవించినప్పుడు 2 లక్షల రూపాయల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. సంవత్సరానికి రూ. 20 ప్రీమియం మాత్రమేనని, 18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులన్నారు. పిఎం జీవన్ జ్యోతి బీమా యోజనలికింద 2 లక్షల రూపాయల జీవిత బీమా కవర్ మాత్రమేనని, వార్షిక ప్రీమియం సంవత్సరానికి కేవలం 436 రూపాయలు మాత్రమేనని తెలిపారు. 18 నుండి 50 సంవత్సరాల వయస్సు గల భారత పౌరులు అర్హులన్నారు. పీఎంజేడీ యొక్క 5 ప్రయోజనాలు ఆయన వివరించారు. ఇది సాధారణ పొదుపు బ్యాంకు డిపాజిట్ ఖాతా అని, రెండు లక్షల రూపాయల అంతర్నిర్మిత ప్రమాద బీమా కవర్తో ఉచిత రూపే డెబిట్ కార్డు, 10,000 రూపాయల వరకు ఓవర్డ్రాఫ్ట్ సౌకర్యాన్ని పొందవచ్చునన్నారు. అర్హత ఉన్న షరతులకు లోబడి ఉంటుందన్నారు. బ్యాంకు మిత్ర ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ సేవలను సులభంగా పొందే అవకాశం ఉందన్నారు.

# మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోండి

**నేడు సభాభవన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) నిర్వహణ**
**ప్రతి సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు డయల్ యువర్ కలెక్టర్**
**ఫోన్ చేయవలసిన ల్యాండ్ లైన్ నెం.08562-244437**
**డీఆర్వో విశ్వేశ్వర నాయుడు**

**వైయస్సార్ కడప జిల్లా, చీఫ్ బ్యూరో జూన్ 29: పల్లె వెలుగు)**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ఇప్పటికే ప్రారంభించిన మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవలను వినియోగించుకోవాలని డీఆర్వో విశ్వేశ్వర నాయుడు ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్కు కాల్ చేయవచ్చునన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని డిఆర్వో కోరారు. సభాభవన్ లో పిజిఆర్ఎస్ నిర్వహణ : ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ( పి జి ఆర్ ఎస్ ) ను ఈ సోమవారం సభాభవన్ లో నిర్వహిస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వర నాయుడు తెలిపారు. అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి (మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్) వెబ్సైట్ నందు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చును "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీ ఆర్ఎస్ )" అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామన్నారులి. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీపంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించు కోవచ్చునన్నారు.

**డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమం:**

డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుండి 10 గంటల వరకు జరుగుతుందన్నారు.ప్రజలు 08562-244437 ల్యాండ్ లైన్ నెంబరుకు ఫోన్ చేసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునన్నారు ప్రజలు ఈ విషయాన్ని గుర్తించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఆర్వో ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు..

# ఉత్తరాఖండ్ లో భారీ వర్షాలు.. చార్ ధామ్ యాత్రకు బ్రేక్

దేవభూమి ఉత్తరాఖండ్ను భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా జనజీవనం స్తంభించింది. ఈ నేపథ్యంలో భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని చార్ధామ్ యాత్రను 24 గంటల పాటు తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. ముందుజాగ్రత్త చర్యగా చార్ధామ్ యాత్రను నిలిపివేస్తున్నట్లు గర్వాల్ డివిజన్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే మీడియాకు తెలిపారు. హరిద్వార్, రుషికేశ్, శ్రీనగర్, రుద్రప్రయాగ్, సోన్ప్రయాగ్, వికాస్నగర్ వంటి కీలక ప్రాంతాల్లో యాత్రికులను సురక్షిత ప్రాంతాల్లో ఆపివేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. పరిస్థితులు చక్కబడే వరకు యాత్రికులు ఎక్కడివారు అక్కడే ఉండాలని ఆయన సూచించారు.

**రహదారుల మూసివేత** వర్షాల కారణంగా పలు ప్రధాన రహదారులు మూతపడ్డాయి. చమోలీ జిల్లాలోని నందప్రయాగ్ భానర్పానీ వద్ద కొండచరియలు విరిగిపడటంతో బద్రీనాథ్ జాతీయ రహదారిని మూసివేసినట్లు జిల్లా పోలీసులు ప్రకటించారు. యాత్రికులు, స్థానికుల భద్రతకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర విపత్తు నిర్వహణ కార్యదర్శి వినోద్ కుమార్ సుమన్ భరోసా ఇచ్చారు. ఈ పరిణామాలపై స్పందించిన ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు.

# గాజాలో హమాస్కు భారీ ఎదురుదెబ్బ.. వైమానిక దాడిలో హమాస్ వ్యవస్థాపక సభ్యుడి హతం!

గాజాలో హమాస్కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థకు చెందిన అత్యంత సీనియర్ కమాండర్లలో ఒకరిని ఇజ్రాయెల్ సైన్యం మట్టుబెట్టింది. గాజా నగరంలో జరిపిన వైమానిక దాడిలో హమాస్ వ్యవస్థాపక సభ్యుడైన హకామ్ మహమ్మద్ ఇస్సా అల్-ఇస్సా మరణించినట్లు ఇజ్రాయెల్ సైనిక దళాలు (ఐడీఎఫ్) ఆదివారం అధికారికంగా ధ్రువీకరించాయి. మరోవైపు లెబనాన్లో హిజ్బుల్లా మిలిటెంట్ను కూడా హతమార్చినట్లు ప్రకటించాయి. ఈ పరిణామాల మధ్య గాజాలో మానవతా సంక్షోభం మరింత తీవ్రమవుతోంది.

**అక్టోబర్ 7 దాడుల సూత్రధారి** ఇజ్రాయెల్ భద్రతా ఏజెన్సీతో కలిసి శుక్రవారం గాజా నగరంలోని సబ్రా ప్రాంతంలో ఈ ఆపరేషన్ నిర్వహించినట్లు ఇజ్రాయెల్ సైన్యం వెల్లడించింది. హమాస్ సంస్థతో పాటు దాని సైనిక విభాగాన్ని స్థాపించిన వ్యవస్థాపక సభ్యులలో ఇస్సా ఒకరని, ప్రస్తుతం గాజాలో మిగిలి ఉన్న కొద్దిమంది అగ్ర కమాండర్లలో ఈయనే కీలక వ్యక్తి అని పేర్కొంది. సంస్థ పోరాట మద్దతు విభాగానికి ఇస్సా అధిపతిగా పనిచేస్తున్నాడని తెలిపింది. గతేడాది అక్టోబర్ 7న ఇజ్రాయెల్పై జరిగిన దాడుల రూపకల్పనలో ఇస్సా చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని ఐడీఎఫ్ ఆరోపించింది. ఆ దాడుల్లో 1,200 మందికి పైగా ఇజ్రాయెలీలు మరణించగా, 250 మందిని బందీలుగా పట్టుకెళ్లిన విషయం తెలిసిందే. ఇటీవలి కాలంలో కూడా ఇజ్రాయెల్ పౌరులు, సైనికులపై దాడులకు ఇస్సా ప్రణాళికలు రచిస్తున్నాడని, యుద్ధంలో దెబ్బతిన్న హమాస్ కార్యాచరణ సామర్థ్యాన్ని పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తున్నాడని ఇజ్రాయెల్ వర్గాలు తెలిపాయి.

**లెబనాన్లోనూ దాడి.. హిజ్బుల్లా మిలిటెంట్ హతం** అదే సమయంలో దక్షిణ లెబనాన్లో హిజ్బుల్లాకు చెందిన రద్వాన్ ఫోర్స్ బెటాలియన్కు చెందిన అబ్బాస్ అల్-హసన్ వాహబీ అనే మరో మిలిటెంట్ను హతమార్చినట్లు ఐడీఎఫ్ ప్రకటించింది. వాహబీ నిఘా కార్యకలాపాలను పర్యవేక్షించడంతో పాటు, ఆయుధాల బదిలీలలో పాలుపంచుకుంటున్నాడని ఇజ్రాయెల్ ఆరోపించింది.

**తీవ్రమవుతున్న మానవతా సంక్షోభం** మరోవైపు గాజాలో సాధారణ పౌరుల పరిస్థితి దయనీయంగా మారింది. శనివారం ఒక్కరోజే గాజా వ్యాప్తంగా 37 మంది మరణించారని, వారిలో కనీసం తొమ్మిది మంది చిన్నారులు ఉన్నారని గాజా పౌర రక్షణ విభాగం వెల్లడించింది. నిరాశ్రయులు తలదాచుకుంటున్న ఒక పాఠశాలపై, జబాలియాలోని ఒక ఇంటిపై వైమానిక దాడులు జరిగాయని, ఈ ఘటనల్లో ముగ్గురు పిల్లలు మరణించారని తెలిపింది. నెట్జారిమ్ కారిడార్లో ఆహార సాయం కోసం ఎదురుచూస్తున్న ఇద్దరు పౌరులు కూడా దాడుల్లో చనిపోయారని పౌర రక్షణ విభాగం ప్రతినిధి మహమూద్ బస్సల్ వివరించారు. పాలస్తీనియన్లకు ఆహార పంపిణీని సురక్షితంగా జరిపేందుకు యూరప్తో కలిసి తాము సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ఫ్రాన్స్ విదేశాంగ మంత్రి జీన్-నోయెల్ బారోట్ తెలిపారు. అయితే, ఈ భద్రతను ఎలా అమలు చేస్తారనే దానిపై ఆయన స్పష్టత ఇవ్వలేదు. ఇదిలా ఉండగా, అమెరికా, ఈజిప్టుతో కలిసి ఖతార్ కాల్పుల విరమణ కోసం మళ్లీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ అవకాశాన్ని వృథా చేసుకోవద్దని ఖతా ర్ విదేశాంగ శాఖ ప్రతినిధి మజేద్ అల్-అన్సారీ సూచించారు.

# మీడియాలో చూశాకే తెలిసింది.. అత్యాచార ఘటనపై లా కాలేజీ వీసీ వ్యాఖ్య

**క్యాంపస్ లో రేప్ జరిగితే మీడియాలో ప్రసారమయ్యేదాకా వీసీకి తెలియలేదట**
**పోలీసులు వచ్చినా తమకు చెప్పలేదన్న వైస్ ప్రిన్సిపల్**
**తాత్కాలిక లెక్చరరే ప్రధాన నిందితుడు.. లా కాలేజీ ఘటనలో సంచలన నిజాలు**

కాలేజ్ క్యాంపస్ లో జరిగిన అత్యాచారం గురించి మీడియా ప్రసారం చేశాకే తమకు తెలిసిందని లా కాలేజీ వైస్ ప్రిన్సిపల్ నయనా చటర్జీ చెప్పారు. దీంతో వైస్ ప్రిన్సిపాల్ వ్యాఖ్యలపై తీవ్ర దుమారం రేగుతోంది. అత్యాచార ఘటనపై బాధితురాలు గానీ, ఇతర విద్యార్థులు గానీ, సిబ్బంది గానీ తమను సంప్రదించలేదని ఆమె స్పష్టం చేశారు. జూన్ 25న ఈ ఘటన జరగ్గా, ఆ మరుసటి రోజు పోలీసులు కాలేజీ ప్రాంగణంలోకి వచ్చేందుకు అనుమతి కోరారని ఆమె తెలిపారు. అయితే, ఇది అధికారిక రహస్య పర్యటన అని చెప్పారని, కనీసం సెక్యూరిటీ గార్డుకు కూడా సమాచారం ఇవ్వవద్దని కోరినట్లు వివరించారు. పోలీసులు కింద అంతస్తులోని రెండు గదులను సీల్ చేశారని, అయితే ఘటన గురించి తమకు శుక్రవారం మీడియాలో చూసేంత వరకు తెలియలేదని ఆమె పేర్కొన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న మనోజిత్ మిశ్రా తమ కాలేజీ పూర్వ విద్యార్థి అని, కొన్ని నెలల క్రితమే అతడిని తాత్కాలిక అధ్యాపకుడిగా నియమించుకున్నామని చటర్జీ వెల్లడించారు. సిబ్బంది కొరత కారణంగా, రోజుకు 500 రూపాయల వేతనంతో అతడిని నియమించినట్లు తెలిపారు. అధికార పార్టీ విద్యార్థి విభాగంలో పదవిలో ఉన్న మిశ్రా, కాలేజీలో తన ప్రాబల్యాన్ని ప్రదర్శించేందుకు ప్రయత్నించేవాడని నయనా చటర్జీ చెప్పారు




# దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఓటింగ్.. చరిత్ర సృష్టించిన బీహార్!

భారత ఎన్నికల చరిత్రలో సరికొత్త అధ్యాయానికి బీహార్ శ్రీకారం చుట్టింది. దేశంలోనే తొలిసారిగా మొబైల్ ఫోన్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునే విధానాన్ని ప్రవేశపెట్టింది. నిన్న జరిగిన మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల సందర్భంగా ఈ నూతన ఈ-ఓటింగ్ ప్రక్రియను అమలు చేసినట్టు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ దీపక్ ప్రసాద్ ప్రకటించారు. ఈ వినూత్న ప్రయోగంతో బీహార్ దేశవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది.

**ఎందుకీ కొత్త విధానం?** శారీరక అనారోగ్యం, వృద్ధాప్యం లేదా ఇతర ప్రాంతాల్లో ఉండటం వంటి కారణాలతో పోలింగ్ కేంద్రాలకు రాలేని ఓటర్ల సౌలభ్యం కోసమే ఈ సౌకర్యాన్ని తీసుకొచ్చినట్టు దీపక్ ప్రసాద్ వివరించారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులు, గర్భిణులు, వలస ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోకుండా ఇంటి నుంచే ఓటు వేయడానికి ఇది వీలు కల్పిస్తుందని ఆయన తెలిపారు. నిన్న పాట్నా, రోహ్తాస్, తూర్పు చంపారన్ జిల్లాల్లోని ఆరు మున్సిపల్ కౌన్సిళ్లకు జరిగిన పోలింగ్లో ఈ-ఓటింగ్ విధానాన్ని అమలు చేశారు.

# దిగ్గజ ఐటీ కంపెనీల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు విందు







## అమరావతి క్వాంటం వ్యాలీ వర్క్ షాప్ లో పాల్గొనేందుకు వచ్చిన ప్రముఖ ఐటీ, బహుళ జాతి సంస్థల ప్రతినిధులు

## రేపు విజయవాడలో అమరావతి క్వాంటం వ్యాలీ నేషనల్ వర్క్ షాప్

అమరావతి చీఫ్ బ్యూరో , జూన్29 నంది పత్రిక అంతర్జాతీయ ఐటీ, బహుళజాతి కంపెనీల ప్రతినిధులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విందు ఇచ్చారు. అమరావతిలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై సోమవారం జరగనున్న నేషనల్ వర్క్‌షాప్‌లో పాల్గొనేందుకు వచ్చిన దిగ్గజ ఐటీ సంస్థల ప్రతినిధులకు సీఎం చంద్రబాబు తన నివాసంలో డిన్నర్ ఇచ్చారు. ఆయా కంపెనీల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీపై చర్చించారు. దేశంలోనే తొలిసారిగా ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సహకారంతో ఈ పార్కును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందని సీఎం వివరించారు.

**సీఎం విందుకు హాజరైన ప్రముఖులు:** సీఎం చంద్రబాబు ఇచ్చిన విందుకు హాజరైన ప్రముఖుల్లో %ఙజూ% ప్రెసిడెంట్ అండ్ గ్లోబల్ హెడ్ వి. రాజన్న, మైక్రోసాఫ్ట్ ఇండియా ఎండీ రాజీవ్ కుమార్, ఏటీ అండ్ టీ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీధర్ సిద్ధు, వార్నర్ బ్రదర్స్ ఇండియా ఇన్నోవేషన్ సెంటర్ హెడ్ మనీష్ వర్మ, భారత్ బయోటెక్ వ్యవస్థాపకురాలు సుచిత్రా కె. ఎల్లా, హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్, నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జె.బి.వి. రెడ్డి, రెడ్డీ ల్యాబ్స్ ఫణి మిత్ర, అస్ట్రా జెన్గా ఎండీ ప్రవీణ్ రావు, ఐబీఎం ఇండియా వైస్ ప్రెసిడెంట్ స్కాట్ క్రౌడర్, కేంద్ర శాస్త్రసాంకేతిక మంత్రిత్వశాఖ కార్యదర్శి అభయ్ కరాండికర్, కేంద్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సైంటిఫిక్ అడ్వైజర్ అజయ్ కుమార్ సూద్ వంటి ప్రముఖులు పాల్గొన్నారు. వీరితో పాటు అమెజాన్, హెచ్‌సీఎల్, ఎల్ అండ్ టీ, ఐఐటీ మద్రాస్, తిరుపతి, బ్యాంక్ ఆఫ్ అమెరికా వంటి సంస్థల ప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇవాళ డిన్నర్ కు హాజరైన వారంతా సోమవారం విజయవాడలో జరగనున్న నేషనల్ క్వాంటం వర్క్ షాపులో పాల్గొననున్నారు.







# ఎన్నికల్లో గెలుపు వెనుక కార్యకర్తల కష్టం ఉంది, వారిని మరువొద్దు

## మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి

## 151 సీట్లు 11 అయ్యాయంటే వారి అహంకారమే కారణం

## పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం

## సీనియర్లు పార్టీకి కాపలా కాశారు.

## సీనియర్ల సహకారంతో యువతకు ఉన్న శక్తిని జోడించాలి

## పార్టీ కార్యాలయాలు నిర్మించాలి.

## ''సుపరిపాలనలో- తొలి అడుగు'' కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలి

## టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి నారా లోకేష్ పిలుపు

మంగళగిరి చీఫ్ బ్యూరో జూన్ 29 నంది పత్రిక "సుపరిపాలనలో- తొలి అడుగు" కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ఇంటింటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, పార్టీ సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు మంగళగిరిలోని జాతీయ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ విస్తృత స్థాయి సమావేశంలో మంత్రి లోకేష్ ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 2024 ఎన్నికల్లో మనం ఊహించని విధంగా 94 శాతం సీట్లను ప్రజలు గెలిపించారు. దీనికి ప్రధాన కారణం గత పాలకులకు ఉన్న అహంకారం, వారి పని విధానం. అందుకే మనల్ని పెద్దఎత్తున ఆశీర్వదించారు, దీవించారు, గెలిపించారు. ఈ గెలుపు వెనుక కార్యకర్తల కష్టం చాలా ఉంది. నేను యువగళం పాదయాత్ర ప్రారభించినప్పుడు %జఖదీ%- కబ్ సిస్టమ్ (క్లస్టర్, యూనిట్, బూత్) వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మన నాయకుడు చంద్రబాబు చెప్పారు. ఇప్పటికే గ్రామ పార్టీ ఉందని, ఫలితం ఉండదని నేను చెప్పాను. చేసి చూపిస్తామని, దాని వల్ల ఎలాంటి ఫలితాలు వస్తాయో కూడా చూస్తారని ఆనాడు చెప్పడం జరిగింది. క్లస్టర్, యూనిట్, బూత్ వ్యవస్థ వచ్చిన తర్వాతే మన బూత్ లు పటిష్టం అయ్యాయి. అనేక కార్యక్రమాలు మన చేయగలుగుతున్నాం. దీనిని మనం గుర్తు పెట్టుకోవాలి.

**151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారం** గడిచిన ఐదేళ్ళలో ఇక్కడ ఉన్న నేతలందరిపైనా అప్పటి పాలకపక్షం కేసులు పెట్టింది. శనివారం వస్తే ఎవరి గోడ పగలకొడతారో, ఎవరి ఇల్లు కూల్చుతారో, ఎవరిని జైలుకు తీసుకెళతారో తెలియని పరిస్థితి. ఇవాళ సెల్యూట్ కొట్టే పోలీసులే మనం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కేసులు పెట్టారు. ఇబ్బంది పెట్టారు. మన దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి. మనం అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలి. సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించాలి. మొన్న ప్రకాశం జిల్లాలో వీరయ్య చౌదరి కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లినప్పుడు పొగాకు రైతుల సమస్య ఉందని తెలుసుకున్నా. వెంటనే ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు గారితో పాటు వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాం. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకోవాలి. వాటిని పరిష్కరించేందుకు కష్టపడాలి. ఈ రోజు నేను ఒక్క పెట్టుబడి తీసుకువచ్చేందుకే అహర్నిశలు కష్టపడుతున్నా. మన నియోజకవర్గ పనికోసం ఇంకెంత కష్టపడాలి? మంచి పనులు చేయాల్సిన బాధ్యత మనపై ఉంది. 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారం. దీనిని అందరూ గుర్తుపెట్టుకోవాలి. **పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం** సుపరిపాలనలో తొలి అడుగు వేశాం. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా కూడా తల్లికి వందనం అమలు చేశాం. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు ఇస్తున్నాం. ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నాం. అన్నా క్యాంటీన్లు ప్రారంభించాం. ఆర్థిక వనరులు సమకూర్చుకుని, అహర్నిశలు కష్టపడి అద్భుతమైన కార్యక్రమాలు చేస్తున్నాం. అన్నీ చేశామని చెప్పడం లేదు. ప్రజల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని వివరించాలి. పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం.

**కష్టపడిన కార్యకర్తలను మరువద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నా** సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం, సంస్థాగత నిర్మాణంపై చర్చించేందుకు ఇక్కడ సమావేశమయ్యాం. 164 మంది ఎమ్మెల్యేల్లో 88 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. మంత్రివర్గంలో ఉన్న 25 మందిలో 17 మంది మొదటిసారి గెలిచినవారు ఉన్నారు. ఇక్కడ ఉన్న వారిలో చాలా మంది ప్రతిపక్షంలో ఉండగా వేధింపులకు గురైనవారు ఉన్నారు. జైలుకు వెళ్లిన వారు ఉన్నారు. అక్రమ కేసులు నమోదైన వారు ఉన్నారు. కష్టపడిన కార్యకర్తలను మరువద్దని మిమ్మల్నందరినీ కోరుతున్నా. వారిని విస్మరించకుండా ఉండేందుకే పరిశీలకులను వేయడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గంలో నియమించిన పరిశీలకుడిని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటున్నా.

**ప్రపంచం మొత్తం తిరిగినా వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే** పార్టీనే సుప్రీం. దేశం మొత్తం తిరిగినా, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికే. అందుకే ప్రతి జిల్లాలో, నియోజకవర్గంలో పార్టీ కార్యాలయం నిర్మించాలని చెప్పడం జరిగింది. దేశ స్థాయిలో బీజేపీకి తప్ప ఇంత పెద్ద కార్యాలయం మరే పార్టీకి లేదు. ఒక వ్యవస్థ మనం. ఎవరూ శాశ్వతం కాదు. మనం ఎక్కడ కూర్చోవాలే ప్రజలే నిర్ణయిస్తారు. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్ గా తీసుకోవాలి. ఇది చంద్రబాబు గారి ఆదేశాలు. ఏడాది హనీమూన్ అయిపోయింది. **పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం** మహిళలను ప్రోత్సహించేందుకు కబ్స్ లో కో కన్వీనర్ పదవి తీసుకువచ్చాం. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం. కమిటీలు వేసేముందు స్థానిక నాయకత్వంతో మాట్లాడాలి. కేఎస్ఎస్ లు 90 శాతం పూర్తి చేశాం. బూత్ లు 82, యూనిట్ లు 80 శాతం, క్లస్టర్ 80శాతం పూర్తి చేయడం జరిగింది. అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఆయా కమిటీల్లో పనిచేసే వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. జులై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తి చేయాలి. పరిశీలకులకు కూడా బాధ్యత ఉంది. కుప్పంలో సంస్థాగత నిర్మాణం వల్లే చంద్రబాబు గారు వరుసగా విజయం సాధిస్తున్నారు. కచ్చితంగా పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి. క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీల్లో యువతకు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది. సీనియర్లే పార్టీకి కాపలా కాశారు. వారే పార్టీకి అండగా నిలబడ్డారు. నాలుగు దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారు. దీనిని మనం మర్చిపోకూడదు. పార్టీ పదవుల విషయంలో దామాషా ప్రకారం పదవులు ఇవ్వాలి. అందరినీ కలుపుకుని పోవాలి. నియోజకవర్గంలో పార్టీ సంస్థాగత నిర్మాణం బాగా చేసిన వారిలో మంత్రి నిమ్మల రామానాయుడు గారు నెం.1గా ఉన్నారు. మంగళగిరి ఐదో స్థానంలో ఉంది. మనలో పోటీతత్వం రావాలి.

# టికెట్ రిజర్వేషన్ చార్ట్ పై కీలక నిర్ణయం తీసుకున్న రైల్వే శాఖ

## రైలు బయల్దేరడానికి 8 గంటల ముందే రిజర్వేషన్ చార్ట్ విడుదల

## వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులకు తగ్గనున్న అనిశ్చితి, ప్రయాణ ప్రణాళికకు వెసులుబాటు

## డిసెంబర్ 2025 నాటికి 10 రెట్లు శక్తివంతమైన కొత్త రిజర్వేషన్ సిస్టమ్

## నిమిషానికి 1.5 లక్షల టికెట్లు బుక్ చేసుకునేలా సామర్థ్యం పెంపు

## తత్కాల్ టికెట్లకు ఓటీపీ ఆధారిత ధృవీకరణ తప్పనిసరి

రైలు ప్రయాణికులకు భారతీయ రైల్వే శాఖ ఒక ముఖ్యమైన శుభవార్త అందించింది. ఇకపై రైలు బయల్దేరడానికి 8 గంటల ముందే తుది రిజర్వేషన్ చార్ట్‌ను సిద్ధం చేయనున్నట్లు ఆదివారం ప్రకటించింది. ప్రస్తుతం ఈ చార్ట్‌ను రైలు బయల్దేరడానికి 4 గంటల ముందు మాత్రమే విడుదల చేస్తున్నారు. ఈ కొత్త నిర్ణయంతో ప్రయాణికులకు, ముఖ్యంగా వెయిటింగ్ లిస్ట్ టికెట్లు ఉన్నవారికి ఊరట లభించనుంది. టికెట్ బుకింగ్ వ్యవస్థలో చేపడుతున్న సంస్కరణల పురోగతిని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టికెటింగ్ ప్రక్రియ మొత్తం స్మార్ట్‌గా, పారదర్శకంగా ఉండాలని, ప్రయాణికుల సౌకర్యానికే పెద్దపీట వేయాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష అనంతరం, రిజర్వేషన్ చార్ట్ తయారీ సమయాన్ని మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ మార్పును ఎలాంటి అంతరాయాలు లేకుండా దశలవారీగా అమలు చేయనున్నారు.

**వెయిటింగ్ లిస్ట్ ప్రయాణికులకు ఊరట** ఇకపై రిజర్వేషన్ చార్ట్‌ను రైలు బయల్దేరడానికి 8 గంటల ముందే సిద్ధం చేస్తారు. దీనివల్ల ప్రయాణికులు తమ టికెట్ స్టేటస్‌ను ముందుగానే చూసుకునేందుకు వీలు కలుగుతుంది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల నుంచి నగరాలకు వచ్చేవారికి ఈ నిర్ణయం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. టికెట్ కన్ఫర్మ్ కాకపోతే, ప్రత్యామ్నాయ ప్రయాణ ఏర్పాట్లు చేసుకోవడానికి వారికి తగినంత సమయం దొరుకుతుంది. వెయిటింగ్ లిస్ట్‌లో ఉన్న ప్రయాణికుల అనిశ్చితికి తెరదించుతూ, వారి ప్రయాణ ప్రణాళికలను మరింత సులభతరం చేయడమే ఈ మార్పు ముఖ్య ఉద్దేశం.

**డిసెంబర్ 2025 నాటికి కొత్త రిజర్వేషన్ వ్యవస్థ** దీంతో పాటు, భారతీయ రైల్వే తన ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్ (పీఆర్ఎస్)ను భారీగా అప్‌గ్రేడ్ చేసే పనిలో ఉంది. సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ (%జ=×ూ%) అభివృద్ధి చేస్తున్న ఈ కొత్త వ్యవస్థ, ప్రస్తుత వ్యవస్థ కంటే పది రెట్లు అధిక లోడ్‌ను నిర్వహించగలదు. 2025 డిసెంబర్ నాటికి ఈ అప్‌గ్రేడ్ పూర్తి కావచ్చని అంచనా. ఈ కొత్త వ్యవస్థ అందుబాటులోకి వస్తే, నిమిషానికి 1.5 లక్షలకు పైగా టికెట్లు బుక్ చేసుకోవచ్చు. అలాగే, నిమిషానికి 40 లక్షల కంటే ఎక్కువ టికెట్ ఎంక్వైరీలను ఇది నిర్వహించగలదు.

**తత్కాల్ బుకింగ్‌కు ఓటీపీ తప్పనిసరి** కొత్త పీఆర్ఎస్ వ్యవస్థలో ప్రయాణికుల సౌలభ్యం కోసం బహుభాషా సపోర్ట్, సులభమైన ఇంటర్‌ఫేస్, ఛార్జీల క్యాలెండర్, సీట్ల ఎంపికలో ప్రాధాన్యత వంటి అధునాతన ఫీచర్లను కూడా తీసుకురానున్నారు. దివ్యాంగులు, విద్యార్థులు, రోగులకు అవసరమైన సపోర్ట్‌ను కూడా ఇందులో ఇంటిగ్రేట్ చేయనున్నారు. మరోవైపు, జూలై 1 నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవాలంటే తప్పనిసరిగా ధృవీకరించిన యూజర్లు మాత్రమే అనుమతించబడతారు. జూలై నెలాఖరు నాటికి, తత్కాల్ బుకింగ్‌ల కోసం ఆధార్ లేదా డిజిలాకర్‌తో అనుసంధానమైన ఇతర ప్రభుత్వ గుర్తింపు కార్డుల ద్వారా ఓటీపీ ఆధారిత ధృవీకరణను తప్పనిసరి చేయనున్నారు.



# సిక్స్ కొట్టాడు... పాపం, హార్ట్ అటాక్ తో కుప్పకూలాడు!

**పంజాబ్‌లో క్రికెట్ ఆడుతూ కుప్పకూలిన యువకుడు**

**సిక్స్ కొట్టిన వెంటనే పిచ్‌పైనే ప్రాణాలు విడిచిన హర్జీత్ సింగ్**

**గుండెపోటుతో మృతి చెందినట్లు అనుమానం**

**తోటి ఆటగాళ్లు సీపీఆర్ చేసినా దక్కని ప్రాణం**

**సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషాద ఘటన వీడియో**

క్రీడా మైదానంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఉత్సాహంగా క్రికెట్ ఆడుతున్న ఓ యువ క్రీడాకారుడు గుండెపోటుతో మైదానంలోనే కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పుర్‌లో జరిగిన ఈ హృదయ విదారక ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే, స్థానిక క్రికెటర్ అయిన హర్జీత్ సింగ్ ఓ పాఠశాల మైదానంలో స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడుతున్నాడు. బ్యాటింగ్ చేస్తున్న సమయంలో అతను బంతిని బలంగా బాది సిక్సర్ కొట్టాడు. ఆ తర్వాత పిచ్ మధ్యలోకి నడుచుకుంటూ వచ్చి, అలసటగా అనిపించడంతో కింద కూర్చునేందుకు ప్రయత్నించాడు.




అయితే, ఆ వెంటనే ఒక్కసారిగా ముందుకు ఒరిగిపోయాడు. ఇది గమనించిన తోటి క్రీడాకారులు వెంటనే అతని వద్దకు పరుగున వెళ్లారు.

హర్జీత్ సింగ్‌ను బ్రతికించేందుకు తమకు తెలిసినంతలో సీపీఆర్ చేసే ప్రయత్నం చేశారు. అయినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది. అప్పటికే అతను ప్రాణాలు విడిచాడు. మంచి ఫిట్‌నెస్‌తో చురుగ్గా కనిపించే యువకుడు ఇలా హఠాత్తుగా మరణించడంతో తోటి ఆటగాళ్లు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

మారుతున్న జీవనశైలి కారణంగా చిన్న వయసులోనే గుండెపోటుకు గురై మరణిస్తున్న వారి సంఖ్య పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ఈ విషాద ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ దృశ్యాలు చూసిన నెటిజన్లు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ఇక మీకు రఫా రఫానే...

## పెద్దారెడ్డికి జేసీ ప్రభాకర్ రెడ్డి మాస్ వార్నింగ్!

**తాడిపత్రిలో మరోసారి భగ్గుమన్న రాజకీయ వైరం**

**తాను మూడు రోజులు ఊళ్లో ఉండటం లేదని జేసీ ప్రకటన**

**నీ ఇల్లు కూలగొట్టేస్తారేమో అంటూ వ్యాఖ్యలు**

**తన శత్రువు పెద్దారెడ్డే కానీ వైసీపీ కార్యకర్తలు కాదన్న జేసీ**

**తన పోరాటం చట్టబద్ధంగానే ఉంటుందని వెల్లడి**



అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలో రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి తన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి తీవ్రస్థాయిలో హెచ్చరికలు జారీ చేశారు. తాను కొన్ని రోజుల పాటు ఊరిలో ఉండటం లేదని, ఈ సమయంలో ఇంటిని జాగ్రత్తగా కాపాడుకోవాలని, లేదంటే కూల్చివేస్తారేమోనని జేసీ చేసిన వ్యాఖ్యలు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపుతున్నాయి. ఇక మీకు రఫా రఫా తప్పదని హెచ్చరించారు. తాజాగా తన అనుచరులతో మాట్లాడిన జేసీ ప్రభాకర్ రెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డిని ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. "నేను ఊరికి వెళుతున్నా. ఓ మూడు రోజుల్లో నీ ఇంటిని ప్రొక్లైనర్ పెట్టి కూల్చేస్తారేమో.. కాపాడుకో పెద్దారెడ్డి. నీకోసమే కాచుకుని ఉన్నారు" అంటూ బహిరంగంగా హెచ్చరించారు. తన కార్యకర్తలు తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని, ఇన్నాళ్లూ తానే వారిని అదుపు చేస్తూ వచ్చానని తెలిపారు. "మా వాళ్లు చాలా కోపంగా ఉన్నారు. రఫ్ఫాడించడానికి సిద్ధంగా ఉన్నారు. నేను గట్టిగా పట్టుకుని కూర్చున్నాను కాబట్టే ఆగుతున్నారు. నేను లేనప్పుడు ఏం జరుగుతుందో చూసుకో" అని వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వ హయాంలో తాము, తమ కార్యకర్తలు ఎన్నో ఇబ్బందులు పడ్డామని, మహిళలు కూడా జైలుకు వెళ్లారని జేసీ గుర్తుచేశారు. ఆ కక్షతోనే తన అనుచరులు రగిలిపోతున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే, తన శత్రుత్వం కేవలం కేతిరెడ్డి పెద్దారెడ్డితోనే తప్ప, వైసీపీ కార్యకర్తలతో కాదని ఆయన స్పష్టం చేశారు. "మాకు శత్రువు పెద్దారెడ్డి మాత్రమే, వైసీపీ కార్యకర్తలు కాదు. ఇప్పటివరకు మేం ఏ కార్యకర్తను ఏమీ అనలేదు. అందరిపైనా చట్ట ప్రకారమే ముందుకెళుతున్నాం," అని జేసీ వివరించారు. పెద్దారెడ్డి ఇంటి నిర్మాణంలో కూడా చట్టపరమైన లోపాలు ఉన్నాయని, అయినా తాము చట్టబద్ధంగానే వెళుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా తన పోరాటం వ్యక్తిగతమని, తాను, తన పిల్లలు ఈ శత్రుత్వాన్ని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రభాకర్ రెడ్డి తేల్చిచెప్పారు. ప్రజలకు తాను ఏంటో తెలుసని, అందుకే తనను గెలిపించారని అన్నారు. జేసీ చేసిన ఈ వ్యాఖ్యలతో తాడిపత్రిలో మరోసారి రాజకీయ ఉద్రిక్తత వాతావరణం నెలకొంది.

# మరో మూడు నెలల్లో కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్...?



**కర్ణాటక రాజకీయాల్లో మళ్లీ రాజుకున్న నాయకత్వ మార్పు చర్చ**

**రెండు, మూడు నెలల్లో డీకే శివకుమార్ సీఎం కావచ్చన్న ఇక్బాల్ హుస్సేన్**

**కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలతో కలకలం**

**పార్టీ గెలుపు కోసం డీకే ఎంతో శ్రమించారని ప్రస్తావించిన ఇక్బాల్**

**ఇది విప్లవం కాదు, కేవలం మార్పు మాత్రమేనని వెల్లడి**

**నాయకత్వ మార్పుపై కాంగ్రెస్ అధిష్టానమే తుది నిర్ణయం తీసుకుంటుందని స్పష్టీకరణ**

కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి మార్పుపై సాగుతున్న ఊహాగానాలకు కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్.ఏ. ఇక్బాల్ హుస్సేన్ చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యం పోశాయి. మరో రెండు లేదా మూడు నెలల్లో ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పదవి దక్కవచ్చని ఆయన ఆదివారం వ్యాఖ్యానించడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్టీ అధిష్టానం సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఉందా అని విలేకరులు ప్రశ్నించగా, ఇక్బాల్ హుస్సేన్ స్పందిస్తూ, "ఈ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో అందరికీ తెలుసు. ఈ విజయం కోసం ఎవరు కష్టపడ్డారో, చెమటోడ్చి పనిచేశారో కూడా అందరికీ తెలిసిందే. ఆయన (డీకే శివకుమార్) వ్యూహాలు, కార్యక్రమాలు ఇప్పుడు చరిత్రలో నిలిచిపోయాయి," అని అన్నారు. అధిష్టానానికి పరిస్థితిపై పూర్తి అవగాహన ఉందని, సరైన సమయంలో డీకేకు అవకాశం కల్పిస్తుందనే నమ్మకం తమకుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాదే డీకే శివకుమార్ సీఎం అవుతారా అని అడగ్గా, "అవును, నేను అదే చెబుతున్నాను. రెండు, మూడు నెలల్లోనే నిర్ణయం వెలువడుతుంది. సెప్టెంబర్ తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో సంచలన మార్పులు ఉంటాయని కొందరు నేతలు చెబుతున్నది దీని గురించే. నేను దాచిపెట్టి మాట్లాడటం లేదు, నేరుగానే చెబుతున్నాను," అని ఇక్బాల్ స్పష్టం చేశారు. గతంలో సహకార శాఖ మంత్రి కేఎన్ రాజన్న చేసిన "విప్లవాత్మక" మార్పుల వ్యాఖ్యలపై మాట్లాడుతూ, "విప్లవం అంటే అర్థం ఏమిటి? రాజకీయాల్లో మార్పులు రావడం సర్వసాధారణం. అర్హులైన వ్యక్తికి అవకాశం ఇవ్వడాన్ని విప్లవం అని అనలేం. సమయం వచ్చినప్పుడు ఎవరికి బాధ్యతలు అప్పగించాలో అధిష్టానం నిర్ణయిస్తుంది," అని వివరించారు. మరో పార్టీ వచ్చి ప్రభుత్వాన్ని పడగొడితే దాన్ని విప్లవం అనవచ్చని, కానీ ఇప్పుడు అలాంటిదేమీ జరగడం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి మెజారిటీతో బలంగా ఉందని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, ఎమ్మెల్సీ యతీంద్ర సిద్ధరామయ్య ఈ వార్తలను కేవలం ఊహాగానాలుగా కొట్టిపారేయడంపై ఇక్బాల్ స్పందిస్తూ, "2023 అసెంబ్లీ ఎన్నికల తర్వాత ప్రభుత్వ ఏర్పాటుపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతో కూడిన అధిష్టానమే నిర్ణయం తీసుకుంది. ఆ విషయం అందరికీ తెలుసు. తదుపరి నిర్ణయం కూడా వారే తీసుకుంటారు. దాని కోసం వేచి చూడాలి," అని అన్నారు. కాంగ్రెస్‌లో క్రమశిక్షణ, నిబద్ధత ఉన్నాయని, పార్టీలో ఒకే పవర్ సెంటర్ ఉందని, అది అధిష్టానం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. పార్టీ కోసం ఎందరో త్యాగాలు చేశారని, ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు రావాలని అందరూ ఆశిస్తున్నారని, అయితే అది విప్లవం కాదని ఆయన పేర్కొన్నారు.

## అహ్మదాబాద్ విమాన ప్రమాదం వెనుక

# కుట్రకోణం?

**ఎయిరిండియా విమాన ఘటనపై కుట్ర కోణంలోనూ దర్యాప్తు**

**విదేశాలకు బ్లాక్‌బాక్స్ పంపబోమని స్పష్టం చేసిన కేంద్రం**

**రెండు ఇంజిన్లు ఒకేసారి ఆగిపోవడం అరుదైన ఘటన అన్న మంత్రి**

**మూడు నెలల్లో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక వెల్లడి**

**దేశంలోని 33 డ్రీమ్‌లైనర్ విమానాలకు క్షుణ్ణంగా తనిఖీలు**

**డీజీసీఏలో 419 టెక్నికల్ పోస్టుల భర్తీకి చర్యలు**

ఎయిరిండియాకు చెందిన ఏఐ 171 విమానం అహ్మదాబాద్ లో దుర్ఘటనకు గురై 260 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఈ విమానం టేకాఫ్ తీసుకున్న కొన్ని క్షణాలకే ఓ మెడికల్ కాలేజీ హాస్టల్ పై కుప్పకూలింది. అయితే ఈ ప్రమాదం వెనుక కుట్రకోణం ఉండే అవకాశాలున్నట్టు వాదనలు వినిపిస్తున్నాయి. దీనిపై కేంద్రం స్పందించింది. ఈ ఉదంతంలో కుట్ర కోణంపై కూడా దృష్టి సారించినట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ వెల్లడించారు. ఈ కేసు దర్యాప్తును ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) చేపట్టిందని, అన్ని కోణాల్లోనూ విచారణ జరుపుతోందని ఆయన స్పష్టం చేశారు. పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. విమానం నుంచి స్వాధీనం చేసుకున్న బ్లాక్‌బాక్స్‌ను విశ్లేషణ కోసం విదేశాలకు పంపుతున్నారంటూ వస్తున్న ఊహాగానాలను మంత్రి మురళీధర్ పూర్తిగా ఖండించారు. "బ్లాక్‌బాక్స్ మన దేశంలోనే, దర్యాప్తు సంస్థల వద్దే సురక్షితంగా ఉంది. దానిని ఎక్కడికీ పంపే ప్రసక్తే లేదు" అని ఆయన తేల్చిచెప్పారు. ఇది చాలా విషాదకరమైన ఘటన అని, ఏఏఐబీ దీనిపై పూర్తిస్థాయి దర్యాప్తు ప్రారంభించిందని తెలిపారు. సీసీటీవీ ఫుటేజీని విశ్లేషించడంతో పాటు పలు ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయని వివరించారు. రెండు ఇంజిన్లు ఒకేసారి విఫలం కావడం అనేది అత్యంత అరుదైన విషయమని మంత్రి పేర్కొన్నారు. "ఇది చాలా ప్రత్యేకమైన కేసు. అసలు రెండు ఇంజిన్లు విఫలమయ్యాయా లేక ఇంధన సరఫరాలో ఏమైనా సమస్య తలెత్తిందా అనేది దర్యాప్తు నివేదిక వస్తేనే స్పష్టత వస్తుంది" అని ఆయన అన్నారు. బ్లాక్‌బాక్స్‌లోని కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో పైలట్ల సంభాషణలు నిక్షిప్తమై ఉంటాయని, దర్యాప్తులో అది కీలకం కానుందని తెలిపారు. మరో మూడు నెలల్లో నివేదిక వచ్చే అవకాశం ఉందని, కాబట్టి ఇప్పుడే దీనిపై ఏమీ మాట్లాడటం తొందరపాటు అవుతుందని మురళీధర్ అభిప్రాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి హామీ ఇచ్చారు. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) ఆదేశాల మేరకు దేశంలో వినియోగంలో ఉన్న మొత్తం 33 డ్రీమ్‌లైనర్ విమానాలను క్షుణ్ణంగా తనిఖీ చేశామని ఆయన చెప్పారు. ప్రయాణికులు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సౌకర్యవంతంగా ప్రయాణిస్తున్నారని భరోసా ఇచ్చారు. అదే సమయంలో డీజీసీఏలో ఖాళీగా ఉన్న 419 సాంకేతిక సిబ్బంది పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని మురళీధర్ వెల్లడించారు. ప్రైవేటు విమానయాన సంస్థలు తమంతట తాముగా నియామకాలు చేపట్టరాదని, డీజీసీఏ అనుమతి తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. ఎక్కువ గంటలు పనిచేయాలంటూ పైలట్లపై ఒత్తిడి తెచ్చే సంస్థల గురించి నేరుగా డీజీసీఏకు ఫిర్యాదు చేయవచ్చని ఆయన సూచించారు.



# మహా న్యూస్ పై దాడి... గెల్లు శ్రీనివాస్ అరెస్ట్...

# మధుసూదనాచారి, బాల్క సుమన్ పై కేసు

**హైదరాబాద్‌లోని మహా న్యూస్ ఛానల్ కార్యాలయంపై దాడి**

**బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ అరెస్ట్**

**అరెస్టును అడ్డుకున్న మాజీ స్పీకర్ మధుసూదనాచారి, నేత బాల్క సుమన్‌పై కేసు**

**దాడి వెనుక బీఆర్ఎస్ ఉందని ఆరోపించిన కాంగ్రెస్**

**ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని ప్రస్తావిస్తూ బీఆర్ఎస్‌పై మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు**

**దాడికి ముందు ఛానల్‌ను విమర్శిస్తూ కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్**



హైదరాబాద్‌లోని ప్రముఖ తెలుగు న్యూస్ ఛానల్ 'మహా న్యూస్' కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ దాడికి సంబంధించి బీఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను ఆదివారం అరెస్ట్ చేసినట్లు హైదరాబాద్ పోలీసులు వెల్లడించారు. అంతేకాకుండా, ఆయన అరెస్టును అడ్డుకునేందుకు ప్రయత్నించారన్న ఆరోపణలపై బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ ఎంపీ బాల్క సుమన్‌పైనా కేసు నమోదు చేశారు.

**పోలీసుల విధులకు ఆటంకం** శనివారం జూబ్లీహిల్స్‌లోని మహా న్యూస్ కార్యాలయంపై కొందరు వ్యక్తులు దాడికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌ను అరెస్ట్ చేసేందుకు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌కు వెళ్లారు. ఆ సమయంలో మధుసూదనాచారి, బాల్క సుమన్ పోలీసుల విధులకు ఆటంకం కలిగించారని ఆరోపిస్తూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిపై మరో కేసు నమోదు చేశారు. దాడి ఘటనలో నిందితులపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని పలు సెక్షన్ల కింద కేసులు బుక్ చేసినట్లు పోలీసులు తెలిపారు.

**దాడిని ఖండించిన కాంగ్రెస్**

ఈ దాడిని అధికార కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండించింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం మహా న్యూస్ కార్యాలయాన్ని సందర్శించి, జర్నలిస్టులు, సిబ్బందికి సంఘీభావం ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ దాడి వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని ఆరోపించారు. తమ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ పాపం బయటపడుతుందనే భయంతోనే బీఆర్ఎస్ ఇలాంటి దాడులకు పాల్పడుతోందని విమర్శించారు. కేసీఆర్, కేటీఆర్‌కు తెలియకుండా ఫోన్ ట్యాపింగ్ జరిగే అవకాశం లేదని, ఈ అంశంపై కేసీఆర్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. "రాజకీయ నాయకుల ఫోన్లే కాకుండా, వారి కుటుంబ సభ్యులు, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, మహిళా అధికారుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. దీనివల్ల ఎన్నో కుటుంబాల్లో చిచ్చు పెట్టారు," అని మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ప్రజలకు నిజాలు చెప్పాల్సిన బాధ్యత మీడియాకు ఉందని, తమపై పెయిడ్ ఛానళ్లలో ఎన్నో వ్యతిరేక కథనాలు వచ్చినా తాము ఎప్పుడూ భౌతిక దాడులకు దిగలేదని ఆయన స్పష్టం చేశారు. కేటీఆరే స్వయంగా గూండాలను రెచ్చగొట్టి దాడులు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు.

**జర్నలిస్టుల ముసుగులో... అంటూ కేటీఆర్ సోషల్ మీడియా పోస్ట్**

దాడి జరగడానికి ముందు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సదరు ఛానల్ ప్రసారం చేసిన ఒక బులెటిన్‌ను విమర్శిస్తూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెట్టారు. "జర్నలిస్టుల ముసుగులో ఉన్న కొందరు నీచులు గత కొన్ని నెలలుగా నాపైనా, మా పార్టీ నాయకత్వంపైనా విషం చిమ్ముతున్నారు.

వారి అభిప్రాయాలను నేను పట్టించుకోను. కానీ, పదేపదే వ్యక్తిత్వ హననానికి పాల్పడటం నా కుటుంబం, స్నేహితులు, పార్టీ శ్రేణులను బాధిస్తోంది. ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాను. ఈ వ్యవస్థీకృత దాడుల వెనుక ఎవరున్నారో నాకు బాగా తెలుసు, వారితో తగిన రీతిలో వ్యవహరిస్తాను" అని కేటీఆర్ తన పోస్టులో హెచ్చరించారు. ఈ పోస్ట్ చేసిన కొద్దిసేపటికే దాడి జరగడం గమనార్హం.

# నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది!

**ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమం**

**నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు చంద్రబాబు ఆదేశం**

**మనం చేసిన మంచి పనులను వివరిస్తూనే, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు**

**ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా.. బాగోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక**

**తప్పులు పునరావృతం కావొద్దని, 2029 గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచన**

**రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులతో ప్రమాదమని తీవ్ర విమర్శలు**



ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ పన్నుతున్న కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా, నెల రోజుల పాటు ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు.

**తప్పులు రిపీట్ చేయొద్దు!** గతంలో తాము చేసిన తప్పులు పునరావృతం కాకూడదని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. "2014లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కానీ, వాటిని ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయాం, రాజకీయం మరిచిపోయాం. చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వివేకానందరెడ్డి హత్యే దీనికి పెద్ద ఉదాహరణ. గుండెపోటు అని మొదట ప్రచారం చేసి, ఆ తర్వాత నాటకాలు ఆడి ప్రజల సానుభూతి పొందారు. కోడికత్తి డ్రామా, ఎన్నికల ముందు గులకరాయి డ్రామా వంటివి వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి దుష్ప్రచారాలను తేలిగ్గా తీసుకోవద్దు. మనం చేస్తున్న మంచిని ఎంత బలంగా వివరిస్తామో, వారి కుట్రలను కూడా అదే స్థాయిలో ప్రజలకు వివరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేకుంటే టాటా చెప్పేస్తారు** ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "పనిచేయడం ఒక ఎత్తయితే, జనానికి అందుబాటులో ఉండటం మరో ఎత్తు. ప్రజల్లోకి వెళ్లడానికి ఎలాంటి నామోషీ వద్దు. చేసిన పనులతో పాటు, చేయలేని పనులకు గల కారణాలను కూడా వివరించాలి. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే, వారు అంతగా ఆదరిస్తారు. లేదంటే నిర్మొహమాటంగా టాటా చెప్పేస్తారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పనితీరు ఉండాలి" అని సూచించారు.

**ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో మాట్లాడతా... మంచి చెడులు వివిస్తా** ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును తాను నిరంతరం గమనిస్తున్నానని, వివిధ మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. "ప్రతి ఎమ్మెల్యేతో త్వరలోనే నేను స్వయంగా సమావేశమవుతాను. ఇప్పటికే నలుగురితో మాట్లాడాను. వారు చెప్పేది ఓపిగ్గా వింటాను. వారిలో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోవడానికి సమయం ఇస్తాను. మారితే సంతోషం, లేదంటే నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడను. వారసులైనా సరే, కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది. పని చేయకుండా పదవులు ఆశిస్తే కుదరదు, వారికో నమస్కారం పెట్టేస్తా" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

**ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లు ఉంటే సరి చేసుకుందాం** పాలనలో ఏమైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ముందుకు సాగుదామని చంద్రబాబు అన్నారు. "ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. అదే మన లక్ష్యం. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలనుకోవడం బాధాకరం. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసినా 11 సీట్లకే పరిమితమయ్యారు. డబ్బు అన్నివేళలా పనిచేయదు. మనం ఆదర్శవంతమైన రాజకీయాలు చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి... కళ్ల ముందున్న వాస్తవమిది**

సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చంద్రబాబు అన్నారు. "2004, 2019లో టీడీపీ ఓడిపోవడం వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టింది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు నమ్మకంతో ముందుకొస్తున్నారు. ఏడాదిలోనే రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని తెలిపారు. పోలవరం, అమరావతి పనులు వేగవంతం చేశామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని వివరించారు.

**కార్యకర్తలను మరువొద్దు**

సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం ముందుందని చంద్రబాబు పేర్కొన్నారు. "64 లక్షల మందికి పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం. విధానాలు ఎంత బాగున్నా, వాటి అమలులో లోపాలుంటే ప్రయోజనం ఉండదు. ప్రతి ఒక్కరూ తమ పరిధిలో బాధ్యతగా పనిచేయాలి. 2029లో గెలుపే నా ప్రణాళిక. అందుకోసం కష్టపడి పనిచేయడం కాదు, స్మార్ట్‌గా పనిచేయాలి" అని చంద్రబాబు నేతలకు స్పష్టం చేశారు. రాజకీయ ముసుగు వేసుకున్న ఆర్థిక ఉగ్రవాదులు, రౌడీలతో రాష్ట్రానికి ప్రమాదమని, వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.ఖ

## రెండో నవలకే నేషనల్ అవార్డ్... యువ రచయిత ప్రసాద్ సూరిపై సీఎం చంద్రబాబు ప్రశంసలు

**యువ రచయిత ప్రసాద్ సూరికి ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం**

**పేద మత్స్యకార కుటుంబం నుంచి వచ్చిన యువకుడికి అరుదైన గౌరవం**

**ప్రసాద్ సూరిని సోషల్ మీడియా వేదికగా అభినందించిన సీఎం చంద్రబాబు**

**రాసిన రెండో నవలకే ఈ పురస్కారం లభించడం విశేషం**

**ప్రసాద్ రాష్ట్రానికి, తన జాతికి కీర్తి తెచ్చారని కితాబు**

**సాహిత్యంలో ఉన్నత శిఖరాలను అందుకోవాలని ఆకాంక్ష**



యువ రచయిత ప్రసాద్ సూరి (సూరాడ ప్రసాద్) ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పేద మత్స్యకార కుటుంబంలో పుట్టి, సాహిత్యంపై మక్కువతో అద్భుతమైన ప్రతిభ కనబరచడం ఎంతో సంతోషాన్నిచ్చే విషయమని కొనియాడారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "పేద మత్స్యకార కుటుంబంలో పుట్టి సాహిత్యంపై మక్కువతో రాసిన రెండో నవలకే ప్రతిష్ఠాత్మక కేంద్ర సాహిత్య యువ పురస్కారం అందుకోవడం ఎంతో ఆనందదాయకం. ఇంతటి అద్భుత ప్రతిభ కనబరిచిన ప్రసాద్ సూరి (సూరాడ ప్రసాద్)కి అభినందనలు. సముద్రపు లోతు చూసే మత్స్యకారులకు మనిషి జీవితపు ఎత్తుపల్లాలు చూడడం కష్టమేమీ కాదు అని నిరూపించిన ప్రసాద్ సూరి రానున్న రోజుల్లో సాహిత్యపు శిఖరం తాకాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. రాష్ట్రానికి, తను జన్మించిన జాతికి ఎనలేని ప్రతిష్ఠ తెచ్చిపెట్టిన ప్రసాద్ సూరికి మరొక్క మారు శుభాభినందనలు" అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## మనం ఆ తప్పు చేయకూడదు: మంత్రి నారా లోకేశ్



**అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలా పనిచేయాలని శ్రేణులకు పిలుపు**

**వైసీపీలా అహంకారానికి పోవద్దని కార్యకర్తలకు గట్టి హెచ్చరిక**

**కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కొత్త కార్యక్రమం**

**సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ తెలుగుదేశం'**

**జులై 5 నాటికి పార్టీ కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆదేశం**

అధికారం చేతికి వచ్చిందన్న అలసత్వం ప్రదర్శించవద్దని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తమ పార్టీ శ్రేణులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. గత ప్రభుత్వ పతనాన్ని ఉదాహరణగా చూపుతూ, అహంకారంతో వ్యవహరిస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని ఆయన గట్టిగా హెచ్చరించారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన టీడీపీ విస్తృతస్థాయి సమావేశంలో పాల్గొన్న ఆయన, కూటమి ప్రభుత్వ పాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ తెలుగుదేశం' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ, "151 సీట్లు గెలిచిన పార్టీ కేవలం 11 స్థానాలకే పరిమితమైందంటే దానికి వారి అహంకారమే ప్రధాన కారణం. మనం ఆ తప్పు చేయకూడదు. అధికారంలో ఉన్నప్పటికీ, ప్రతిపక్షంలో ఉన్నట్లే ప్రజలతో మమేకమవ్వాలి. వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు సాగాలి" అని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో చారిత్రక విజయం వెనుక కార్యకర్తల అలుపెరగని శ్రమ ఉందని, కష్టపడిన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దని నేతలకు సూచించారు. ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు 'సుపరిపాలనలో తొలి అడుగు – ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు లోకేశ్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విధిగా పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ విజయాలను వివరించాలని ఆదేశించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా, ఇచ్చిన మాట ప్రకారం 'తల్లికి వందనం' పథకాన్ని అమలు చేశామని, ఇదే విధంగా ప్రతి హామీని పద్ధతి ప్రకారం నెరవేరుస్తామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ సంస్థాగత నిర్మాణంపై కూడా లోకేశ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జులై 5వ తేదీ నాటికి పార్టీ కమిటీల నియామకాలన్నీ పూర్తి చేయాలని గడువు విధించారు. పార్టీ అనుబంధ విభాగాలను బలోపేతం చేయడంతో పాటు, మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పార్టీ కార్యక్రమాల్లో వారిని భాగస్వాములను చేయాలని నొక్కిచెప్పారు. పార్టీని నాలుగు దశాబ్దాలుగా ముందుకు నడిపిన సీనియర్ల అనుభవాన్ని, యువత ఉత్సాహాన్ని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. "ప్రపంచమంతా తిరిగినా మనం తిరిగి వచ్చేది పవిత్ర దేవాలయం లాంటి పార్టీ కార్యాలయానికే. గత పాలనలో అలాంటి కార్యాలయంపై దాడి జరిగినా పట్టించుకోని దుస్థితి చూశాం" అని ఆయన గుర్తుచేశారు. పార్టీ ఇచ్చే ప్రతి పిలుపును సీరియస్‌గా తీసుకుని విజయవంతం చేయాలని, ఎక్కడ కూర్చోవాలో నిర్ణయించేది ప్రజలేనని ఆయన కార్యకర్తలకు ఉద్బోధించారు.

# హనీమూన్ పూర్తయింది... ఇక కష్టపడి పనిచేద్దాం: మంత్రి నారా లోకేశ్

**'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంపై టీడీపీ విస్తృత స్థాయి సమావేశం**

**నెల రోజుల పాటు ఇంటింటి ప్రచారం చేయాలని కార్యకర్తలకు లోకేష్ పిలుపు**

**ఏడాది పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించాలని సూచన**

**జూలై 5 నాటికి పార్టీ సంస్థాగత కమిటీల నియామకం పూర్తి చేయాలని ఆదేశం**

**కష్టపడిన కార్యకర్తలకు తగిన గుర్తింపు ఇవ్వాలని నేతలకు స్పష్టం**

**సీనియర్లు, యువత సమన్వయంతో పార్టీని బలోపేతం చేయాలని దిశానిర్దేశం**

కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ప్రతి ఇంటికీ తీసుకెళ్లి విజయవంతం చేయాలని ఐటీ, విద్యాశాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంతో పాటు, పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

**టెక్నాలజీతో పనితీరు గుర్తింపు** నెల రోజుల పాటు జరిగే 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమంలో కుటుంబ సాధికార సారథి నుంచి పొలిట్‌బ్యూరో సభ్యుల వరకు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ఇంటింటి ప్రచారం సందర్భంగా ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్‌ను 'మై టీడీపీ' యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. బాగా పనిచేసిన కార్యకర్తలను సాంకేతిక పరిజ్ఞానం సాయంతో గుర్తించి, సత్కరించాలని తెలిపారు. "ఏడాది హనీమూన్ పూర్తయింది, ఇక అందరం కష్టపడి పనిచేయాలి" అని చెబుతూ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు.

**ప్రభుత్వ విజయాలు ప్రజల వద్దకు!** ప్రజలు మనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని లోకేశ్ అన్నారు. తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ 'తల్లికి వందనం' అమలు చేశామని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒకటో తేదీనే పింఛన్లు అందిస్తున్నామని గుర్తుచేశారు. అన్నా క్యాంటీన్లను తిరిగి ప్రారంభించామని, ఇచ్చిన ప్రతి హామీని పద్ధతి ప్రకారం నెరవేర్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలిపారు. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వం సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు.

**పార్టీయే సుప్రీం.. కార్యకర్తలే బలం** 2024 ఎన్నికల్లో ఊహించని విజయం వెనుక కార్యకర్తల కష్టం ఎంతో ఉందని లోకేశ్ కొనియాడారు. క్లస్టర్, యూనిట్, బూత్ (కబ్) వ్యవస్థ వల్లే పార్టీ క్షేత్రస్థాయిలో బలపడిందని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు వేధింపులు, అక్రమ కేసులు ఎదుర్కొని, జైళ్లకు వెళ్లిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మరువద్దని ఎమ్మెల్యేలు, మంత్రులకు సూచించారు. పార్టీయే సుప్రీం అని, ప్రపంచం మొత్తం తిరిగినా మనందరం తిరిగి వచ్చేది దేవాలయం లాంటి పార్టీ కార్యాలయానికే అని ఆయన ఉద్ఘాటించారు.

**సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక దృష్టి** పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత పటిష్టం చేయాలని లోకేశ్ ఆదేశించారు. జూలై 5వ తేదీలోగా క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీలతో పాటు అనుబంధ విభాగాల నియామకాలు పూర్తి చేయాలని డెడ్‌లైన్ విధించారు. మహిళలను ప్రోత్సహించేందుకు 'కబ్' వ్యవస్థలో కో-కన్వీనర్ పదవిని సృష్టించామని, కమిటీలలో మహిళలు, యువతకు పెద్దపీట వేయాలని సూచించారు. నియోజకవర్గాల్లో సంస్థాగత నిర్మాణంపై ఎమ్మెల్యేలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, కుప్పంలో చంద్రబాబు వరుస విజయాలకు ఇదే కారణమని గుర్తుచేశారు.

**సీనియర్లు, యువత సమన్వయం** పార్టీకి నాలుగు దశాబ్దాలుగా సీనియర్లు అండగా నిలిచారని, వారి అనుభవాన్ని విస్మరించకూడదని లోకేశ్ అన్నారు. సీనియర్ల అనుభవాన్ని, యువత శక్తిని జోడించి పార్టీని ముందుకు నడపాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. పార్టీ పదవుల పంపిణీలో అందరినీ కలుపుకొనిపోతూ దామాషా పద్ధతి పాటించాలని సూచించారు. నియోజకవర్గాల్లో బాగా పనిచేసిన వారిని గుర్తించి ప్రోత్సహించాలన్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s
mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: